జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 26 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 140 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:02 AM , సూర్యాస్తమయం : 06:49 PM. దిన ఆనందాది యోగము : మానస యోగము, ఫలితము: కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com


## మాల్దీవులకు భారత్ అండ

న్యూఢిల్లీ,జూలై25(ప్రజాజ్యోతి): భారత్‌కు మాల్దీవులు అత్యంత విశ్వసనీయ దేశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మన పొరుగు దేశంగా ఆ దేశానికి ప్రముఖ స్థానం ఉందని, ఆ దేశాన్ఇన అన్ని విధాలుగా

మిగతా1 2లో..

## తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

28న జరపాలని సీఎం నిర్ణయం

హైదరాబాద్,జూలై25(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీ శుక్రవారం

మిగతా 2లో..

# ఆమోదించలేం

- నియోజకవర్గాల పునర్విభజన పిటిషన్
- ఇలాంటి వ్యాజ్యంతో గేట్లు తెరిచినట్లే
- పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం



న్యూఢిల్లీ,జూలై25(ప్రజాజ్యోతి): ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిని ఆమోదించ లేమని, దీనివల్ల ఇతరరాష్ట్రాల్లో సమస్యలు వస్తాయని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. 2026లో మొదటి జనగణన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో కూడా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న వ్యాజ్యాలు వరదల్లా వస్తాయని, గేట్లు తెరిచినట్లు అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. తెలంగాణ, ఆంధప్రదేశ్ లలో అసెంబ్లీ సీట్లు- పెంచేందుకు నియోజకవర్గాల పునర్విభజన పక్రియ నిర్వహించేలా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించాలని దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు తిరస్కరించింది. జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ తో పోలిస్తే, రాష్ట్రాలలో

మిగతా 12 లో..



## అపరిచితుడిలా వ్యవహరిస్తున్న
# రేవంత్



- ఒక్కోసారి రెమో.. మరోసారి రామ్‌లా కనిపిస్తాడు
- కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు ఇచ్చి గొప్పలు
- గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు

14ఏళ్ల పోరాటం చేసి కేసీఆర్ తెలంగాణ సాధించారు

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పాల్సిందే

లింగంపేట ఆత్మగర్జన సభలో కేటీఆర్

కామారెడ్డి,జూలై25(ప్రజాజ్యోతి): సీఎం రేవంత్‌లో అపరిచితుడు ఉన్నాడు.. ఒక్కోసారి రెమో, రామ్‌లా కనిపిస్తాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రజలకు నిజమైన ముఖాన్ని చూపకుండా నటిస్తున్నాడని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఓటే తూటా.. కాంగ్రెస్ బట్టలు విప్పాలి అన్నారు. ఇక, రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు.. కానీ, మూటలు డిల్లీకి వెళ్తున్నాయి.. రాహుల్ గాంధీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయ్ అంటూ కేటీఆర్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించిన ఆత్మగర్జన సభలో కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సభలో

మిగతా 2 లో..

## బెంగాల్ తీరం దాటిన
# వాయుగుండం

నాలుగు రోజుల పాటు తేలికపాటి వర్షాలు

హుస్సేన్ సాగర్‌లో పూర్తిస్థాయి నీటిమట్టం

హైదరాబాద్,జూలై25(ప్రజాజ్యోతి): వాయువ్య బంగాళాఖాతం, బెంగాల్ తీర ప్రాంతంలో ఏర్పడిన వాయుగుండం పశ్చియ వాయువ్య దిశగా కదిలి ఉదయం బెంగాల్-బంగ్లా తీరాలను దాటిందని వాతావరణశాఖ తెలిపింది. సాగర్ ద్వీపానికి 80 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాబోయే 24గంటల్లో ఉత్తర ఒడిశా, జార్ఖండ్ మీదుగా వాయువ్య, పశ్చిమ దిశగా కదిలే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తరప్రదేశ్, ఉత్తర

మిగతా 2 లో..



## ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక అధికారుల నియామకం

హైదరాబాద్,జూలై25(ప్రజాజ్యోతి): తెలంగాణలోని పది ఉమ్మడి జిల్లాలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారిగా సీ హరికిరణ్, కరీంనగర్ ప్రత్యేక అధికారిగా సర్ఫరాజ్ అహ్మద్, నిజామాబాద్ ప్రత్యేక అధికారిగా ఆర్ హన్మంతు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రత్యేకాధికారిగా డీ దివ్యను నియమించింది. మహబూబ్‌నగర్ ప్రత్యేక అధికారిగా రవి, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారిగా శశాంక, మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిగా ఏ శరత్, ఖమ్మం ప్రత్యేకాధికారిగా కే సురేంద్రన్, హైదరాబాద్ జిల్లా ప్రత్యేక అధికారిగా ఇలంబర్తికి బాధ్యతలు అప్పగించింది.



## బీసీ రిజర్వేషన్లు తప్పుల తడక

- కేవలం ముస్లింలకు మాత్రమే లబ్ది
- ఎంఐఎంకు లబ్ది చేకూరేలా రిజర్వేషన్లు
- బీసీని ప్రధానిని చేసిన ఘనత బిజెపిది
- మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి

హైదరాబాద్,జూలై25(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రిజర్వేషన్లతో నిజమైన బిసిలు నష్టపోతారని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. బిసిలకు రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తున్నారని అన్నారు. నాంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..10 శాతం ఈబిసి రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారని తెలియజేశారు. 42 శాతం రిజర్వేషన్లతో బిసిలకు న్యాయం జరగదని చెప్పారు. బిసి రిజర్వేషన్ వల్ల

మిగతా 2 లో..

## డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణ ముందంజ

- ఆపరేషన్ సిందూర్‌లో వీటి సతత్తా చాటాయి
- ఎస్టోనియా దేశ రాయబారితో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,జూలై25(ప్రజాజ్యోతి): డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణ గణనీయ అభివృద్ధి సాధించిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌లో తయారైన డ్రోన్లు 'ఆపరేషన్ సిందూర్'లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించాయని చెప్పారు. ఎస్తోనియా దేశ రాయబారి మ్యారియే లూప్ ఆధ్వర్యంలో ఆ దేశ వాణిజ్య ప్రతినిధుల బృందంతో సచివాలయంలో మంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ-గవర్నెన్స్, హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్‌లో ప్రపంచంలోనే అద్భుత ప్రగతి సాధించిన ఎస్తోనియా సహకారం తీసుకుంటామన్నారు. వాణిజ్యం, ఏఐ సాంకేతికత, సైబర్ సెక్యూరిటీలో కూడా కలిసి పనిచేయాలని ఆ దేశ ప్రతినిధుల బృందాన్ని మంత్రి కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్రాండెడ్ మద్యం ఉత్పత్తి రంగాల్లో తెలంగాణ ముందంజలో ఉందని.. తమతో కలిసి పనిచేసే విషయాన్ని పరిశీలించాలని మంత్రి సూచించారు. సెప్టెంబరులో తమ దేశం సందర్శించాలని శ్రీధర్‌బాబును ఎస్తోనియా రాయబారి మ్యారియే లూప్ కోరారు. తమ అధికారుల బృందం వచ్చి.. విద్య, ఈ-గవర్నెన్స్, ఏఐ, రోబోటిక్స్‌లో పరస్పరం సహకారంపై చర్చిస్తుందని మంత్రి తెలిపారు. సమావేశంలో ఐటీ-, పరిశ్రమల శాఖ ప్రత్యేక సీఎస్ సంజయ్ కుమార్, మీ సేవ కమిషనర్ రవికిరణ్, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## అశ్లీల కంటెంట్ యాప్‌లపై నిషేధం

కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరిక

న్యూఢిల్లీ,జూలై25(ప్రజాజ్యోతి): అశ్లీల కంటెంట్‌ని ప్రసారం చేస్తున్న యాప్‌లపై కేంద్రం కొరడ ఝుళిపించింది. ఉల్లు, ఎఎల్‌టిటి సహా 24 యాప్‌పై కేంద్రం నిషేధం విధించింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. 24 యాప్‌లు, వెబ్‌సైట్లపై నిషేధం విధించిన కేంద్రం.. ఆ వెబ్‌సైట్లు,

మిగతా 12 లో..

## మామునూరు ఎయిర్‌పోర్టులో కదలిక

భూసేకరణకు రూ.205 కోట్లు విడుదల

హైదరాబాద్,జూలై25(ప్రజాజ్యోతి): వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం పనుల్లో మరో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.205 కోట్లు- విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటికే భూములు కేటాయించలేదని ఆరోపణలు

మిగతా 12 లో..

## పదవీవిరమణ తరువాత పదవులు స్వీకరించను

ప్రధాన న్యాయమూర్తి గవాయ్ స్పష్టీకరణ

ముంబై,జూలై25(ప్రజాజ్యోతి): పదవీవిరమణ అనంతరం తాను ఏ ప్రభుత్వ పదవినీ స్వీకరించబోనని భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయి పేర్కొన్నారు. శుక్రవారం మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలోని తన స్వస్థలమైన దారాపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తన పదవీ విరమణ తర్వాత తాను ఏ ప్రభుత్వ పదవిని అంగీకరించకూడదని నిర్ణయించుకున్నాను. పదవీవిరమణ తర్వాత తనకు అధిక సమయం లభిస్తుంది. దారాపూర్, అమరావతి మరియు నాగ్‌పూర్‌లలో ఉండేందుకు ప్రయత్నిస్తానని



అన్నారు. ఈ ఏడాది నవంబర్‌లో జస్టిస్ బి.ఆర్.గవాయి పదవీ విరమణ చేయనున్నారు. గ్రామానికి చేరుకున్నజస్టిస్ బి.ఆర్.గవాయికి ప్రజలు భారీ సంఖ్యలో స్వాగతం పలికారు. తన తండ్రి, కేరళ, బీహార్‌ల మాజీ గవర్నర్ ఆర్.ఎస్.గవాయి స్మారక చిహ్నం వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం దారాపూర్ వెళ్ళే మార్గంలో తన తండ్రి పేరు మీద నిర్మిస్తోన్న భారీ గేటు-కు శంకుస్థాపన చేశారు. శుక్రవారం సాయంత్రం అమరావతి జిల్లాలోని దర్యాపూర్ పట్టణంలో ఒక కోర్టు భవనాన్ని ప్రారంభించనున్నారు. అలాగే శనివారం అమరావతి జిల్లా సెషన్స్ కోర్టులో టి.ఆర్. గిల్డా మెమోరియల్ ఇ-లైబ్రరీని ప్రారంభించనున్నారు.

## ప్రధాని మోడీనే అవమానిస్తారా?

పొన్నంనో.. మహేశ్ గౌడ్‌నో సీఎం చేస్తారా?

సీఎం రేవంత్ వ్యాఖ్యలకు బీజేపీ అధ్యక్షుడు

హైదరాబాద్,జూలై25(ప్రజాజ్యోతి): రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు కాదు, భాస్కర్ అవార్డు ఇవ్వాలి.. నోబెల్ ప్రైజ్ కాదు, గోబెల్స్ ప్రైజ్ ఇవ్వాలి అంటూ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సెటైర్లు వేశారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా రామచందర్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రంగా మండిపడ్డారు. నరేంద్ర మోడీ సీఎం అయ్యే ముందు నుంచే బీసీ.. అప్పటి నుంచి ఎన్నో కులాలు బీసీల్లో కలిసిపోయినట్లు గుర్తు చేశారు. ఇక, రాహుల్ గాంధీ తల్లి తండ్రులు వేర్వేరు మతాలకు చెందినవారు, ఆయన కులం ఏంటని ప్రశ్నించారు. నిజాలు తెలుసుకుని సిఎం మాట్లాడాలన్నారు. బిసి రిజర్వేషన్లపై తప్పు పట్టించరాదన్నారు. దత్తాత్రేయని వైస్ ప్రెసిడెంట్ చేయమన్నట్టే, మేము కూడా పొన్నం ప్రభాకర్‌ను లేదా మహేష్ గౌడ్‌ను సీఎం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. బీజేపీ బీసీ పక్షపాతి.. బీసీలను పార్టీకి దూరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు.. మేము 42 శాతం రిజర్వేషన్‌కు సపోర్టు ఇస్తున్నాం.. అసెంబ్లీ ప్రత్యేక

మిగతా 2 లో..



# సంపాదకీయం

## సమస్యలపై చర్చించే చిత్తశుద్ధి ఏదీ !

పార్లమెంటులో సమస్యపై ఎలా చర్చించాలన్న వ్యూహం కనబడడం లేదు. తాము వాయిదా తీర్మానాలు ఇస్తే చర్చ జరగాల్సిందే అన్న ధోరణిలో విపక్షం ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఇది కుదరదు. వాయిదా తీర్మానాలు లేకున్నా అనువర్తమైన సందర్భాల్లో రూల్ పొజిషన్‌ను బట్టి సమస్యలపై చర్చకు అవకాశం ఉంది. దీనిని ఉపయోగించుకోవడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. ఎందుకంటే ఐదురోజులుగా పార్లమెంట్ ఎలాంటి కార్యకలాపాలు లేకుండా సాగుతోంది. అనేక అంశాలు చర్చించాల్సి ఉంది. వారు కోరుకుంటున్న బీహార్ ఓటర్ల జాబితాయే గాకుండా అనేక అంశాలు ఉన్నాయి. వాటిని ఎలా చర్చించాలో ప్రణాళిక లేకుండా పోతోంది. తమ గొంతు నొక్కుతున్నారని విపక్షనేత రాహుల్ చెప్పడం సిగ్గుచేటు. రూల్ ప్రకారం పోతే ప్రభుత్వమే దిగివస్తుంది. చర్చిస్తున్న అంశం ఏదైనా చర్చిస్తారు. సమాధానం ఇస్తారు. అలా చేయడంలో విపక్ష పార్టీలో విఫలం అవుతున్నాయి. కేవలం వాయిదా తీర్మానాలు ఇవ్వడం, సభను అడ్డుకోవడం, బయటకు వచ్చి మీడియాతో మాట్లాడడం మాత్రమే చేస్తున్నారు. నిజానికి జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం, రైతుల సమస్యలు చర్చించడానికి సమయం కావాలి. వీటిని ఎజెండాగా చేసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. విత్తనాలు, పురుగు మందుల వ్యాపారస్తులు నకిలీలతో రైతులను నిలువునా ముంచుతున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కలిసి రైతులకిచ్చే ఋణాలలో కోత పెడుతున్నారు. అడ్తీదారులు, కమీషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు, అంతిమంగా అందరూ రైతులను ముంచడానికే సిద్ధంగా ఉంటున్నారు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతు సమస్యలను పరిష్కారం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసే కాలం కలిసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వీటికితోడు భారీ వర్షాలు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతులను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నాయి. జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరు తోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిలో అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. పార్లమెంటులో ఇలాంటి సమస్యలు చర్చకు రావడం లేదు. ఎంతసేపు ఓటు బ్యాంక్ రాజకీయాలు తప్ప సమస్యలపై ఎంపీలకు అవగాహన లేకుండా పోతోంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. వ్యవసాయం పై కూడా జాతీయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించుకుని మన రైతులను ప్రోత్సహించేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించ కోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకో వాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతులు చేసే విధంగా సన్నద్ధం కావాలి. అర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ రంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పుంజుకోదు. ఇప్పటికే పరిశ్రమలు ఇబ్బడిముబ్బడిగా పండించడం వల్ల గోదాములల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేసమయం వరి పండించడమూ ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. అధికవ వ్యవసాయం దిశగా పురోగమించాలి. నిరుద్యోగం పెరిగిందంటే.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్లి దినసరి కూలీలుగా మారుతున్నారు. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. రైతులనే ప్రోత్సహించి పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలపై చర్చ చేయాలి. రైతులకు మేలు చేస్తున్నన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతేందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ వాగ్దానాన్ని నెరవేర్చగలగాలి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. ఈ విధానాలనే పార్లమెంటులో చర్చించడం లేదు. రాజకీయ పార్టీల ప్రాధాన్యాలు మారాలి. ప్రజల సమస్యలను ఎంచుకుని ముందుకు సాగితేనే మంచిది.

# ప్రధాని మోడీనే అవమానిస్తారా?

మొదటిపేజీ తరువాయి..

సమావేశాలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కేంద్రంపై నెట్టవద్దని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. బీజేపీలో ఉన్న రెడ్డి నేతలపైనా బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకంగా లేదని, పార్టీ లీడర్ మహేశ్వర్ రెడ్డి కూడా ఈ విషయాన్ని తెలియజేశారని రామచందర్ రావు చెప్పారు. గవర్నర్ దత్తాత్రేయ మీద రేవంత్ రెడ్డికి ప్రేమ ఉండటం సంతోషం అని రామచందర్ రావు తెలిపారు. నరేంద్ర మోడీ బీసీ కాదని రేవంత్ రెడ్డి అవమానించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కన్వర్టెడ్ అని రేవంత్ రెడ్డి కొత్త పదం సృష్టించారని రామచందర్ రావు ఎద్దేవ చేశారు. అయితే, పార్టీలో పోస్టుల కోసం ఒత్తిడి చేయొద్దు అన్నారు. మనం అందరం పార్టీ కార్యకర్తలమే, పదవులు వచ్చినవారు ఎక్కువ కాదు, రానివారు తక్కువ కాదని వెల్లడించారు. వారం రోజుల్లో పార్టీ కొత్త కమిటీని ప్రకటిస్తాం.. అందులో మొత్తం 20 మందిని నియమిస్తాం.. 33 శాతం మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని రామచందర్ రావు చెప్పుకొచ్చారు. ఇక, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇచ్చిన సూచనల మేరకు పార్టీ నేతలు ఎక్కువ టూర్లు చేయాలని, కార్యకర్తల్ని కలవాలని రామచందర్ రావు పేర్కొన్నారు. పార్టీ అంతర్గత సమస్యలు కుటుంబ సమస్యల వంటివే, వాటిని బయటకు తీసుకురావద్దు అన్నారు.

## అటవీ అధికారి ఇంట్లో నోట్ల కట్టలు

### విజిలెన్స్ సోదాల్లో బంగారం, నగదు పట్టివేత

భువనేశ్వర్,జూలై25(ప్రజాజ్యోతి): ఒడిశాలో మరో భారీ అవినీతి చేప పట్టుబడింది. ఈ క్రమంలో ఉదయం రామచంద్ర నేపక్ అనే అటవీశాఖ అధికారి ఇంట్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించి భారీగా నగదుతోపాటు- బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు 16 బంగారు నాణేలు , రూ.1.44 కోట్ల నగదు గుర్తించినట్లు వెల్లడించారు. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. రామచంద్ర గతంలో జైపూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారిగా విధులు నిర్వర్తించే వారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో.. ఒడిశా, జైపూర్‌లో ఆరు చోట్ల ఏక కాలంలో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. జైపూర్‌లో అతడు నివాసం ఉన్న అపార్ట్మెంట్‌లో గుట్టలు గుట్టలుగా నగదు బయటపడుతుండటంతో.. లెక్కించేందుకు ప్రత్యేకంగా కరెన్సీ కౌంటింగ్ మెషీన్‌ను తీసుకెళ్లాల్సి వచ్చింది. ఆయన నివాసంతోపాటు-, ఆయన పని చేసిన కార్యాలయం, అత్తవారిల్లు, భువనేశ్వర్‌లోని ఆయన సోదరుడి ఇంట్లోనూ సోదాలు ఇంకా కొనసాగుతున్నట్లు- అధికారులు వెల్లడించారు. నాలుగు రోజుల క్రితం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్‌గా పని చేస్తున్న నిత్యానంద నాయక్ అనే అధికారి ఇంట్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు.. 115 ప్లాట్లు- ఉన్నట్లు- తేలిన సంగతి తెలిసిందే. నాయక్ పేరుతో 53 ప్లాట్లు-, ఆయన భార్య పేరుపై 42, ఇద్దరు కుమారులపై 16, కుమార్తె పేరు మీద మరో నాలుగు ప్లాట్లు- రిజిస్టర్ అయినట్లు- గుర్తించారు. తాజాగా ఒడిశాకు చెందిన మరో అధికారి ఇంట్లో ఇంత భారీ మొత్తంలో డబ్బు, బంగారం బయటపడటం మరోసారి చర్చనీయాంశమైంది.

# బెంగాల్ తీరం దాటిన వాయుగుండం

మొదటిపేజీ తరువాయి..

ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా వాయుగుండం కేంద్రం వరకు ఉపరితల ద్రోణి సగటు- సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాగల నాలుగురోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, వికారాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, వరంగల్, జనగాం, జయశంకర్, పెద్దపల్లి, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఆసిఫాబాద్ జిల్లా రవీంద్రనగర్‌లో 7.5, కౌటాలలో 7.4, లోనవెల్లి 6.7 సెంటీ-మీటర్ల భారీ వర్షపాతం నమోదైంది. ఎగువ ప్రాంతాలనుంచి వస్తున్న వరద ప్రవాహంతో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. బంజారా, కూకట్ పల్లి, బుల్కాపూర్ నాలాలనుంచి హుస్సేన్ సాగర్ కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో హుస్సేన్ సాగర్ నీటి మట్టం ఫుల్ ట్యాంక్ లెవెల్ కు చేరింది. హుస్సేన్ సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 513.41 మీటర్లు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 513.19 మీటర్లకు చేరింది. ఎఫ్‌ఆర్ఎల్ పరిధి దాటకుండా వాటర్ లెవెల్ ను మెయింటెన్ చేస్తున్నారు అధికారులు. తూముల ద్వారా మిగతా నీటిని మూసిలోకి విడుదల చేస్తున్నారు. హుస్సేన్ సాగర్ కు ఎగువనుంచి 400 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా.. 776 క్యూసెక్కుల నీటి ని ఔట్ ఫ్లో ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ వరదనీరు అశోక్ నగర్, దోమలగూడ, అంబర్ పేట్ గోల్నాక ద్వారా వెళ్లి మూసీ లో వరద నీరు కలుస్తుంది.



మొదటిపేజీ తరువాయి..

# అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్



మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు కాగితాలు ఇచ్చి నేనే ఉద్యోగాలు ఇచ్చినట్లు- రేవంత్ రెడ్డి చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఇది ప్రజలను మోసగించడమేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వాడు నిజంగా బాధ్యత గల నాయకుడు అయితే సంపద, ఆదాయం పెంచుతుంటాడు. అలాగే, గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు.. ఇప్పటి వరకు 100 మంది విద్యార్థులు చనిపోయారు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేటీఆర్ అన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ నినాదం స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు- కేసీఆర్ కొట్లాడితే తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచం లో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్‌ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారు.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. ఈ తతాంగం అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీ-ఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకుంటున్నా-న్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు. కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారు.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అక్కడ 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగానికే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వృద్ధుల కోసం ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్టు-, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉన్నవారికే ఆదాయాన్ని తెచ్చే సత్తా ఉంటుం-దని, సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటుం-దని అన్నారు. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు విషం పెడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికే వంద మంది పిల్లలు బలి అయ్యారని కేటీ-ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటు-కు లక్ష 35 వేల రూపాయలు. అంటూ పోటీ-లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణలో మళ్లీ బాగు చేసుకోవాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందే అని వ్యాఖ్యానించారు.

# 2021 నుండి 2025 మధ్య ప్రధాని విదేశీ పర్యటనలు

### ప్రధాని మోడీ విదేశీ పర్యటనల ఖర్చు రూ.350 కోట్లు

న్యూఢిల్లీ,జూలై25(ప్రజాజ్యోతి): ప్రధాని మోడీ విదేశీ పర్యటనల కోసం రూ.350 కోట్లు ఖర్చు చేసినట్లు- కేంద్రం ప్రకటించింది. 2021 నుండి 2025 మధ్య ప్రధాని పర్యటనల కోసం దేశ ఖజానా నుండి సుమారు రూ. 300 కోట్లు- వరకు ఖర్చు చేసినట్లు విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో అమెరికా, ఫ్రాన్స్, మారిషస్, థాయిలాండ్, శ్రీలంక, సౌదీ అరేబియా పర్యటనకు ఖర్చు చేసిన రూ.67 కోట్లు కూడా ఇందులో ఉన్నాయి. టీఎంసీ రాజ్యసభ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ ప్రశ్నలకు విదేశాంగ మంత్రిత్వ శాఖ లిఖిత పూర్వక సమాధానమిచ్చింది. ఫిబ్రవరి 10 నుండి 13 మధ్య మోడీ ఫ్రాన్స్, అమెరికాలను సందర్శించారని, ఫ్రాన్స్ పర్యటనకు అత్యధికంగా 25 కోట్లు, అమెరికా పర్యటనకు రూ.16 కోట్లు ఖర్చు అయ్యాయని డేటా వెల్లడించింది. ఏప్రిల్ 3-6ల మధ్య థాయిలాండ్, శ్రీలంక పర్యటనకు రూ.9 కోట్లకు పైగా ఖర్చయింది. థాయిలాండ్‌కు రూ.4 కోట్ల 92 లక్షలు, శ్రీలంకకు రూ.4 కోట్ల 46 లక్షలు). ఏప్రిల్ 22-23 మధ్య సౌదీ అరేబియాకు వెళ్లారు. ఈ పర్యటనకు రూ.15 కోట్ల 54 లక్షల 03వేల 792.47 ఖర్చయింది. మార్చి 11-12 మధ్య ప్రధాని మారిషస్‌కు, జులై 15-19 తేదీల మధ్య సైప్రస్, కెనడా, క్రొయేషియా మరియు ఘనాల్ని పర్యటించారు. జులై 2-9ల మధ్య ట్రినిడాడ్, టొబాగో, అర్జెంటీ-నా, బ్రెజిల్ మరియు నమీబియాలను సందర్శించారు. కానీ ఈ బిల్లులు పూర్తికానందున ఖర్చుల వివరాలను వెల్లడించలేదు. 2024 లో, ఫిబ్రవరి 13-15 మధ్య ప్రధాని యుఏఇ, ఖతార్‌లను సందర్శించారు. ఈ సమయంలో దేశ ఖజానా 3 కోట్లు14 లక్షల30వేల 607 రూపాయలు ఖర్చు చేయగా, మార్చి 22-23 మధ్య భూటాన్ పర్యటనకు 4కోట్ల 50లక్షల27వేల 271రూపాయలు ఖర్చు చేసింది. జూన్ 13-14 మధ్య ఇటలీ పర్యటన కోసం రూ. 14కోట్ల 36లక్షల 55వేల 289 ఖర్చు చేసింది. జులై8-10 మధ్య ఆస్ట్రియా మరియు రష్యా పర్యటనల కోసం దాదాపు రూ. 4 కోట్లకు పైగా, రూ. 5 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2024 ఆగస్టు 21-23 మధ్య జరిగిన రెండు పర్యటనల కోసం ఈ క్రింది ఖర్చు చేసినట్లు- విదేశాంగ శాఖ తెలిపింది. పోలాండ్ కు రూ.10 కోట్లకు పైగా, ఉక్రెయిన్‌కు రూ.2కోట్లకు పైగా ఖర్చు చేసింది.సెప్టెంబర్ 3-5 మధ్య బ్రూనై పర్యటనకు కేంద్రం రూ కోట్లకు పైగా ఖర్చు చేయగా సింగపూర్ పర్యటన కోసం రూ.7కోట్లకు పైగా ఖర్చు చేసింది. సెప్టెంబర్ 21-23 మధ్య అమెరికా పర్యటన కోసం కేంద్రం రూ.15కోట్ల 33లక్షల 76వేల 348 ఖర్చు చేసింది. అక్టోబర్ 10-11 మధ్య తేదీలలో లావో పీపుల్ డెమోక్రటిక్ పర్యటనకు రూ.3 కోట్లకు పైగా- ఖర్చు చేసింది. అక్టోబర్ 22-23 తేదీలలో జరిగిన రష్యా పర్యటనకు రూ.10 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2024లో నవంబర్ 16-21 మధ్య నైజీరియా (రూ.4,46,09,640), బ్రెజిల్ (రూ.5,51,86,592) మరియు గయానాల్లో (రూ.5,45,91,495) పర్యటించారు. డిసెంబర్ 22న కువైట్ పర్యటన కోసం రూ.2 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2023లో మే 19 నుండి డిసెంబర్ 1 వరకు ప్రధాని మోడీ 11 దేశాలకు ఆరు సార్లు పర్యటించారు. ఖర్చులు జపాన్ (రూ.17,19,33,365), ఆస్ట్రేలియా (రూ.6,06,92,057), అమెరికా (రూ.22,89,68,509), ఫ్రాన్స్ (రూ.13,74,81,530, దక్షిణాఫ్రికా (రూ.6,11,37,355), యుఏఇకి రూ.4 కోట్ల 28 లక్షల 88వేల 197రూపాయలు ఖర్చైనట్లు- విదేశాంగశాఖ వెల్లడించింది.

# మాల్దీవులకు భారత్ అండ

మొదటిపేజీ తరువాయి..

ఆదుకుంటామని ప్రకటించారు. లైన్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తామన్నారు. ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జుతో భేటీ- అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వాణిజ్య, రక్షణ మౌలిక వసతులు తదితర రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయని చెప్పారు. భారత్-మాల్దీవుల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు ప్రారంభమైనట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక పెట్టు-బడుల ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు కృషి చేయనున్నాయని చెప్పారు. భారత్ అనుసరించే 'పొరుగుకే తొలి ప్రాధాన్యం', 'మహాసాగర్' విధానాల్లో మాల్దీవులకు ముఖ్యమైన స్థానం ఉందన్నారు. రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకునేందుకు ద్వీప దేశానికి భారత్ ఎప్పుడూ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం మాల్దీవులకు వెళ్లిన ప్రధాని మోదీకి అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు సహా కీలక మంత్రులు వెలనా ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. అనంతరం అక్కడి సైనికులు నుంచి ప్రధాని మోదీ గౌరవ వందనం స్వీకరించారు. ఇరుదేశాల మంత్రుల స్థాయిలో చర్చలతోపాటు- మోదీ, ముయిజ్జు మధ్య భేటీలు జరిగాయి. ఈ సందర్భంగా పలు ద్వైపాక్షిక అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు- తెలిసింది.

# తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

మొదటిపేజీ తరువాయి..

జరగాల్సిన కేబినెట్ భేటీ వాయిదా పడింది. ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా నిర్ణయం ప్రకారం, మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు- తెలుస్తోంది. మంత్రులు.. పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి.. ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లినట్లు- సమాచారం. ఈ సమావేశానికి సంబంధించి వారు కాంగ్రెస్ హైకమాండ్ సూచన మేరకు ఢిల్లీకి వెళ్లారు. ఇతర ఇద్దరు కీలక మంత్రులు.. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. దీంతో శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది. దుగురు మంత్రులు ఢిల్లీలోనే ఉండటంతో క్యాబినెట్ సమావేశం వాయిదా వేయాలని సీఎం నిర్ణయించారు. ఈనెల 28న మధ్యాహ్నం 2 గంటలకు క్యాబినెట్ భేటీ- నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# బీసీ రిజర్వేషన్లు తప్పుల తడక

మొదటిపేజీ తరువాయి..

ఎంఐఎం పార్టీకే లబ్ది చేకూరుతుందని అన్నారు. బీసీని ముఖ్యమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందా అని ప్రశ్నించారు. బీసీని ప్రధానిని చేసిన ఘనత బీజేపీది అని కొనియాడారు. రాజకీయ లబ్ది కోసమే బీసీ రిజర్వేషన్ అంశాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తుకుందని విమర్శించారు. ప్రజలు తిరస్కరిస్తున్నా కాంగ్రెస్ కు బుద్ధి రాలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్న 3 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని, నరేంద్ర మోడీ కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే బీసీ జాబితాలో చేర్చిందని చెప్పారు. పెండింగ్ బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరగాలని బీజేపీ కోరుకుంటున్నాం అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే హైదరాబాద్ మెట్రో ఫేజ్- 2 గురించి తెలంగాణ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ మధ్యనే డీపీఆర్ కేంద్రానికి వచ్చింది.. మెట్రోపై



అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుంది.. మెట్రో గురించి కాంగ్రెస్ సర్కార్ ఇంకా సమాచారం ఇవ్వాల్సి ఉంది.. సీఎంకి మెట్రో గురించి అవగాహన లేదు.. మెట్రో లైన్ల నిర్మాణం ఎవరు చేస్తారు.. నష్టాలు ఎవరు భరిస్తారు.. గతంలో ఇచ్చిన సంస్థకు రెండో దశ నిర్మాణ నిర్వహణ ఇవ్వాలా.. కొత్త సంస్థ వస్తే వాటితో సమన్వయం ఒప్పందం అంశాలు కేంద్రానికి తెలియజేయాల్సి ఉంటుం-దన్నారు. మెట్రో విషయంలో కేంద్రం రాష్ట్రానికి సహకారంతో పాటు- నిధులను ఇస్తుంది.. మెట్రో విషయంలో కేంద్ర- రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు-కు మోడీ సర్కార్ సిద్ధంగా ఉంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇక, నేను రాష్ట్ర అంశాలను అనేక సార్లు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లాను అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి చేసే పనికిరాని ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను అని తేల్చి చెప్పారు. కేసీఆర్ ను కాపాడాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు.. కాంగ్రెస్- బీఆర్ఎస్ పార్టీల మధ్య అవగాహన కుదిరింది.. ఇక, బండి సంజయ్- ఈటల రాజేందర్ విషయంలో బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని కిషన్ రెడ్డి తెలిపారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు



**ఖానాపూర్ రూరల్ జులై 25 (ప్రజాజ్యోతి) :** లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మొబైల్ వ్యాన్‌లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. బోధన్ చారిటబుల్ ట్రస్ట్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు ఉదయం నుంచి సాయంత్రం వరకు పరీక్షలు చేసి సమస్య కలిగిన వారిని గుర్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, డాక్టర్ సనీత్ కుమార్,దివ్య, చారిటబుల్ ట్రస్టు ఇంచార్జి రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## మస్కాపూర్‌లో స్వచ్ఛధనం పచ్చదనం ర్యాలీ





**ఖానాపూర్ జులై 25 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మస్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో భారీ ర్యాలీ నిర్వహించారు. వర్షాకాలం దుష్ట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్య పరిరక్షణకు పాటు పడాలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు పాల్గొన్న అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు గ్రామ నాయకులు మండల స్థాయి అధికారులు ఆరోగ్య కార్యకర్తలు ఆశా వర్కర్లు పాల్గొని విజయవంతం చేశారు. ఫ్రైడే డ్రై డే సందర్భంగా ఎంపీ ఓ రత్నాకర్ రావు ఆధ్వర్యంలో గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టి డ్రైనేజీలు రహదారుల్ని శుద్ధి చేశారు గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఎంపీడీవో సునీత ఎంపీఓ రత్నాకర్ రావు పంచాయతీ కార్యదర్శి కల్పన పరిశీలించారు.

## ఆదిత్య కందేష్కర్ సొసైటీ ఆధ్వర్యంలో బ్యాగుల పంపిణీ





**ఆదిలాబాద్ టౌన్ జూలై 25 ప్రజాజ్యోతి :** అదిలాబాద్ పట్టణంలో సామాజిక సేవలకు ముందుండే ఆదిత్య కందెస్కర్ సొసైటీ తరపున ఆదిత్య కండెస్కర్ సోదరుడు అశ్విన్ ఖందేశ్కర్ అమెరికా నుంచి తన స్వగృహం అదిలాబాద్ కు వచ్చిన సందర్భంగా ఆశాజ్యోతి పిల్లలకు బ్యాగులు,నూతన వస్త్రాలు, పంపిణీ చేశారు. కాసేపు పిల్లలతో గడిపి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆశాజ్యోతి సిస్టర్ టిన్సీ మాట్లాడుతూ పిల్లలకు బ్యాగులు., ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న ఆదిత్య కండెస్కర్ సొసైటీ అధ్యక్షులు ఆదిత్య కండెస్కార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ రోజీ, సిస్టర్ వందన, సాయి గుండావర్, సందీప్ శర్మ పాల్గొన్నారు.

## బోరు వేసారు. కరెంటు మార్చరు



**ఆదిలాబాద్ టౌన్ ప్రజాజ్యోతి 25 జూలై :** ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం పల్లి (కే) గ్రామానికి చెందిన ఎర్మ శ్యాంరావ్ కు సర్వే నంబర్ 52 పల్లి (కే) శివారంలో రెండు ఎకరాలలో 2022 లో %।ఊఈఈజు% నుండి బోరు వేసారు. బోర్ వేసి మూడు సంవత్సరాలు అయినను ఇంకా కరెంట్ కనెక్షన్ ఇవ్వలేదు. రైతుకు బోర్ వేసిన ఆనందం కలగానే మిగిలిపోయింది. రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా ఐటీడీఏ అధికారులు స్పందించి తన పొలంలో బోరుకు కరెంట్ కనెక్షన్ ఇవ్వాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మొక్కలు నాటిన ఖానాపూర్

### ఎస్ఐ రాహుల్ గైక్ వాడ్



**ఖానాపూర్ జులై 25(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలం మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ రాహుల్ గైక్వాడ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాటిన మొక్క లను నీళ్లు పోసి కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, విడిసి సభ్యులు అడదెల మహేందర్, టీచర్లు కుర్ర శేఖర్,జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల స్వైర విహారం

- కాగజ్ నగర్ శ్రీనగర్ కాలనీలో వీధి కుక్కల బెడద
- మున్సిపల్ అధికారులు స్పందించాలని ప్రజల డిమాండ్

**కాగజ్ నగర్ రూరల్ : జులై 25 (ప్రజాజ్యోతి) :** కాగజ్‌నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. వీటి ఉనికి స్థానికులకు నానా ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. ప్రతీరోజు ఉదయం, సాయంత్రం స్కూళ్లు వెళ్లే పిల్లలపై వీధికుక్కలు దాడి చేసేందుకు ఉండడం వల్ల పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు వాహనదారులపై కూడా వీటి ఆగడాలు పెరిగాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో బైక్ పై పోయే వారికి వీధికుక్కలు గుంపులుగా ఎదురవస్తుండటం మూలంగా ప్రమాదాలకు తావు ఏర్పడుతోంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వీధికుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కాలనీలో తిరుగుతున్న కుక్కలను పకడ్బందీగా పట్టుకుని వాటిని తరలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొంటున్నారు.

# డెంగ్యూ, మలేరియాలను నివారించుటలో డ్రై డే నే ముఖ్య భూమిక వహిస్తుంది








**దండేపల్లి, ప్రజాజ్యోతి :** డెంగ్యూ, మలేరియా లను నివారించుటలో డ్రై డే నే ముఖ్య భూమిక వహిస్తుందని స్థానిక వైద్యాధికారి డా. వంశీ కృష్ణ అన్నారు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కాలానుగుణ వ్యాధులపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించరు.స్థానిక వైద్యాధికారి డా. వంశీ కృష్ణ, సీ హెచ్ ఓ రాజరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్ లు ఫెసిలిటేటర్లుగా వ్యవహరించరు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు డెంగ్యూ కారణమయ్యే ఏడిస్ దోమ ఇంటి లోపలి ఇంటి పరిసరాల్లో నేలకు అంటని పాత్రల్లో నిలిచి ఉన్న తేట నీటిలో గుడ్లు పెడుతుందని తెలిపారు. నిలువ నీటిలో కనపడే తోక పురుగులే దోమ లార్వాలని పేర్కొన్నారు. దోమ నిల్వ నీటిలోనే గుడ్లు పెడుతుందని అవి దోమలుగా మారడానికి వారం రోజుల సమయం పడుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇంటి పరిసరాల్లో కొబ్బరి బోండాలు పాత టైర్లు కుండ పెంకులు డిస్పోజబుల్ గ్లాసులు రోలు పూల కుండీలు మొదలైన వాటిలో ఏడిస్ దోమ గుడ్లు పెడుతుందని పేర్కొన్నారు. ఇళ్లలోని కూలర్ల లో కొద్ది నీరు నిల్వ ఉన్న అవి దోమల ఉత్పత్తి స్థానాలుగా మారుతాయని ఆయన తెలిపారు. డ్రై డే ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు తెలపాలని విద్యార్థులకు సూచించారు.

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆహారం తీసుకొనే ముందు, మలమూత్ర విసర్జన తర్వాత పద్ధతి ప్రకారం సబ్బుతో చేతులు కడుక్కోవాలని వారు పేర్కొన్నారు. శుభ్రమైన దుస్తులు తొడుక్కోవాలని, గోళ్లు పెంచుకోవద్దని తెలిపారు. అనాఫిలిస్, క్యూలెక్స్, ఏడిస్ దోమలు మలేరియా, మెదడు వాపు వ్యాధి, బోదకాలు, డెంగ్యూ, చికున్ గున్యా వ్యాధులను కలుగజేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు సూపర్ వైజర్ వసంత కుమారి, పాఠశాల ప్రత్యేక అధికారి భాగ్య లక్ష్మి, ఏ ఎన్ ఎంలు విజయలక్ష్మి, ఆశా కార్యకర్త సత్యమ్మ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం






**బెల్లంపల్లి, జూలై 25(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్న దాన కార్యక్రమం 351 వ సారి శుక్రవారం రోజున బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీ 2021 న ప్రారంభించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ రోజు దాతల కోరిక మేరకు 351వ సారి దాత బెల్లంపల్లి వాస్తవ్యులు హైదరాబాద్ నివాసులు కీ.శే. సిలువేరు రాజేశ్వర్ రావు 5 వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్య క్రమంలో సుమారు 180 మందికి ఒక పూట భోజనం అందించడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు భార్య సిలువేరు అనిత, కుమార్తెలు కీర్తి, నిఖిత, కుటుంబ సభ్యులు జంజిరాల శ్రీనివాస్, డోలి రాజ్ కుమార్, జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న, సహాయ కార్యదర్శి గొడిసెల శేఖర్, కార్యవర్గ సభ్యులు డోలి సుష్మ-సుకుమార్ దంపతులు, నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులతో అర్హులకు మేలు

### కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 25, (ప్రజాజ్యోతి) :** నూతన రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన పేద ప్రజలందరికీ మేలు చేకూరిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల జారీతో పేద ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం అందుతాయని అన్నారు. ముధోల్ నియోజక వర్గానికి సంబంధించి 11 వేల 352 నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 17609 మంది కుటుంబ సభ్యుల పేర్ల మార్పు, చేర్పులు జరిగాయని అన్నారు. ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికం కావడంతో రేషన్ కార్డులు లేని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇక నుంచి ఆ సమస్యలు తీరిపోతాయని చెప్పారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వం ఉచితంగా పోషక విలువలు కలిగి పోర్టిఫైడ్ సన్న బియ్యాన్ని అందిస్తుందన్నారు. గ్రామాల వారిగా అధికారులు ప్రజలందరికీ రేషన్ కార్డులు అందిస్తారని పేర్కొన్నారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజలు ఎప్పుడైనా నూతన రేషన్ కార్డులకు దరఖాస్తులు, కార్డుల్లో మార్పులు చేర్పులు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ డీలర్లు ప్రజలకు ప్రతీ నెలా క్రమం తప్పకుండా సమయానికి బియ్యాన్ని అందించాలని సూచించారు. ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రేషన్ బియ్యాన్ని అందిస్తున్నాయని తెలిపారు. ప్రజలు ఈ ఉచిత బియ్యాన్ని బయట అమ్ముకోకుండా, వినియోగించుకోవాలని కోరారు. చాలా ఏండ్ల తర్వాత నూతన రేషన్ కార్డులు ఇవ్వడం మంచి విషయం అని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి రాజేందర్, తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీఓ శివకుమార్, లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇల్లపై ఎంక్వయిరీ షురూ

- నివేదిక ఉన్నతాధికారులకు అందజేస్తాం
- విచారణ అధికారి శ్రీనివాసరెడ్డివెల్లడి
- నిజమైన నిరుపేదలను గుర్తించాలని సిపిఐ, ఎంఐఎంల్ మాస్ ఎంఎంఐ పార్టీ నాయకుల డిమాండ్.



**ప్రజాజ్యోతి వార్తకు స్పందన**



**ఖానాపూర్ జూలై 25 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో గత ప్రభుత్వం నిర్మించి నిరుపేదలకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అవకతవకలు జరిగాయని శుక్రవారం ప్రజాజ్యోతి దిన పత్రికలో "అనరులను తొలగించాలి హైకోర్టును ఆశ్రయించిన అరులు" కలెక్టర్ ఆదేశించిన విచారణలో జాప్యం" పేరా ప్రచురితమైన వార్తకు స్పందనగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలతో శుక్రవారం నిర్మల్ రెవెన్యూ అధికారులతో రెండు టీములుగా ఏర్పడి విచారణను ప్రారంభించారు. అయితే విచారణలో పారదర్శకత పాటించి ఇప్పటికే ఇండ్లు జాగలు కలిగిన వారిని గుర్తించి నిష్పక్షపాతంగా నివేదికలు తయారు చేసి అరులకు న్యాయం చేయాలని స్థానిక అరులైన నిరుపేదలు కోరుతున్నారు. ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తాలో నిరుపేదలకు ప్రభుత్వం డబల్ బెడ్ రూములు 415 మందికి మంజూరు చేశారు. సరియైన లబ్ధిదారులను ఎంపిక చేయక పోగా, ఉన్నతమైన వర్గాలకు డబల్ బెడ్ రూమ్లు మంజూరు చేశారని కొంతమంది జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం తొ నిర్మల్ రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి. రెండు బృందాలుగా ఏర్పడి, ఫిర్యాదు చేసిన 32 మంది ని ఎంక్వయిరీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు 32 మంది పై ఎంక్వయిరీకి వచ్చామన్నారు. వారీకి సంబంధించిన ఆధార్ కార్డు వంటి వివరాలను స్వీకరించి పూర్తి స్థాయిలో తెలుసుకున్నామన్నారు. ఇట్టి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.

**తొలగించాలి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్ :** ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి నందిరామయ్య మాట్లాడుతూ, డబల్ బెడ్ రూమ్లలో ఇండ్లను ఉన్నత వర్గాలకు చెందిన వారికి కేటాయించారన్నారు.

నిజమైన లబ్ధిదారులు డబల్ బెడ్ రూమ్ లోనే ఉంటున్నారు. కానీ ఉన్నతమైన వర్గాల వారు ఖానాపూర్ లో ఉంటూ తమ గదికి తాళం వేసుకుంటున్నారన్నారు భూములు, ఇండ్ల స్థలాలు, ఇండ్లు, ఉన్నవారికీ డబల్ బెడ్ రూములు మంజూరు అయ్యాయి అన్నారు. 62 మందిని కాకుండా 415 మందికి మంజూ రైన బెడ్ రూములను సమగ్ర సర్వే చేయించాలని ఎంఐఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అఫ్సర్ ఈ సందర్భంగా డిమాండ్ చేసారు గత ఆరు నెలలుగా ఎంక్వైరీ పేర వృధాగా కాలం గడిచిందని ఇప్పుడు జరుగుతున్న ఇంకోరియైన సజావుగా జరిపి అనరులను తొలగించి నిజమైన నిరుపేదలకు కేటాయించాలని ఇందులో ఒంటరి మహిళ వికలాంగులకు వాటా కల్పించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## అమ్మ అనుగ్రహిస్తే సకల శుభాలు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 25, (ప్రజా జ్యోతి) :** శ్రీ లక్ష్మీఅమ్మవారు అనుగ్రహిస్తేనే సకల శుభాలు సుఖః సంతోషాలు అందుతాయని వేద పండితులు రామకన్నన్ అన్నారు .శ్రావణ మోసం ప్రారంభం పురస్కరించుకోని శుక్రవారం నిర్మల్ పట్టణంలోని శ్రీ పద్మావతి ఆలయంలో నవకలశ స్థాపనతో అమ్మ వారికి అభిషేకం నిర్వహించారు. విష్వక్సేన ఆరాధన, అష్టోత్తర పూజ అత్యంత వైభవంగా జరిపించారు.శ్రావణం మాసం అమ్మవారికి అత్యంత ప్రీతి కరమైందని మనం చేసే ప్రతి సేవకు సత్ఫలితాలుంటాయని వివరించారు. ధనానివాల పరివారం ఒక సత్సంకల్పంతో ఆలయ నిర్మాణం చేశారని భక్తులమైన మనం దీని వైభవానికి కృషి చేయాలని కోరారు. ఆలయాలు సంస్కృతికి నిలయాలు ఆర్డీఓ రత్నకుమారి ఆలయాలు మన సనాతన సంస్కృతికి నిలయాలని ఆర్డీఓ రత్నకుమారి అన్నారు. పద్మావతి అమ్మ వారి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గోన్నారు. ఆధ్యాత్మిక వలప మానసిక ప్రశాంతత ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు.

## జీవో 49 పాపం బిఆర్ఎస్ బిజెపిలదే

- అది రద్దు చేసే వరకు జాతియ స్థాయిలో ఉద్యమం లేవనెత్తు తాం
- తుడుం దెబ్బ తరహాలో రాజ్ గౌడ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఉద్యమం
- జీవో 49 పై గెజిట్ నోటిఫికేషన్ నిం నిలిపి వేయించండి
- రాజ్ గౌడ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎంపీ సో యం బాపూరావు





**ఆదిలాబాద్ బ్యూరో, జులై 25, (ప్రజా జ్యోతి) :** కొమురం భీం కన్జర్వేషన్ కారి డార్ ఏర్పాటు కోసం తెచ్చిన జీవో 49 బిజెపి, బిఆర్ఎస్ ల పాపమేనని అది రద్దు చేసే వర కు జాతీయ స్థాయిలో ఉద్య మాన్ని లేవనెత్తుతామని, నూ తనంగా నియమితులైన రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్య క్షుడు, మాజీ ఎంపీ సోయం బాపూరావు అన్నారు. ఆదివా సి గిరిజనులను అడవుల నుం చి దూరం చేయడం కోసమే జీవో 49 తీసుకొచ్చారని ఆరో పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం రాష్ట్రంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆ 49 జీవోను అమలు చేయకుండా నిలిపివేసిందని, ఆ జీవోను రద్దు చేసే వరకు తమ ఉద్య మం ఆగదని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఆదిలాబా ద్ లోని తన నివాసంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. జీవో 49 పట్ల ఆదివాసి గిరిజ నుల్లో పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం అవుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్ర జా ప్రభుత్వం దిగివచ్చి ఆ జీవోను అమలు చేయడంలో ని లిపివేసిందని, కానీ దాన్ని శా శ్వతంగా రద్దు చేయడం కోసం తాము పోరాడుతూనే ఉంటా మని, అప్పటి బిఆర్ఎస్, బిజె పి ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ జీవోను తీసుకొచ్చాయని, అది రద్దు చేసే వరకు తమ పో రాటం ఆగదని పేర్కొన్నారు. జీవో 49 ని రద్దు చేయాలని సి ర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబుచేస్తున్న పోరాటం వట్టి బూటకమని, ఆ జీవ పట్ల ఆయనకు ఎలాంటి అవగాహ న లేదని, కేంద్ర ప్రభుత్వం ఆ జీవోకు గెజిట్ నోటిఫికేషన్ వి డుదల చేసే అవకాశాలు ఉ న్నాయని పాల్వాయి హరీష్ బాబుకు దమ్ముంటే ఆ గెజిట్ నోటిఫికేషన్ ని నిలుపుదల చే యించాలని ఆయన సవాల్ వి సిరారు. గతంలో ఆదివాసి గిరి జనులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరించడం కోసం (తుడుం దెబ్బ) ఆదివాసి హ క్కుల పోరాట సమితిని ఏర్పా టు చేశామని, రాష్ట్ర బాధ్యత లను తన భుజస్కంధాలపై వే సుకొని గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఆ సంస్థ ఆధ్వర్యంలో ఉద్య మాలు లేవనెత్తడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం అందులో కొందరు నాయకులు డబ్బులకు లొంగిపోవడం, అ మ్ముడు పోవడం వల్ల తుడుం దెబ్బ అబాసుపాలైందని, అం దుకని దానిని విడిచి పెట్టడం జరిగిందని, తిరిగి తాను రాజ్ గోండ్ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివాసి గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చే సేందుకు,ఆదివాసి గిరిజనులు తనకు రాష్ట్ర అధ్యక్షులుగా ని యమించారని, ఇక నుంచి రా జ్ గోండ్ సేవా సమితి ఆధ్వ ర్యంలో జాతీయ స్థాయిలో త మ సమస్యల సాధన కోసం ఉ ద్యమిస్తామన్నారు. జీవో 49 ని తీసుకొచ్చిన సమయంలో బి ఆర్ఎస్ పార్టీలో ప్రస్తుత ఎంపీ గోడం నగేష్, ఆసిఫాబాద్ ఎ మ్మెల్యే కోవలక్ష్మి లు కూడా ఉన్నారని, వీరు గిరిజన వ్యతి రేకులు గా వ్యవహరించారని, ప్రస్తుతం గిరిజనులపై వారు స వతి తల్లి ప్రేమను అవలంబి స్తున్నారని, గిరిజనుల సమస్య ల పట్ల చిత్తశుద్ధితో వ్యవహారిం చడం లేదని విమర్శించారు. గో డం నగేష్, కోవ లక్ష్మీలకు ఆది వాసి గిరిజనుల పట్ల, వారి స మస్యల పట్ల ఏమాత్రం పట్టిం పు లేదని విమర్శించారు. ఆది వాసి గిరిజనులు ఏకమై పోరా డడం వల్లనే రాష్ట్ర ప్రభుత్వం జీవో 49 ని అమలు చేయడం నిలిపివేసిందని ఆయన పేర్కొ న్నారు. జీవో 49 ని లుపుదల చేయాలని తాము ముఖ్యమం త్రిని,ఇతర పలువురు మంత్రులను కలవడం జరిగిందని, వి నతి పత్రాలు కూడా సమర్పిం చడం జరిగిందని, అందువల్ల వారు స్పందించి ఆదివాసి గిరి జనులకు జరుగుతున్న అన్యా యాన్ని గ్రహించి ఆ 49, జీవో ను నిలిపివేశారని అన్నారు. ఆ దివాసి గిరిజనుల సమస్యల సాధన కోసం గ్రామీణ ప్రాంతాలలో రాయి సెంటర్లను మరిం త బలోపేతం చేస్తామని, ప్రతి రాయి సెంటర్ పరిధిలో ప్రత్యేక భవనాలు నిర్మించేందుకు ప్రభు త్వంపై ఒత్తిడి తీసుకొస్తామని, ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఐటీడీఏకు 15 వేల ఇళ్లు చొప్పున మంజూరు చేసేందుకు అంగీకరించిందని, త్వరలో ప్రతి ఐటీడీఏ పరిధిలో 15,000 మంది ఆదివాసి గిరిజ నులకు పక్కా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు ముఖ్య మంత్రికి విన్నవిస్తామని తప్ప కుండా వాటిని సాధిస్తామని ఆయన అన్నారు. బిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు అప్పట్లో అ డవులను దోచుకునే ప్రయ త్నంలో భాగంగానే ఈ జీవో 49 ని తీసుకొచ్చారని ఆయన ఆ రో పించారు. కేంద్ర,ప్రభుత్వం ఆదివాసీలపై ఏమాత్రం ప్రేమ ఉ న్నా జీవో 49 ని రద్దు చేయా లని డిమాండ్ చేశారు. ఈనెల 27న ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో రాష్ట్ర రాజ్ గోండ్ సేవా స మితి అధ్యక్షునిగా ప్రమాణ స్వీ కారం చేయనున్న సందర్భంగా, ఆదివాసి గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరా రు. మాజీ జాతీయ ఉపాధ్యక్షు లు సిడాం అర్జు మాట్లాడుతూ 49 జీవో రద్దు కోసం తాముజా తీయ స్థాయిలో ఉద్యమం లేవ నెత్తుతామని, రాజ్ గోండ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఉద్యమా న్ని మరింత తీవ్రతరం చేస్తామ ని పేర్కొన్నారు. రాజకీయాల కు అతీతంగా ఆదివాసి గిరిజ నుల సమస్యల సాధన కోసం మరో పోరాటం చేపడుతామ న్నారు. మొదట్లో రాంజీ గోండు ఆదివాసి గిరిజనుల కోసం పో రాటం చేసిన విధంగా తర్వాతి తరం కొమరం భీమ్ ఆదివాసి గిరిజనుల హక్కుల కోసం పో రాటం చేశారని, వారిని స్ఫూర్తి గా తీసుకుని ప్రస్తుతం తాము ఆదివాసి గిరిజనుల సమస్యల సాధన కోసం వారు చూపిన మార్గంలో పోరాడు తామన్నా రు. ఈ సమావేశంలో పలువు రు ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో శ్రావణమాస పూజలు ప్రారంభం

– అఖండదీపారాధన ఏర్పాటు



**దేవరకద్ర జులై 25 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండలంలో శ్రావణమాస పూజలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో మంగళ వాయిద్యాలతో జల్డి బిందె నీటితో ఊరేగింపుగా ఆలయం వద్దకు వచ్చి అక్కడ స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అర్చకులు అలంకరణ చేశారు. తదుపరి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా 41 రోజులపాటు అఖండ దీపారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహించారు. అలాగే స్థానిక ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో కూడా శ్రావణమాసం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామంలో గుట్టపై వెలిసిన రంగనాయకు ల స్వామికి అర్చకులు ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరణ చేశారు. చిన్న రాజమూర్ గ్రామంలో కూడా ఆంజనేయ స్వామికి అర్చకులు ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ పాలకమండలి సభ్యులు ఆలయ సిబ్బంది వారు భజన మండలి బృందము అర్చకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధం కావాలి





**దేవరకద్ర జులై 25 ప్రజా జ్యోతి** స్థానిక సంస్థ ఎన్నికలకు ఓబిసి నాయకులందరూ కూడా కలిసికట్టుగా సిద్ధం కావాలని కాంగ్రెస్ అగ్ర నాయకులుకోరారు. ఏఐసీసీ పిలుపుమేరకు శుక్రవారం ఢిల్లీలో జరిగే భాగీ దారి సమ్మేళన కార్యక్రమానికి దేవరకద్ర నుంచి ఓబిసి రాష్ట్ర నాయకులు ఉపాధ్యక్షులు శ్రీనివాసులు స్టేట్ కోఆర్డినేటర్స్ పులి గణేష్ మెరుగు శ్రీనివాస్ జానపటీ రవి వెళ్లారు. అక్కడ జరిగే సమ్మేళన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. నాయకులు చెప్పే అంశాలను కూడా క్లుప్తంగా విన్నారు. తదుపరి అక్కడ డోల్ కొట్టారు.

## ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీల్లో వనపర్తి విద్యార్థినీలు

– అభినందనలు తెలిపిన వనపర్తి జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ సుధీర్ కుమార్ రెడ్డి




**వనపర్తి ప్రతినిధి, జులై 25 (ప్రజా జ్యోతి):** ఈనెల 26, 27 తేదీలలో హైదరాబాద్ లోని లాల్ బహదూర్ ఇండోర్ స్టేడియం బ్యాడ్మింటన్ హాల్ లోని అస్మిత కిక్ బాక్సింగ్ లీగ్ 2025-26 పోటీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఈ పోటీలను నిర్వహిస్తున్నారనీ వనపర్తి పట్టణానికి చెందిన గుజూరియో కరాటే అండ్ కిక్ బాక్సింగ్ అకాడమీ విద్యార్థినిలు ఈ పోటీలలో పాల్గొన్నానున్నారని గుజురియో కరాటే అండ్ కిక్ బాక్సింగ్ అకాడమీ మాస్టర్ కరాటే శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. పలు కేజీల పాయింట్ ఫైట్ల విభాగాలలో ఝాన్సీ, డి అనన్య, డి ఆరాధ్య, డి లౌక్య, డి హరిని, జే ప్రియ, కె గోమతి పలువురు విద్యార్థులు పోటీ పడనున్నారనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ సుధీర్ కుమార్ రెడ్డి, స్కూల్ గేమ్ ఆఫ్ ఫెడరేషన్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కరాటే శేఖర్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గుజూరియో కరాటే కిక్ బాక్సింగ్ అకాడమీ సీనియర్ విద్యార్థులు ఎం శివకృష్ణ యాదవ్, ఎస్ వరుణ్ కుమార్, ఎం చంద్రకాంత్, డి చక్రవర్తి, ఎం రేణుక పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

– అధ్యక్షుడుగా దండు రామాంజనేయులు

**నర్వ జులై 25 (ప్రజా జ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులుగా దండు రామాంజనేయులు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ నూతన కార్యవర్గ సమావేశం గురువారం రాత్రి నర్వ లోని ఎస్సీ కమ్యూనిటీ భవనంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మంద నరసింహులు, జిల్లా బాధ్యులు గుడిసె వెంకటయ్య ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులుగా దండు రామాంజనేయులు, అధికార ప్రతినిధిగా దండు నరేష్ ఉపాధ్యక్షులు కట్ట వెంకటేష్ ప్రధాన కార్యదర్శి వి వెంకటేష్, కోశాధికారిగా ఎం కురుమూర్తి, కార్యవర్గ సభ్యులు కట్టడివి నరసింహులు, గుడిసె శీను, ఎం శ్రీనివాసులు సత్యసాయి, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



## శిథిల భవనాల్లో పశువైద్యం ఎలా

– నూతన భవనం మంజూరు చేయాలని రైతుల ఆవేదన





**కల్వకుర్తి,జులై 25 (ప్రజా జ్యోతి) :** శిథిలావస్థకు చేరిన పశువైద్యశాల భవనాల్లో పశువైద్యం అందించడం కష్టతరంగా మారింది. భవనాల పైకప్పులు పెచ్చులు ఊడిపోవడం, శిథిలాల మధ్య వైద్యం అందించడం వల్ల పశుసంవర్ధక సిబ్బంది, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రజల ప్రధాన వృత్తి పాడి. దీన్ని ఆధారం చేసుకుని వేలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. పశువుల సంఖ్యకు అనుగుణంగా ఆసుపత్రులు లేవు. ఉన్న భవనాలు శిథిలావస్థకు చేరడంతో పాటు సిబ్బంది కొరతతో వైద్యం అత్యంత దయనీయంగా మారింది. శిథిలావస్థలో ఉన్న చోట నూతన భవనాలు నిర్మించి.. సిబ్బంది సంఖ్యను పెంచితేనే జీవాలకు మెరుగైన వైద్యం అందనుంది. కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాల భవనం తేలికపాటి పాటీ వర్షాలకు కురుస్తుండడంతో మందులు, గడ్డి విత్తనాలు, దాణా నిల్వ చేయడానికి ఇబ్బందులు తప్పడం లేదు. ఎప్పుడు కూలి పడుతుందో అని సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. కురుస్తున్న వర్షాలకు పై కప్పు నుంచి వర్షపు నీరు రావడంతో భవనం కూలిపోయే స్థితికి చేరింది ప్రజా ప్రతినిధులు,అధికారులు వెంటనే స్పందించి వైద్యశాల భవనం కూలిపోక ముందే మరమ్మతులు చేపట్టాలని లేదంటే నూతన భవనాన్ని మంజూరు చేయాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

## రంగనాయక స్వామికి ప్రత్యేక పూజలు







**దేవరకద్ర జులై 25 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామంలో శ్రావణమాసం శుక్రవారం ప్రారంభంతో రంగనాయకస్వామి వారి జాతర వేడుకలు ప్రారంభమయ్యాయి. శ్రావణమాసం సందర్భంగా గ్రామంలో ఉన్న రచ్చ కట్ట దగ్గర స్వామి వారికి అర్చకులు రామాచారి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా గుట్టపైకి తీసుకొని వచ్చారు. అక్కడ ఉన్న ఉత్సాహ మూర్తి విగ్రహానికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు చేసి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. భక్తులు కూడా స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చక్కరి రామాంజనేయులు, మాజీ సర్పంచ్ రంగయ్య గౌడ్, సాగర్ భీమయ్య గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

**దేవరకద్ర జులై 25 ప్రజాజ్యోతి** ఇంటి పరిసరాలను ప్రజలు యజమానులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు కోరారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో డ్రై డే





కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ వర్కర్లు అంగన్వాడి ఉపాధ్యాయులు వాడ వాడ తిరుగుతూ ఇంటి ముందు ఉన్న మురికి నీళ్లను తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి యజమానులకు విజ్ఞప్తి చేస్తున్నారు. అపరిశుభ్రతగా ఉంటే అనేక వ్యాధులు వస్తాయని అందుకు ప్రజలు జాగ్రత్త తీసుకొని ఇంటిముందల పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ కోరారు. డ్రై డే కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది వారు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ఘనంగా పూజలు





**దేవరకద్ర జులై 25 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు హరి శంకర శర్మ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. తదుపరి మహిళలు ఆలయ ప్రాంగణంలో కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్స్‌లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్: ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు

– 15 వాహనాలు సీజ్



**గద్వాల జులై 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం గద్వాల పట్టణ కేంద్రంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ పరిధిలో రిజిస్ట్రేషన్ నంబర్ లేని, నంబర్ ప్లేట్ దాచి,కొన్ని నంబర్లు తొలగించిన వాహనాలను ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు ముమ్మర తనిఖీలు చేసారు.వాహనాల తనిఖీ చేయగా ఇందులో సరైన నెంబర్ ప్లేట్స్ లేని 15 వాహనాలను సీజ్ చేయడం జరిగింది అని ట్రాఫిక్ ఎస్సై తెలియజేసారు. నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలను, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి వాటికి సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన తర్వాత వాహనాలను విడిచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్దంగా, ఇష్టారీతిన వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలాన్ నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నంబర్ తో పాటు తప్పుడు నంబర్ లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆయా నంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు, డిజైన్లు, పదాలు, అక్ష రాలు గుర్తించలేనంతగా ఉంటున్నాయి. కొందరు కావాలనే వాటిని తొలగించడం, నంబర్ గుర్తించకుండా నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారు. ఇలాంటి వారు వాహన తనిఖీల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కావున గద్వాల పట్టణ పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించి తమ వాహనాల నెంబర్ ప్లేట్స్ నిబందనల ప్రకారం బిగించు కోవాలని, లేని పక్షం లో వాహనాలపై నంబర్ లేకుండా, నిబందనలకు విరుద్దంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసి వాహనం నడిపితే వాహనదారుడి పై ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా ఈ యొక్క తనిఖీలు నిరంతర నిర్వహించడం జరుగుతుందని కావున పట్టణ పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించాలని కోరారు.ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి,ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది రమేష్, సుధాకర్, శివకుమార్, యూగేందర్, కృష్ణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటర్ (ఏఐ) తరగతులు

– వనపర్తి జిల్లా గ్రామీణ విద్యలో కొత్త శకం – విద్యాశాఖపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవ

**వనపర్తి ప్రతినిధి, జులై 25 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడంతో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సైతం విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టిని పెడుతున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే అయా సబ్జెక్టులపై భయం వదిలేసి పట్టు సాధిస్తే ఇక జీవితంలో వెనుకంజ వేయరనే విషయాన్ని గ్రహించి ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే విద్యా సామర్థ్యాలు పెంచేందుకు సబ్జెక్టు పై అవగాహన పెంచి ఆధునిక పద్ధతుల్లో డిజిటల్ విద్యను బోధిస్తున్నారు. దీనికితోడు ప్రస్తుతం తెలంగాణాలోని ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య పెన్ (%ూజుచీ%) పర్మేనేంట్ ఎడ్యుకేషన్ నెంబర్ ను కేటాయించడం గమనార్హం. ముందుగా పాటశాలలో 3వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులలో ఎవరైతే విద్యలో వెనుకబడి ఉన్నారో అలాంటివారిని గుర్తించి వారికి కంప్యుటర్ ద్వారా ఆర్టిఫిషియల్ (%ూ×%) విద్యను అందిస్తున్నారు. ఇందులో భాషా సబ్జెక్టులతో పాటు లెక్కల సబ్జెక్టు బోధించడం జరుగుతుంది. కంప్యూటర్ ముందు కూర్చునే విద్యార్థి ఏ విద్యార్థికి ఆ విద్యార్థి తన పెన్ నెంబరుతో లాగిన్ అయి సబ్జెక్టు ఎంపిక చేసుకుంటే కంపూటర్ విద్యా బోధనా ప్రారంభిస్తుంది. ముందుగ కంప్యూటర్ ఒక ప్రశ్నను సందిస్తుంది అది విద్యార్థి పరిష్కరిస్తే ముందుకు వెళ్లి మరో ప్రశ్నను సందిస్తుంది. ఒకవేళ ప్రశ్నకు సమాధానం తప్పు చెప్పిన, లేదా విద్యార్థి చేయలేకపోయినా కంప్యూటర్ విద్యార్థికి అర్థమయ్యే విధంగా ఇంకా చిన్న ప్రశ్న సందిస్తుంది విద్యార్థికి సులువుగా అర్థమయ్యే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. విద్యార్థి ఎంతవరకు నేర్చుకున్నాడో ఆటోమేటిక్ గా తదుపరి క్లాస్ కు నిక్షిప్తం చేసుకుంటుంది. తదుపరి క్లాస్ లో అక్కడి నుండి ప్రారంభిస్తుంది. దీనిద్వారా విద్యార్థికి సులువుగా అర్థం కావడమే కాకుండా విద్య పట్ల కంప్యూటర్ పరిజ్ఞానం పట్ల మంచి పట్టు సాధిస్తారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చొరవతో వనపర్తి జిల్లాలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు ఒకే చోట ఉన్న 23 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక మౌలిక సదుపాయాలతో కంప్యూటర్ ఆధారిత తరగతులను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని మూడో తరగతి నుంచి 5 తరగతి వరకు చదువుతున్న 471 మంది విద్యార్థులు ఆర్టిఫిషియల్ విద్యను రోజుకు 30 నిమిషాల పాటు



ప్రత్యేక తరగతి ద్వారా నేర్చుకుంటున్నారు. దీని వల్ల విద్యార్థులు తక్కువ సమయంలోనే పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకోగలుగుతున్నారు. వారు క్లాస్‌రూమ్ లో మనోధైర్యంతో పాల్గొంటున్నారు. ముఖ్యంగా తనపట్ల తనకు నమ్మకాన్ని పెంపొందించుకొని చదువు పట్ల భయాన్ని దూరం చేసుకుంటున్నారు. ఈ వినూత్న కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వానికి విద్యా రంగంపై ఉన్న నిబద్ధతకు, ప్రత్యేక దృష్టికి ఉదాహరణగా నిలుస్తోంది. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాల అమలులో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్



సురభి విశేష పాత్ర పోషిస్తున్నారు. విద్యారంగానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రాథమిక పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయులకు కంప్యూటర్ శిక్షణ అందించి విద్యార్థులకు ప్రతిరోజూ ఎ.ఐ. విద్యా బోధన జరిగే విధంగా క్రమం తప్పకుండ పర్యవేక్షణ చేస్తున్నారు. జిల్లా విద్యాధికారి, మండల విద్యా అధికారులు సమన్వయంతో ఈ కార్య క్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 23 ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేయడమే కాకుండా ఇంటర్నెట్, విద్యార్థులకు హెడ్ సెట్ ఇతర మౌలిక సదుపాయాల్ని అందజేసి ప్రోత్సహిస్తున్నారు. తల్లిదండ్రుల స్పందన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల ప్రగతిని గమనించిన తల్లిదండ్రులు ఈ కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముందుగా చదవడంలో వెనుకబడిన తమ పిల్లలు ఇప్పుడు పాఠశాలలో ఆసక్తితో పాల్గొంటున్నారని చెబుతున్నారు. కంప్యూటర్ విద్య నేర్పిస్తుండటంతో గ్రామంలో ఇప్పటిదాక తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్న వారు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలకు పంపేందుకు ఆసక్తి చూపుతున్నారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు





**వెంకటాపురం జులై 25 (ప్రజాజ్యోతి) :** జులై 28 నుండి ఆగస్టు 3 వరకు మావోయిస్టులు తలపెట్టిన వారోత్సవాల నేపధ్యంలో మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో బోదాపురం గ్రామంలోని తిప్పాపురం క్రాస్ రోడ్డు వద్ద ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు.ఇరువైపుల వచ్చి పోయే వాహనాలను నిలిపి సరైన పత్రాలు ఉన్నాయా, లేవా అని క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ తనిఖీ చేశారు.టు వీలర్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ఈ సందర్భంగా వచ్చిపోయే ప్రయాణికులతో ఎస్సై మాట్లాడుతూ..గ్రామాల్లో ఎవరైనా అనుమానిత,అపరిచిత వ్యక్తులు సంచరించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రభుత్వ వ్యతిరేకులైన మావోయిస్టులకు ఎవరు సహకరించవద్దని తెలిపారు.ఈ వాహన తనిఖీల్లో ప్రొబేషనరీ ఎస్సైలు సాయి కృష్ణ,తిరుపతిరెడ్డి,సివిల్,ఆలుబాక సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

– జిల్లా ఇంఛార్జ్ వ్యవసాయాధికారి అజ్మీరా శ్రీనివాసరావు



**గార్ల, జులై 25 (ప్రజాజ్యోతి) :** గార్ల మండల పరిధి లో ఉన్న పలు ఎరువుల దుకాణాలను జిల్లా ఇన్చార్జ్ వ్యవసాయ అధికారి అజ్మీరా శ్రీనివాస రావు తనిఖీలు చేశారు. ఎరువులు అధిక ధరలకు అమ్మినా కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకోటామని ఎంతటి వారైనా ఉపేక్షించబోమని జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి అజ్మీరా శ్రీనివాస్ రావు ఎరువుల డీలర్లను హెచ్చరించారు. గార్ల మండలంలోని పుల్లూరు పలు విత్తన, ఎరువుల దుకాణాలను గార్ల మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు తో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ పాస్ మిషన్‌లోని స్టాక్, గ్రౌండ్ స్టాక్‌ను చూడడం జరిగింది. రిజిస్టర్ బిల్ బుక్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు ఎంఆర్‌పీ ధరల కంటే ఎక్కువ ధరలకు ఎరువులను, విత్తనాలను అమ్ముకూడదన్నారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసేటపుడు ఆధార్ తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా ఎరువులను సాఫీగా పంపిణీ చేయాలని డీలర్ల ను కోరారు. ఎరువులు జిల్లాలో సరిపడా అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మోతాదు కు మించి రసాయన ఎరువులు వాడవద్దని రైతులకు సూచించారు. ఎరువులు అమ్మకంలో అక్రమాలకు పాల్పడితే సంబంధించిన ఎరువుల లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

## నల్లబెల్లి దేవేందర్ రావు కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి



**గణపురం ప్రజాజ్యోతి జులై 25 :** గణపురం మండలం బుద్ధారం గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన నల్లబెల్లి దేవేందర్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన భూపాలపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి వారి వెంట పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఊర నవీన్ రావు తదితరులున్నారు.

## రాష్ట్ర మున్నూరుకాపు సంఘము కార్యనిర్వాహక కార్యదర్శిగా జంగిలి శ్రీనివాసరావు



**గణపురం ప్రజాజ్యోతి జులై 25 :** గణపురం మండల కేంద్రానికి చెందిన జంగిలి శ్రీనివాసరావును రాష్ట్ర మున్నూరుకాపు సంఘము కార్య నిర్వాహ కార్యదర్శిగా రాష్ట్ర మున్నూరుకాపు సంఘము గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర(రాజసభ సభ్యులు) రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తమ్ రావు నియామక పత్రం శ్రీనివాసరావు కు అందించారు పురుషోత్తమ్ రావు మాట్లాడుతూ సంఘానికి ఎంతో సమయం వెచ్చించి పాటుపడే వ్యక్తి శ్రీనివాసరావు అని అన్నారు అందరు కులం కోసం కొంత సమయాన్ని కేటాయించాలని కోరారు ఇట్టి కార్యక్రమం లో మాజీ విప్ వినయభాస్కర్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డుకు ఎంపికైన రామకృష్ణగౌడ్

– అభినందిస్తున్న మండల ప్రజలు



**బీకుమట్ల జులై 25 ప్రజాజ్యోతి :** మండలంలోని బూర్గుపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ళ రామకృష్ణగౌడ్ రాష్ట్రీయ సేవ పురస్కార్ జాతీయ అవార్డు 2025కు ఎంపికైనట్లు ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్కూల్ అకాడమీ ఫౌండర్,చైర్మన్ అకుల రమేష్ తెలిపారు. రామకృష్ణగౌడ్ అన్ని కులాలను ఏకం చేయడంతోపాటు, ఆయన చేసిన వివిధ సామాజిక కార్యక్రమాలను గుర్తించడంతో పాటు, నాడుతెలంగాణ ఉద్యమంలో చురుగ్గ పాల్గొని రాష్ట్ర సాధనలో తనదైన ప్రతిభ కనపర్చడం, నేడు బీఆర్ఎస్ కార్మిక శాఖలపున కార్మికులను ఏకతాటిపైకి తేవడంతో వారిని చైతన్యం పరచడంతో పాటు, వారి హక్కుల కోసం పోరాడడం గుర్తించి ఉత్తమ జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఆగస్టు 30 న హైదరాబాద్ లో జరిగే జాతీయ సమావేశంలో రామకృష్ణకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.మారుమూల గ్రామమైన బూర్గుపల్లి గ్రామం నుండి జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక కావడం పట్ల మండల ప్రజలు రామకృష్ణగౌడ్‌కి శుభాకాంక్షలు తెలిపి అభినందిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**వెంకటాపురం,జులై 25 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఏసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు మాట్లాడుతూ..పార్టీలో గత 30 సంవత్సరాల విజయాలను,అపజయాలను,ఒడిదుడుకులను కార్యకర్తలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రం లాంటిదని,పదవులు వస్తుంటాయి పోతుంటాయి కానీ పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లకే ఇక్కడ అధిక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మండల నాయకులు, కార్యకర్తలు ప్రతి గ్రామంలోని గడప గడపకు వెళ్లి వివరించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా,గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకొని వాటిని మండల కమిటీ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దని, అర్హత ఉన్న ప్రతి కార్యకర్తకు ఇల్లు మంజూరు అవుతుందని తెలిపారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో అధికారుల అవగాహన లోపం వల్ల ఇబ్బందులు తలెత్తాయని అన్నారు. రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి జడ్పిటిసితో పాటు ఎంపీటీసీలను, మండలంలోని 18 మంది సర్పంచులను, గెలిపించుకోవాలని అన్నారు.అనంతరం మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ.. ఈమధ్య మండల కాంగ్రెస్ పార్టీలో కలహాలు ఉన్నాయని అక్కడక్కడ ఊహగానాలు వినిపించాయని,మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు మేమంతా ఒకే కుటుంబంగా కలిసి మెలిసి ఉన్నామని మాలో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ,మాజీ ఎంపీటీసీలు గార్లపాటి రవి,కొండపర్తి సీతాదేవి,నాయకులు కళాధర్ రావు,శ్రీరాముల రమేష్,సొసైటీ సభ్యులు పల్నాటి ప్రకాష్ రావు,సీనియర్ నాయకులు మద్దుకూరి ప్రసాద్,పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

**బిజెపి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన నాయకులు**



**వెంకటాపురం జులై 24 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో శుక్రవారం బిజెపి మండల అధ్యక్షులు రామెల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజ ధర్మ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, వాజేడు మండల బాధితులు దంతలూరి రామచంద్రరాజు హాజర య్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. మండలంలో ఉన్న బిజెపి కార్యకర్తలు జడ్పిటిసి,ఎంపీటీసీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ప్రతి గ్రామంలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ అమలు చేస్తున్న పథకాల గురించి కార్యకర్తలకు వివరించడం జరిగింది.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు అందరూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కోరారు.అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వెంకటాపురం యువ నాయకులు ముదుంబా లోకేష్ పార్టీలో చేరడం జరిగినది.లోకేష్ కి కండువా కప్పి కుంజాధర్మ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బుల్లె సునీల్,మాజీ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఉప్పల కృష్ణమూర్తి,మండల ప్రధాన కార్యదర్శి నోముల శ్రీ కిషన్,మండల ఉపాధ్యక్షులు తోట సతీష్, మట్టి రమేష్, మండల సీనియర్ నాయకులు సంక హేమ సుందర్,జల్లిగంపల లక్ష్మీపతి, తుమ్మ సర్వేష్, కోకిల శ్రీను, నాయకులు కుంజ నరేందర్, రామెల్ల రాజ్ కుమార్, బూత్ అధ్యక్షులు రవీందర్, లక్ష్మణ్, మహేష్ రాజేష్, నవీన్, బొల్లె నాగేశ్వరరావు, ఆలేం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

– భారీగా తరలివచ్చిన భక్తులు
– స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ



**గణపురం ప్రజాజ్యోతి జులై 25 :** శ్రావణ మాస మొదటి శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు భవానీ మాతకు చీరే సారే, ఓడి బియ్యం సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం తొలి శుక్రవారం కావడంతో పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజలు నిర్వహించారు.

# భూపాలపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేద్దాం

గణపురం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి



**గణపురం ప్రజాజ్యోతి జులై 25 :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 27న (ఆదివారం) జిల్లా పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి నేతృత్వంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరుగుతుందని, ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామరావు హాజరవుతారని ఈ సమా వేశానికి మండల పరిధిలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గణపురం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి తెలిపారు.

## పాట పోస్టర్ ఆవిష్కరణ



**చిట్యాల(ప్రజాజ్యోతి) జూలై 25 :** మండల కేంద్రంలో కవి గాయకులు దాసరపు నరేష్ రాసిన మట్టి పాట వీడియో పోస్టర్ ఆవిష్కరణ పోస్టర్ ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆవిష్కరణ చేశారు. గ్రామీణ ప్రాంతంలో పుట్టి ఎన్నో సామాజిక గీతాలను రాసి సమాజంలో ఎన్నో మార్పులను తీసుకొచ్చి పేదరికం, కులనిర్మూలన రాజకీయం అనేక రకాల పాటలను రాసి అంచలంచెలుగా ఎదుగుతున్న దాసారపు నరేష్ మున్ముందు ఇంకెన్నో విజయాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. నేటి సమాజం సాంస్కృతిక కళారూపాల వలన మార్పు చెంది పురోగతిని సాధిస్తుందని అన్నారు. తెలంగాణ కలలకు పుట్టినిల్లు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల యూత్ అధ్యక్షులు అలకొండ కుమార్ ఏవైఎస్ రాష్ట్ర కార్యదర్శి మండల ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ, పుల్ల మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, మండల యూత్ నాయకులు అందుగుల రాజు, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కట్కూరి మొగిలి, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు జన్నె యుగంధర్, నాయకులు శనిగరం మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పింఛన్ పెంచే వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని వదలం

వికలాంగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 25 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వికలాంగుల సన్నాహ సదస్సు వికలాం గుల జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వికలాంగుల వితంతుల వృద్ధుల పింఛన్లను పెంచుతామని ఇచ్చిన మాట తప్పి 20 నెల గడుస్తున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీసం వికలాంగుల పింఛన్లు పెంచక పోవడం చాలా దురదృష్టకరమని అదే కాకుండా ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకపోవడం అంటే రెండు పార్టీలు వికలాంగులపై చిన్న చూపే ఉన్నాయని ఈ తరుణంలో వికలాంగుల కోసం ఎమ్మార్పీఎస్ పోరాడుతూనే ఉంటుందని ఆగస్టు మొదటి వారం లోపే వికలాంగులకు 6000 వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు 4000 పింఛన్ ఇవ్వాలని లేని పక్షంలో ఆగస్టు 13వ తేదీన వికలాంగులతో భారీ బహిరంగ సభ పెట్టి నిన్ను గద్దె దింపుతామని మందకృష్ణ మాదిగ హెచ్చరించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటావా రాజీ నామా చేసి పక్కకు పోతావా అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమానికి వికలాంగుల మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య, వికలాం గులు వృద్ధులు వితంతువులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోడెల రాజయ్యకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**చిట్యాల (ప్రజాజ్యోతి) జులై 25 :** మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కోడేల రాజయ్య ఇటీవల అనారోగ్యం తో మృతిచెందగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమ ణారెడ్డి పరామర్శించిచిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీం దర్ నాయకులు పిట్ట సురేష్ బాబు, తౌటం నవీన్, బుర్ర శ్రీధర్,, పెరుమాళ్ళ రవీందర్ తాటి పెల్లి శ్రీనివాస్, గూడెపు రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో రహదారి భద్రతకు ముప్పుగా ట్రాక్టర్ల కేజ్ వీల్స్ - రోడ్లు దెబ్బతినే ప్రమాదం!




**నెక్కొండ జూలై 25 (ప్రజాజ్యోతి) :** వర్షాకాలం ప్రారంభమై నాట్లు వేసే సమయం కావడంతో పొలాల నుంచి రహదారులపైకి ట్రాక్టర్ల రాకపోకలు పెరిగాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులకు ఉపయోగించే ట్రాక్టర్లు కేజ్ వీల్స్‌తో రహదారుల పైకి రావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ కేజ్ వీల్స్ మట్టిని రోడ్డుపైకి తీసుకురావడం వల్ల వర్షానికి ఆ మట్టి జారి, ద్విచక్ర వాహనదారులకు తీవ్ర ప్రమాదకరంగా మారుతోంది.

అంతేకాకుండా, ఈ కేజ్ వీల్స్ రోడ్లపై రాపిడికి గురికావడం వల్ల రోడ్లు దెబ్బతినే అవకాశం కూడా ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లపై మట్టి పేరుకుపోయి జారే స్వభావం పెరిగింది. రాత్రి సమయాల్లో ఈ మట్టిని గుర్తించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో, కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లు రోడ్లపైకి రావద్దని అధికారులు ఖరాకండిగా చెబుతున్నారు. రైతులు తమ ట్రాక్టర్లను రోడ్లపైకి తీసుకొచ్చేటప్పుడు కేజ్ వీల్స్‌కు బదులుగా సాధారణ టైర్లను ఉపయో గించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నారు. రహదారులపై భద్రతను పెంపొందించడానికి, అపరిశుభ్రతను నివారించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలి. ట్రాక్టర్ యజమానులు మరియు డ్రైవర్లు ఈ నిబంధనలను పాటించడం ద్వారా రహదారి ప్రమాదా లను గణనీయంగా తగ్గించవచ్చు. అందరి సహకారంతోనే సురక్షిత మైన ప్రయాణాన్ని సాధించగలం. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, రోడ్లపై మట్టిని గమనిస్తే జాగ్రత్తగా ప్రయాణించాలని కోరుతున్నారు.

## డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు దోస్త్ ప్రత్యేక విడత ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రారంభం

– ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.రాజు





**గార్ల, జూలై 25(ప్రజాజ్యోతి) :** మహ బూబాబాద్ జిల్లా గార్ల మండలంలో గల డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కొరకు ఉద్దేశిం చిన దోస్త్ ప్రత్యేక విడత ప్రవేశాల కౌన్సెలింగ్ శుక్రవారం నుంచి ప్రారంభమైంది. రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఈనెల 31 వరకు కొనసాగుతుందని గార్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.రాజు పత్రిక ప్రకటనలో తెలి పారు. గార్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.రాజు మాట్లాడుతూ డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన దోస్త్ ప్రత్యేక విడత ప్రవేశాల కౌన్సెలింగ్ శుక్రవారం నుంచి ప్రారంభమైందని రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఈనెల 31 వరకు కొనసాగుతుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. దివ్యాంగులు, ఎన్‌సీసీ, క్రీడల విభాగం దరఖా స్తుదారులకు సంబంధించి ప్రత్యేక విభాగం విద్యార్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఈ నెల 31న ఉంటుందని, ఆగస్టు 3న జాబితా విడుదల చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని సీటు సాధించని విద్యార్థులు శుక్రవారం నుంచి జరగనున్న ప్రత్యేక కౌన్సెలింగ్‌లో పాల్గొనవచ్చని, ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేయనివారు రూ.400 చెల్లించి చేసుకోవచ్చన్నారు. కౌన్సెలింగ్‌లో పాల్గొనే విద్యార్థులు సీటు ఖరారు కోసం ఎక్కువ ఆప్షన్లు ఇవ్వాలని ప్రిన్సిపాల్ రాజు కోరారు. అలాగే అన్ని ప్రైవేటు, సెల్ఫ్ ఫైనాన్స్ కాలేజీల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఆగస్టు 11, 12న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని, ఇందులో నాన్ లోకల్ విద్యార్థులందరికీ అవకాశం ఇస్తామన్నారు.

## మూర్ఛతో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

– పొలంలో దమ్ము చేస్తుండగా ఘటన





**మంగపేట జులై 25, ప్రజాజ్యోతి :** పొలంలో నాటు కోసం దమ్ము చేస్తుండగా వర్షానికి తడిసిన ట్రాక్టర్ డ్రైవర్ ధీగొండ శేషు(27)కు మూర్ఛ రావడంతో పొలంలోనే అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలోని ములుగు జిల్లాలోని బుచ్చంపేటలో చోటు చేసుకుంది. మంగపేట ఎస్ఐ టివిఆర్ సూరి తెలిపిన వివరాల ప్రకారం బుచ్చంపేట గ్రామానికి చెందిన రాచకొండ మల్లయ్య పొలంలో వరి నాటు వేసేందుకు దమ్ము దుక్కికి వెళ్లిన తరుణంలో మూర్ఛ వచ్చి అదే ట్రాక్టర్ నుండి క్రింద పడడంతో మృతుడి తల మీద దమ్ము చక్రాలు ఉండడంతో ఊపిరి ఆడక మృత్తి చెందాడు. మృతుడి అన్న ధీకొండ నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జులై 27న ఆదివాసి సంఘాల విస్తృతస్థాయి సమావేశం



**వెంకటాపురం జులై 25 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 9ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని ఫారెస్ట్ గెస్ట్ హౌస్ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..జులై 27 ఆదివారం ప్రభుత్వ అతిథి గృహం నందు ఉదయం 11 గంటలకు ఆదివాసి సంఘాలు,ఆదివాసి మహిళా సంఘాలు,ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు,ఆదివాసి గ్రామ పెద్దలు,మండల పిసా మొబైలైజర్స్,పీసా కమిటీ సభ్యులందరూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9 న ఘనంగా నిర్వహించుటకు అజెండా అంశాలపైన విస్తృతంగా చర్చించుకొని ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా జరుపుటకు అన్ని ఆదివాసి సంఘాలు పాల్గొనవలసిందిగా కోరుచున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూనేం రామచంద్రరావు,చింత సోమరాజు,పర్షిక సతీష్,రేగ గణేష్,కనితి వెంకటకృష్ణ,తాటి లక్ష్మణరావు,సోర్లం పుల్లయ్య,కంతి వెంకటేశ్వర్లు,గంగయ్య,రేగ గంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి

### వామ్మో గ్రామాల్లో విష జ్వరాలు

చింతపల్లి జూలై 25 (ప్రజాజ్యోతి)

మండల వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు పట్టిపిడుస్తున్నాయి.వర్షాల కారణంగా దోమల ఉత్పత్తి పెరగడం, నీటి నిల్వలు చేరడం,పారిశుధ్యం అంతంతమాత్రంగా ఉండటమే వ్యాధుల వ్యాప్తికి కారణమైదీ.చింతపల్లి మండలంని అన్ని గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.వాతావరణ మార్పు కారణంగా కురుస్తున్న వర్షాలకు గ్రామ్లాలో డ్రైనేజి లేక ఎక్కడ చూసిన గుంతలలో నీరు నిలువ ఉండటంతో మురుగు, చెత్త పేరుకుపోవడంతో కీటక జనీత మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలకుండా ప్రభావిత గ్రామాల్లో విద్యశిబిరాలు ఏర్పాటు చేసి మందులు అందచెయాలనీ పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.ఇప్పటికే గ్రామల్లో జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామపంచాయతీలను అధికారులు గాలికి వదిలేయడంతో గ్రామాల్లో ఎక్కడ చూసిన మురికి గుంతలతో పాటు మురికి కాలువల్లో నీరు చేరడంతో దోమల బెడత ఎక్కువ కావడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.సీజనల్ వ్యాధుల గ్రామాల్లో ఎక్కువ కావడంతో ప్రైవేట్ ధవాఖానను అశ్రామిస్తూ ఒళ్ళను, డబ్బును గుళ్ల చేసుకుంటున్నారు.ఇప్పటికైనా జిల్లా వైద్య అధికారులు స్పందించి గ్రామాల్లో విద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## 102 సేవలను సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి, జులై 25, (ప్రజా జ్యోతి):

గర్భిణీలు, బాలింతలు 102 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సలీం, సూర్యాపేట జిల్లా మేనేజర్ శివరాం కోరారు. రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



తుంగతుర్తి మండలంలోని పరిసర గ్రామాల గర్భిణీలను బాలింతలను శుక్రవారం ప్రాథమిక ఆసుపత్రికి తరలించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతూ... ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి 102 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి ఉచితంగా ప్రసవాలతో పాటు వైద్య సేవలు పొందవచ్చు అని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో 102 సిబ్బంది, వెలుగు ఉపేందర్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలి

నడిగూడెం, జులై 25, ప్రజాజ్యోతి:

ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చే ఆసరా పెన్షన్లు వితంతు వృద్ధాప్య వికలాంగుల చేయూత గీత కార్మిక పెన్షన్ల కోసం గత మూడు నాలుగు సంవత్సరాల నుండి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకొని ఉన్నారు వాటిని వెంటనే మంజూరు చేయాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నడిగూడెం



ఎమ్మార్వో వి. సరిత గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. అనంతరం డివైఎఫ్ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ మాట్లాడుతూ తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వికలాంగుల పెన్షన్ 6000 వేల రూపాయలు మొత్తం చేయూత పెన్షన్లు 4000వేలు పెంచుతామని హామీ ఇచ్చి 19నెలలు గడిచిన పెన్షన్లు ఇంతవరకు మంజూరు చేయలేదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నుండి గత నాలుగు సంవత్సరాలు నుండి నూతన పెన్షన్లు మంజూరు చేయలేదు ఇప్పుడైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం వితంతు, వికలాంగులు, వృద్ధాప్య, గీత కార్మిక,ఒంటరి మహిళలు, బోదకాలు, కిడ్నీ బాధితులు తదితర పెన్షన్లు వెంటనే మంజూరు చేసి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. నిరుపేద లబ్ధిదారులు గత నాలుగు సంవత్సరాల నుండి గవర్నమెంట్ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఉన్నారు కాబట్టి ప్రభుత్వం వెంటనే నూతన పెన్షన్ మంజూరు చేయాలి లేని ప్రేక్షంలో డి ఎఫ్ ఐ అన్ని ప్రజాసంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు జమ్మి ఎల్లయ్య నాయకులు గోలి సతీష్, అంతయ్య, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన వాహనాలకు వేలం పాట

నాంపల్లి,జులై,25(ప్రజాజ్యోతి):

నల్లగొండ జిల్లా అసిస్టెంట్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరిండెంట్ ఆద్వర్యంలో జులై 29న ఎక్సైజ్ స్టేషన్ నాంపల్లి నందు ఎక్సైజ్ కేసులో పట్టుబడిన రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఫోర్ వీలర్ వాహనాలకు వేలం పాట నిర్వహించబడునని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ షరీఫ్ శుక్రవారం పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వేలం పాటలో 29న ఉదయం 10గంటలకు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని కోరారు.



## సేంద్రియ ఎరువుల వాడకం పెంచుకోవడంతో అధిక దిగుబడులు: మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం

నిడమనూరు, జూలై 25(ప్రజాజ్యోతి):

కృత్రిమ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి...సేంద్రియ ఏరువుల వాడకం







పెంచుకుంటే వ్యవసాయ దిగుబడులు గణనీయంగా పెరుగుతాయని మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం పేర్కొన్నారు .శుక్రవారం నిడమనూరు మండలకేంద్రంలోని నిడమనూరు రైతు వేదికలో మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో కిసాన్ సంగోష్టి కార్యక్రమంలో భాగంగా సేంద్రీయ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు రసాయనికి ఎరువులు వాడుకోవడం వల్ల ప్రతి ఏటా భూసారం తగ్గిపోతుందని తెలియజేశారు. దీంతో రాబోయే రెండు మూడు తరాల్లో వ్యవసాయానికి ఉపయోగపడే భూమి ఎక్కడా లేకుండా పోతుంది. అందువల్ల భూసారాన్ని పరిరక్షించుకోవాలంటే కృత్రిమ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఏరువుల వాడకం పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిడమనూరు పిఏసిఎస్ చైర్మన్ విరిగినేని అంజయ్య , మండల వ్యవసాయ అధికారి మునికృష్ణయ్య, మద్రాస్ ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మిర్యాలగూడ అడిషనల్ మేనేజర్ రామారావు, హెడ్ క్వార్టర్ ఏఈవోలు దండెంవిజయచంద్ర, క్రాంతి కుమార్, మహేష్, అనిల్ నాయక్, రైతులు శివమారయ్య, ఓబిలినేని రామకృష్ణ రావు, ఎడబాల వెంకటేశ్వర రావు, చర్క శ్రీను,చామల యాదగిరి రెడ్డి, సుధాకర్ రావు మోసాల శ్రీను, రవి , రైతులు,తదితరులు, పాల్గొన్నారు.

## భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జులై 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):

భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉ






ంచుకుని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం లోని మహిళ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటారు. విచక్షణా రహితంగా చెట్లను నరికి వేయడం, అడవుల నిర్మూలన, తదితర కారణాలవల్ల కాలుష్యం పెరిగిపోయి మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుందని ,ఇది భావి తరాలకు దుష్పరిణామాలనిస్తాయని అన్నారు. అందువల్ల భావి పౌరులైన విద్యార్థులు స్థలాలు ఉన్న ప్రతి చోట మొక్కలు నాటడమే కాకుండా, వాటికి క్రమం తప్పకుండా నీళ్లు పోస్తూ కాపాడాలన్నారు. మహిళలు బాగా చదువుకోవాలని పరిస్థితులకు తగ్గట్టుగా స్పందించాలని,మహిళ దృఢంగా ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుందని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఎలా స్పందించాలో ఆలోచించాలని, ఇందుకు చదువు ఒకటే మార్గం అని అన్నారు. నల్గొండ మహిళా డిగ్రీ కళాశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని,గత మార్చిలో డిజిటల్ తరగతులను ప్రారంభించడం జరిగిందని, బయోటెక్నాలజీ వంటి కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం జరుగుతున్నదని తెలిపారు.కనగల్ తిప్పర్తి లలో జూనియర్ కళాశాలలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాల స్థాయిలో మధ్యలో కళాశాల మాని వేసే వారినే కాకుండా ఇతరులు కూడా నేరుగా రామగిరి డిగ్రీ కళాశాలలో చేరవచ్చని వెల్లడించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలోని రైతులకు ఎరువులను అమ్మాలి

### డిండి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ విద్యార్థుల వసతిగృహానికై స్థలాన్ని చూడాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జులై 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):

ఎరువుల కొరత లేకుండా ఏరుల





దుకాణం దారులు జిల్లా రైతులకు మాత్రమే ఎరువులను అమ్మాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, గుండ్లపల్లి (డిండి) మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రాన్ని ఆకస్మిఖంగా తనిఖీ చేసి ఎరువుల స్టాక్ ను, ఎరువుల రిజిస్టర్, ఈ- పాస్ మిషన్ ను పరిశీలించారు. డిండి ప్రాంతంలో వరి నాట్లు ఎప్పుడు మొదలవుతాయని....? ఇప్పటివరకు ఎంత మేర ఎరువులు అమ్మారని... ? ప్రత్యేకించి శుక్రవారం నాటి అమ్మకాలు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక షాప్ లో ఉన్న స్టాకును, ఈ-పాస్ మిషన్ ద్వారా వచ్చిన రసీదును, ఏరుల వివరాలు పరిశీలించారు. డిండి ప్రాంతంలో వరి నాట్ల సమయంలో ఎక్కువ ఎరువుల అవసరమవుతాయని అంతేకాక వ్యవసాయ సాగు ముమ్మరం కానుందని అందువల్ల ఎరువుల దుకాణదారులు ముందుగా జిల్లా రైతులకే ఎరువులు అమ్మాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సెంటర్లో ఏర్పాటు చేసిన మిషనరీ తనిఖీ చేశారు. సీట్లు, అడ్మిషన్లు తదితర వివరాలను ప్రిన్సిపల్ రాధాకృష్ణ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అడ్మిషన్లకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, అవసరమైతే ఆయా పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ఐటిఐలో నిర్వహిస్తున్న బ్యాచ్ ల వివరాలను అని అడిగి తెలుసుకున్నారు. ఏ టి సి లో ప్రవేశం పొందే విద్యార్థులకు హాస్టల్ నిర్మాణానికి గాను బాలురు బాలికలకు వేరువేరుగా వసతి గృహాలు నిర్మించేందుకు 5 ఎకరాల స్థలాన్ని చూడాలని ఆమె రెవెన్యూ అధికారులను ఆదేశించారు. చుట్టుపక్కల ఉన్న భవనాలు,స్థలాల వివరాలు జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

హాస్టల్ కట్టించడం వల్ల విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు ఆస్కారం ఉందని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్ డివో రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ ఏ డి రెహన, ఏటీసీ ప్రిన్సిపల్ రాధాకృష్ణ, తదితరులు ఉన్నారు.

## ఇష్టంగా చదివి మంచి ఫలితాలు సాధించాలి: డిఇవో బిక్షపతి

వేములపల్లి జూలై 26 ప్రజా జ్యోతి :



ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని నల్గొండ డీఈవో బిక్షపతి ఆకాంక్షించారు. శుక్రవారం వేములపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ ను, కుక్కడం గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, హాస్టల్ ను అకస్మిక తనిఖీ చేశారు. వంట గదులను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు ఇష్టంగా చదివి మంచి ఫలితాలను సాధించాలని కోరారు. మధ్యాహ్న భోజన నాణ్యత పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సి అవసరం ఉంది

### లయన్స్ క్లబ్ అఫ్ చిట్యాల అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్

### లయన్స్ క్లబ్ అఫ్ చిట్యాల ఆధ్వర్యంలో వివిధ పాఠశాల ల విద్యార్థుల కి టై మరియు బెల్ట్ లు బహుకరణ

చిట్యాల జులై 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):

లయన్స్ క్లబ్ అఫ్ చిట్యాల ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా, చిట్యాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎలికట్ట, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎలికట్ట, ఎంపీపీఎస్ సుందరయ్య నగర్ ఎలికట్ట, ఎం పి పి ఎస్ బోయగుబ్బ, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పిట్టంపల్లి పాఠశాలల నందు శుక్రవారం విద్యార్థులందరికీ టై, బెల్టులను క్లబ్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు రవీందర్ గౌడ్ జనగాం





మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరూ యూనిటీగా ఉండడం కోసం లయన్స్ క్లబ్ ఈ సర్వీస్ యాక్టివిటీస్ చేపడుతుందని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సి అవసరం ఉందని తెలియజేశారు. భవిష్యత్తులో క్లబ్ ఆధ్వర్యంలో కొనసాగుతాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి నరసింహ గౌడ్ రేగులగడ్డ, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య గౌడ్ పొన్నం, జాయింట్ సెక్రటరీ కరుణాకర్ గౌడ్ పంతంగి, భాస్కర్ గౌడ్ గంగాపురం, చంద్రయ్య రేగులగడ్డ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాంభూపాల్, శ్రీధర్, స్లీవ ఉపాధ్యాయులు జయంతి మాల, సికిందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో ఈనెల 29న యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభ

### సిపిఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

### మహాసభ కరపత్రాల ఆవిష్కరణ చేసిన సిపిఐ నేతలు

సంస్థాన్ నారాయణపురం, జూలై 25, (ప్రజాజ్యోతి) :

ఈనెల 29న వలిగొండలో జరిగే సిపిఐ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా నాల్గవ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండల



కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జిల్లా మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. 1925 డిసెంబర్ 26న భారతదేశంలో సిపిఐ పార్టీ ఆవిర్భవించింది అన్నారు. పార్టీ ఆవిర్భవించి ఈ డిసెంబర్ 2025 నాటికి 100 ఏళ్లు పూర్తి చేసుకుంటుందని వివరించారు. ఈ సందర్భంగా జరిగే జిల్లా మహాసభకు ఎంతో ప్రత్యేకత ఉంటుందన్నారు. గత వందేళ్లుగా సిపిఐ పార్టీ నిరంతరం పేదల పక్షాన అనేక పోరాటాలను నిర్వహించిందని వివరించారు. దేశ స్వాతంత్రంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో సిపిఐ పార్టీ ఎనలేని కృషిచేసిందన్నారు. నాటి నుంచి నేటి వరకు పేద ప్రజల కోసమే నిరంతరం ఉద్యమాలు చేస్తూ వచ్చిందని వివరించారు. వందేళ్ల సందర్భంగా నిర్వహించే మహాసభలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తు పోరాటాలను నిర్మిస్తామని గాలయ్య వివరించారు. అందుకే ఈ మహాసభలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, నాయకులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, మాజీ ఎంపీటీసీ రుద్ర రాములు, వీరమల్ల యాదయ్య, సుర్వి నరసింహ, పల్లె మల్లారెడ్డి, పందుల యాదగిరి, భీమనపల్లి గాలయ్య, మొగుదాల సత్తయ్య, చిలువేరు అంజయ్య, గోల్లూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మునగాల జులై 25 ప్రజా జ్యోతి):

మునగాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో



డిప్యూటీ సీఈవో, మునగాల మండల ప్రత్యేక అధికారి శిరీష మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లతో సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శానిటైజేషన్, హెల్త్ ,గురించి జాగ్రత్తలు తీసుకోవాలని దోమలు రాకుండా స్ప్రే, వీధులలో బ్లీచింగ్ చేయించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కార్యదర్శులకు తెలియజేశారు. అదేవిధంగా వనమహోత్సవంలో భాగంగా గ్రామాలకు కేటాయించిన టార్గెట్లను పూర్తిచేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏపీవో శైలజ ,ఎంపీఓ నరేష్ ,అన్ని గ్రామాల కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### శ్రావణమాసం మొదటి శుక్రవారం
## పూజలు నిర్వహించిన ఇందల్వాయి విడిసి



**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్,** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఈరోజు ఇందల్వాయి వీడిసి తాజా మాజీ అధ్యక్షులు కలిసి రామాలయంలో పూజలు నిర్వహించారు అనంతరం మాజీ అధ్యక్షులు జితేందర్ మాట్లాడుతూ ఈ శ్రావణ మాసంలో శుక్రవారం రావడం చాలా సంతోషకరమని జితేందర్ అన్నారు ప్రతి ఒక్కరికి మేలు జరగాలని ఆ భగవంతుని కోరుకోవడం అయినది ఈ సంవత్సరం పంటలు బాగా పండాలని ఊరంతా పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని ఆ భగవంతుని కోరడమైనది కార్యక్రమంలో మధుసూదన్ ఉప్పుల్ వై రాజేందర్ హనుమంతు బుట్టి మాణిక్యం దూస సంతోష్ శ్రీపతి జితేందర్ నిజాముద్దీన్ దాసరి అంజయ్య తాడేపు శివకుమార్ ఎడపల్లి గంగాధర్ గోపిపంతులు తదితరులు పాల్గొన్నారు

## వేల్పూర్‌కు చెందిన హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ తరపున బాధిత కుటుంబానికి ఆర్థికసహాయం



**నిజామాబాదు జిల్లా ప్రజాజ్యోతి న్యూస్** వేల్పూర్ గ్రామానికి చెందిన టికాయి బాలేష్ కూతురు టికాయి ఆద్విక కిడ్నీ సమస్యతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రి లో అడ్మిట్ కావడం జరిగింది. పాప ఆరోగ్యం బాగుపడాలంటే పది లక్షల రూపాయలు అవసరం అని వైద్యులు సూచించరు నిరుపేద కుటుంబం కావడం వల్ల ఇప్పటికే ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేయడం వల్ల చేసేదేమీ లేక సహాయం చేసే వారికోసం సోషల్ మీడియాలో తన యొక్క ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను తెలుసుకున్న వేల్పూర్ కు చెందిన హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ తరపున బాధిత కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది అదేవిధంగా దాతలు ఎవరైనా ఉంటే ఈ యొక్క కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ద్వారా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

### కోనసముందర్ గ్రామంలో డ్వాక్రా
## మహిళా సంఘాలకు మొక్కల పంపిణీ కార్యక్రమం



**కమ్మర్ పల్లి జులై 25,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం కోన సముందర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్ గౌడ్, జైడీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు గ్రామ ప్రజలకు మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈకార్యక్రమంలోభాగంగా నవీన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జైడి శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కల పంపిణీ కార్యక్రమం అనేది పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించబడే ఒక కార్యక్రమం అని ఈకార్యక్రమంలో వివిధరకాల మొక్కలు డ్వాక్రా మహిళాసంఘాలకు ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం వలన పర్యావరణ పరిరక్షణ ఆరోగ్యకరమైన వాతావరణం గ్రామ సుందరీకరణ ఆక్సిజన్ సరఫరావంటి ఉపయోగాలు ఏర్పడతాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ మహేందర్, సీనియర్ నాయకులు జైడి శ్రీనివాస్, దర్శనం సందీప్, బట్టలసతీష్, డ్వాక్రా మహిళా సంఘాలు అధ్యక్షురాలు బట్టలమౌనిక, నడకడా మేఘన, సీఏ వర్ణం శ్రీనివాస్, ఉపాధిహామీఫీల్డ్ అసిస్టెంట్ జంగిటి గోపాల్ సీసీలు నయన, బాలమణి, దుంపల లత, సమత, కారోబార్ మోహన్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎరువుల గిడ్డంగిని ఆకస్మికంగా
## తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్: టి వినయ్ కృష్ణారెడ్డి





**ఎడపల్లి జూలై 25 (ప్రజాజ్యోతి)** జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల విషయంలో ఎవరు కూడా ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఎడపల్లి మండల కేంద్రంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలుకరించి, సరిపడా ఎరువులు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. జిల్లాలో ఇంకా 11 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి రెండు రోజులకు ఒకసారి ఎరువుల స్టాక్ జిల్లాకు వస్తోందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత తలెత్తకుండా పర్యవేక్షణ చేస్తున్నామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రైతులు కూడా తమకు పూర్తి స్థాయిలో ఎరువులు లభిస్తున్నాయని, ఎలాంటి కొరత లేదని సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, రైతులు వరికి ప్రత్యామ్నాయంగా అధిక లాభాలను అందించే ఆయిల్ పామ్ పంట సాగు వైపు దృష్టి సారించాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ పంట సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తోందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు

### వనమహోత్సవ కార్యక్రమంలో
## పాల్గొన్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**ఆర్మూర్, జులై 25(ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, మంథని గ్రామంలో అధికారులతో కలిసి వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ చెట్లు పెంచడం అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుల మీద ఈ చెట్లు నాటి వారికి అంకితం చేయాలి అని ప్రభుత్వం భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం అందించాలని ఉద్దేశంతో ఈ వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు గత ప్రభుత్వ హయంలో కేవలం ఫోటోల కోసం మాత్రమే చెట్లు నాటే వారు అని ఏటా 200 కోట్ల ఖర్చు పెట్టి రెండు లక్షల మొక్కలు కూడా నాటని అసమర్ధ ప్రభుత్వం గత ప్రభుత్వమని సెలబ్రిటీలతో ఫోటోలకు మాత్రమే చెట్లు నాటే వారని ఇకనైనా వ్యక్తులు ఈ ప్రకృతిని కాపాడే విధంగా వ్యవహరించాలని కోరరు.

### వేగంగా వెలుతున్న ఇసుక ట్రాక్టర్లు,
## అదుపుచేయాలన్న ప్రజలు



**కమ్మర్‌పల్లి జులై 25,ప్రజా జ్యోతి.** బట్టపూర్ వాగునుండి కమ్మర్ పల్లి కి తీసుక వస్తున్న ఇసుక ట్రాక్టర్లు రోడ్డు పైన వేగంగా రావడం తో ప్రజలు భయందోళనకు గురి అవుతున్నారు. ట్రాక్టర్లు ఇసుక లోడ్ తో వేగంగా రావడం వాళ్ళ ఎదురు గా వస్తున్న ద్విచక్ర వాహన దార్లు, కాలినాడకాన వెళ్లే ప్రజలు ఇబ్బంది లకు గురి అవుతున్నారు.రోడ్డు దాటాడానికి చిన్న పిల్లలు భయపడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరు తున్నారు.

### క్షత్రియ కాలేజ్ ఆఫ్
## ఇంజనీరింగ్‌లో కొత్త కోర్సులు (క్షెసిఈఏ)

**ఆర్మూర్ జులై 25( ప్రజాజ్యోతి)** క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ,నందు జేఎన్ టియు హెచ్ నుండి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటాసైన్స్) కొత్త కోర్సుకు ఈ విద్యా సంవత్సరం 2025-26 నుండి అనుమతి లభించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ అల్జాపూర్ దేవందర్, తెలిపారు.ఈ కొత్త కోర్సు ప్రస్తుతం జరుగుతున్న టీజీఈఏపీసిఈటి -2025 కౌన్సిలింగ్ లో అందుబాటులో ఉందని అన్నారు.ఇట్టి అవకాశాన్ని ఇంజనీరింగ్ లో చేరే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఇంటింటికీ తిరిగి పరిశుభ్రతపై అవగాహన





**రాజంపేట జూలై 25 (ప్రజా జ్యోతి)** డ్రై డే ఫ్రైడే సందర్భంగా రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. చుట్టుపక్కల వాతావరణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని, దోమల పెరుగుదలను నివారించాలన్న సందేశాన్ని ప్రజల్లోకి చేరవేశారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ సిబ్బందితో కలిసి బ్లీచింగ్ పౌడర్, శానిటైజర్ చల్లి శుభ్రత కార్యక్రమం చేపట్టారు. ప్రజల్లో పరిశుభ్రతపై సున్నితంగా అవగాహన కల్పిస్తూ, వ్యక్తిగత హైజీన్ పై దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిఓ బాలకిషన్, మండల స్పెషల్ ఆఫీసర్ అపర్ణ, ఎంపీడీఓ రఘురాం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ మహాలక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, ఆశావర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల ఏర్పాటు కోసం విద్యార్థుల ధర్నా

**రాజంపేట జూలై 25 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రానికి సమయానికి ఆర్టీసీ బస్సులు నడపాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం విద్యార్థులు ధర్నా చేపట్టారు. ఉదయం స్కూల్, కాలేజీ సమయాల్లో బస్సులు రాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గుండారం నుంచి వచ్చే బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉండటంతో విద్యార్థులు తరచూ ఆలస్యంగా విద్యాసంస్థలకు చేరుతున్నారని వాపోయారు. కామారెడ్డి నుంచి రాజంపేట వరకు లోకల్ బస్సులు నడపాలని, అలాగే మండల కేంద్రానికి ఉదయం రెండు ట్రిప్పులు, సాయంత్రం రెండు ట్రిప్పులు బస్సులు ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరారు. మహిళలు, ప్రైవేటు ఉద్యోగులు కూడా బస్సు సౌకర్యం లేక ప్రైవేట్ వాహనాలపై ఆధారపడుతున్నారని, ముఖ్యంగా కామారెడ్డి, ఇతర జిల్లా కేంద్రాలకు వెళ్లే మహిళలకు ఇది తీవ్రమైన సమస్యగా మారిందని వివరించారు. ఆర్టీసీ బస్సులు సమయానికి నడిపేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, మహిళలు డిమాండ్ చేస్తున్నారు. ధర్నా సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులతో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు. విద్యార్థులు, మహిళలకు సౌకర్యంగా ఉండే విధంగా బస్సు సేవలు అందించేందుకు కామారెడ్డి ఆర్టీసీ డిపో అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## జిల్లాలో ఉద్యాన శాఖ ద్వారా కూరగాయల రైతులకు ఊతం



**కామారెడ్డి ప్రతినిధి జూలై 25. (ప్రజాజ్యోతి)** కూరగాయల ధరలు ఆకాశాన్ని ఆకాశానంటూ ఉండడంతో వినియోగదారుల ఆర్థిక అంచనాలు తారుమారవుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో కూరగాయల సాగును ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే వానాకాలం యాసంగి రెండు సీజన్లలో కలిపి ఏడాదికి 550 ఎకరాల్లో నారును ఉచితంగా అందించాలని అధికారులు నిర్ణయించారు.జిల్లాలో ప్రస్తుత సీజన్లో 300 ఎకరాల్లో కూరగాయలను పండిస్తున్నారు. ఈ సాగును విస్తరించేందుకు మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్ (ఎంఐడిహెచ్)పథకం కింద 2025- 2026 సంవత్సరానికి గాను హైబ్రిడ్ కూరగాయలనారు ఉచితంగా ఇవ్వనున్నారు. జిల్లాలో మిర్చి టమాట వంకాయ సాగు చేసేందుకు ముందుకు వచ్చే రైతులకు రాయితీపై నారు అందించనున్నారు.టమాట వంకాయ ఎకరానికి 8000 మొక్కలు అవసరం కాక మిర్చి వాటికి 6500 మొక్కలు రాయితీ రూపం లో అందిస్తూ ఉన్నారు. జీడిమెట్ల సెంటర్ ఆఫ్ ఎక్సలెంట్ నర్సరీలో పెంచుతునారు.నెలరోజుల తర్వాత రైతులు తామే స్వయంగా జీడిమెట్ల వెళ్లి నారు ను తీసుకోవాలి.

రైతులు నారు తెచ్చుకొని పొలం లో నాటుకున్న తర్వాత ఉద్యాన అధికారి తనిఖీ చేయడం జరుగుతుంది.

**నెల ముందే దరఖాస్తు చేసుకోవాలి.!**

ఉచిత నారు రాయితీ పై రైతులకు అవగాహన కల్పిస్తున తరుణం లో ఇపట్టి వరకు 31 ఎకరాలకు ఇండెంట్ పెట్టడం జరిగింది. సాగు చేసే నెల రోజుల ముందే దరఖాస్తు చేసుకోవాలి మొత్తంగా ఈ సీజన్లో 200 ఎకరాలకు సరఫరా చేయాలని నిర్ణయించగా ఇప్పటివరకు 31 ఎకరాలకు సంబంధించి 17 మంది రైతులే అర్జీ పెట్టారు. కావున రైతులు ఇట్టి అవకాశము సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ఉల్లి పంటకు సైతం జిల్లాలో రాయితీ న ఇవ్వడం జరుగుతుంది.ఎకరానికి 8000 చొప్పున ఉల్లి వేసిన రైతులకు ఇవ్వడం జరుగుతుంది కాబట్టి వానకాలం లో వేసిన రైతులు, యాసంగి లో వేసుకునే రైతులు కూడా ముందుగా మీ ఉద్యాన అధికారి దగ్గర పేర్లు నమోదు చేసుకోవాలి.

**కూరగాయల పందిరికి కూడా రాయితీ.!**

జిల్లా లో తీగ జాతి కూరగాయలు సాగు చేసే రైతులకు కూడా ఉద్యాన శాఖ ద్వారా పందిరి కి రాయితీ ఉంది. ఒక్క యూనిట్ ఆరెకరం కాగా 50,000 వరకు రాయితీ ఇవ్వడం జరుగుతుంది. జిల్లా కు 50 యూనిట్ టార్గెట్ ఇవ్వగా ఇపట్టి వరకు 10 యూనిట్లు కు రైతులు దరఖాస్తు చేసుకున్నారు.

**మల్చింగ్ సాగు కు కూడా రాయితీ..**

ఎకరానికి 8000 చొప్పున ఒక రైతుకి గరిష్టంగా రెండు ఎకరాల వరకు రాయితీ అందించడం జరుగుతుంది. మల్చింగ్ వేసిన రైతుల పొలం ను ఉద్యాన అధికారి తనికి చేసినపుడు ఆధార్ కార్డు పట్టపాస్ బుక్ బ్యాంకు అకౌంట్‌తో పాటు మల్చింగ్ కొన్న జీఎస్టీ బిల్లును ఇవ్వాలి. 300 ఎకరాలు టార్గెట్ ఇవ్వగా ఇపట్టి వరకు 120 ఎకరాలు రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా కల్పిస్తున రైతులను సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి జ్యోతిలి కోరారు. కూరగాయలు ఉల్లినారును,మల్చింగ్ ,పందిరి సాగు పైన రాయితీ లను అందించనుంది ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి రైతులు ముందు దరఖాస్తు చేసుకోవాలి పూర్తి వివరాలకు 8977714030, 8977714029 నెంబర్లలో సంప్రదించాలి.

## ఎల్లాపూర్ తండాలో ఉచిత వైద్య శిబిరం



**రాజంపేట జూలై 25 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలోని ఎల్లాపూర్ తండా గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు క్యాంప్ ఆఫీసర్ వినయ్ తెలిపారు. శుక్రవారం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితిని గమనించి, ప్రధానంగా దోమల వల్ల కలిగే వ్యాధులపై అవగాహన కల్పించారు. అవసరమైన చోట్ల దోమల నివారణ కోసం మందులు పిచికారీ చేశారు. పలు వ్యాధులకు గురైన గ్రామస్తులకు రక్తపరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామ సెక్రటరీ గౌరీ పాల్గొన్నారు. గ్రామస్థులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్గొండలో రేషన్ కార్డులు అందజేసిన ఎంపీడీవో

**రాజంపేట జూలై 25 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని ఆర్గొండ గ్రామంలో శుక్రవారం నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎంపీడీవో బాల్ కిషన్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అర్హులుగా గుర్తింపు పొందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులను స్వయంగా అందజేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో పారదర్శకతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### లంబడా హక్కుల పోరాట సమితి
## సదస్సుకు మంత్రి సీతక్కకు ఆహ్వానం

**గాంధారి జులై 26(ప్రజాజ్యోతి)** ఈ నెల 27వ తేదీ ఆదివారం నాడు గాంధారి మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్‌లో జరగనున్న లంబడా హక్కుల పోరాట సమితి సదస్సు కు హాజరు కావాలని మంత్రి సీతక్కను జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ నాయక్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ సింగ్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.



## నల్లజెరు జ్యోతికి న్యాయం చేయాలి: దళిత సంఘాల డిమాండ్

- కులం తక్కువ అని చులకన!
- మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తాం
- న్యాయం జరగకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి!



**బాన్సువాడ ఆర్ సి బాన్సువాడ జులై 25 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ గ్రామానికి చెందిన నల్లజెరు జ్యోతి మైనర్ అమ్మాయిని నర్ర సాయిలు అదే గ్రామానికి చెందిన బి సి కులానికి చెందిన వ్యక్తి ప్రేమ పేరుతో పెళ్లి చేసుకొని ఒక్క బాబుని కని ఇప్పుడు వాళ్ళను రోడ్డుపై పడేసాడు... న్యాయానికి వెళితే.. నాతో నిన్ను పోషించడం కాదు అని నెట్టివేయడం సరైన విధానం కాదనీ .. జ్యోతికి న్యాయం జరిగేంతవరకు ఊరుకునేది లేదని దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆర్ %ఌ% బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు సంఘం బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు మల్లూరి సాయిలు మాట్లాడుతూ జ్యోతి కి న్యాయం జరిగేంత వరకు మా దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు కూడా చేయడానికి వెనుకాడబొమని హెచ్చరించారు నర్ర సాయిలు తక్షణమే అమ్మాయికి న్యాయం చేయాలని లేని పక్షంలో ఎంత వరకైనా మా పోరాటాలు ఆపబొమని ఈ సందర్భంగా నర్ర సాయిలు ను హెచ్చరించర్ . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రుశేగాం భూమన్న, %వీ్రూ% జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కిష్టాపురం సురేష్, అంబేద్కర్ సంఘం బాన్సువాడ పట్టణ అధ్యక్షులు నక్క విజయ్, మాల సంఘం అధ్యక్షులు గున్న సాయిలు, మరియు జ్యోతి కుటుంబ సభ్యులు శివ కుమార్, బాలయ్య, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలో జిల్లాలో
# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు బేష్

- తప్పనిసరిగా ప్రతీ ఇంట్లో ఫీవర్ సర్వే నిర్వహించాలి
- సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి
- అన్ని వేళల్లో వైద్యాధికారులు వైద్య సిబ్బంది
- ప్రజలకు అందుబాటులో సరిపడా మందుల నిల్వలు ఉండాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**కొల్చారం (ప్రజాజ్యోతి)** కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖి చేశారు. వైద్య సేవలో జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు బాగుందని జిల్లా కలెక్టర్ కితాబిచ్చారు. శుక్రవారం కొల్చారం మండలకేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవ గురించి. వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ఆస్పత్రిలోని రికార్డులు, రిజిస్టర్లు, గదులు, వార్డులను పరిశీలించారు. వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయో రోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉంటూ సరైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ఎంపీహెచ్ఈఓ మదన్ మోహన్, శ్రీనివాస్ గౌడ్ సంబంధిత వైద్యాధికారులు తదితరులు ఉన్నారు.

## పొగాకు దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ





**చిన్నశంకరంపేట(ప్రజా జ్యోతి)** చిన్నశంకరంపేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీర్జాపల్లి విద్యార్థిని విద్యార్థులచే అంతర్జాతీయ పొగాకు దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. పొగాకు వ్యతిరేక నినాదాలతో మిర్జాపల్లి గ్రామ వీధుల్లో నిర్వహించడం జరిగింది. పొగాకు ద్వారా బీడీలు సిగరెట్లు తయారవుతాయని, బీడీలు సిగరెట్లు తాగితే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని పొగాకును వాడదాదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి ఎం పుష్పవేని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ ఎస్ మీర్జాపల్లి ప్రధానోపాధ్యాయురాలు ఎం. పుష్ప వేణి, ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- 40 % శాతమే రుణమాఫీ జరిగింది
- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి






**కొల్చారం (ప్రజాజ్యోతి)** అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. కుల్చారం మండలం రైతు వేదికలో శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి కలెక్టర్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమని చెప్పారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు, ఇప్పటి వరకు రైతులకు 40 శాతమే రుణమాఫీ జరిగిందన్నారు. మిగతా వారి జాబితా సిద్ధం చేసి వారికీ సైతం వర్తించేలా చేయాలనీ కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఓ నిత్యానంద్ తహసీల్దార్ శ్రీనివాస్ చారి, డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, ఆర్ ఐ ప్రభాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్,బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, ప్రజా ప్రతినిధులు సంతోష్, డీలర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ దుష్ప్రచారం మానుకోవాలి

- జిల్లా కాంగ్రెస్ నేతలు



**సిద్దిపేట ప్రజాజ్యోతి:** ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కాంగ్రెస్ నేతలు తెలిపారు. జిల్లా కేంద్రంలో వారు మీడియాతో మాట్లాడుతూ, బిసి రిజర్వేషన్లు 42 శాతం అమలు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి ఎనలేనిదని, గతంలో.ఎన్ని అవాంతరాలు ఎదురైనా, ఆంధ్రప్రదేశ్లో పార్టీ మనుగడ ఉండదని తెలిసి కూడా ముందడుగు వేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది అన్నారు అదేవిధంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా నిలబెట్టుకుంటుంది. ఇచ్చిన మాట కట్టుబడి ఉండి .200 యూనిట్ ఫ్రీ కరెంటు కానివ్వండి. మహిళలకు ఉచిత బస్సు మరియు సన్న బియ్యం. పథకం పలు మంచి మంచి పథకాలు చేపడుతుంటే. కాంగ్రెస్ పార్టీపై బి ఆర్ ఎస్ నాయకులు కేటీఆర్,హరీష్ రావు అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి, రాష్ట్ర మైనార్టీ నాయకులు కలీం ఉద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ షాబుద్దీన్, ఒకటో వార్డు ఇంచార్జ్ మెరుగు రాజు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

- బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం

**జగదేవపూర్: జూలై 25(ప్రజాజ్యోతి)** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతుందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొట్టాల మల్లేశం పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమానికి బిజెపి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి రోజురోజుకు బలోపేతం అవుతుందని అన్ని వర్గాల ప్రజలు బిజెపి వైపు చూస్తారని చెప్పారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ సీట్లను బిజెపి గెలుపు పొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాల్లో యువత స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, బిజెపి పార్టీ యువతకు పెద్దపీట వేస్తుందన్నారు.



# ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేయాలి



**చిన్నశంకరంపేట( ప్రజాజ్యోతి)** చిన్నశంకరంపేట మండలం మదూరు పిఏసిఎస్ వైస్ చైర్మన్ బిమరి యాదగిరి, డైరెక్టర్ లు విట్టల్ నాయక్,శ్రీశైలం శుక్రవారం నాడు మెదక్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం. పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదులోని కోకాపేటలో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు హరీష్ రావు వారికి కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు 420 హామీలు 6 గ్యారంటీలు ఇచ్చిందని,వాటి అమలులో విఫలమైందని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. స్థానిక ఎన్నికలు కైవసం చేసుకోవడానికి నాయకులు కార్యకర్తలు సైనికుల పనిచేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సమన్వయంతో కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ పట్లోరి రాజు, మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

**మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలోనే ఇంత ప్రజావ్యతిరేకత మూట కట్టుకున్న ప్రభుత్వం ఎక్కడ లేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఏ ఒక్క పనిని కూడా కాంగ్రెస్ సర్కారు కొనసాగించకపోగా ఎన్నికల సమయంలో పార్టీ ఇచ్చిన హామీలను ఇంకా ప్రారంభించలేదని విమర్శించారు. స్థానికల సంస్థల ఎన్నికల ప్రజలను మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైందని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటా ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. కెసిఆర్ హయంలో రైతుబంధు నాట్లప్పుడు పడేదని, కానీ ఇప్పుడు ఓట్లప్పుడు మాత్రమే పడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలని అందుకోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ చేరిక కార్యక్రమంలో శంకరంపేట మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి. రాజు, మదుర్ పిఏసిఎస్ చైర్మన్ కొంసాని శ్రీనివాస్ రెడ్డి,మెదక్ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి,మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, నాయకులు సుధాకర్, రమేష్ చందర్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ సత్తయ్య





**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మన్సన్ పల్లి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు హరితహారం నర్సరీని సందర్శించారు.ఆ తర్వాత గ్రామ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు మల్లేశం, విజయలక్ష్మి, నిర్మలలతో కలిసి ఎంపిడిఓ సత్తయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సత్తయ్య మాట్లాడుతూ.. లబ్ధిదారురాలు సమ్రీన్ బేగంకు బేస్మెంట్ బిల్లు అకౌంట్లో జమ కావడం జరిగిందన్నారు. ఇంకా మూడు ఇండ్లు గోపన్ నరసమ్మ, మంగలి అనిత, హరిజన్ అందాలు లబ్ధిదారుల బేస్ మెంట్లు పూర్తయిందని వాటికి బిల్లు కోసం ఫోటో క్యాప్చర్ కు సిద్ధం చేశామన్నారు. మండల హౌసింగ్ ఏఈకు శనివారం పై లబ్ధిదారుల బేస్మెంట్ ఫోటోలు క్యాప్చర్ చేయాల్సిందిగా ఆదేశించారు.

**వార్డు వారిగా ఓటర్ లిస్టు..**

మనసాన్పల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ వార్డ్ వారి ఓటర్ లిస్టు మర్జింగ్ స్టేట్మెంట్ తయారీని తనిఖీ చేసిన ఎంపీడీఓ సత్తయ్య 8 వార్డులకు సంబంధించిన మర్జింగ్ స్టేట్మెంట్స్ తయారు చేశారు. పూర్తి ఓటర్ లిస్ట్ ను పరిశీలించారు. అంగన్వాడి టీచర్ శ్రీలతను సమన్వయం చేసుకొని పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్ స్టేట్మెంట్లని పద్ధతిగా తయారు చేశారు. మొత్తం ఓటర్ల సంఖ్య 978 ఈ ఓటర్లందరినీ 8 వార్డులుగా విభజించారు. ప్రతి వార్డుకి సరాసరిగా 120 మంది ఓటర్లు ఉన్నారు.

# ప్రజలందరూ సురక్షితంగా ఉండాలి

- వర్షాల నేపథ్యంలో జాగ్రత్త లు పాటించండి
- కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు 9391942254
- ఇబ్బందులు ఎదురైతే ఫోన్ చేయండి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి )25 జూలై :** జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్.9391942254 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్‌కు 9391942254 సమాచారం అందించాలాని కలెక్టర్ తెలిపారు.వర్షాల వల్ల ముంపుకు గురైన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేలా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

- భూ భారతిలో వచ్చిన దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తున్నాం

- తహసిల్దార్ అశోక్



**కొండాపూర్ ప్రజా జ్యోతి** నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని.. ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కొండాపూర్ తాహసిల్దార్ అశోక్ తమ కార్యాలయంలో శుక్రవారం అన్నారు. రేషన్ కార్డులలో పేరు తొలగింపులు,నమోదు అలాగే కొత్త రేషన్ కార్డులు ప్రక్రియ క్షేత్రస్థాయిలో జరుగుతుందని,వచ్చిన ప్రతి అప్లికేషన్ను అప్లికేషన్ డేట్ ఆధారంగా ఆన్లైన్ చేయడం జరుగుతుందన్నారు. భూభారతి సదస్సులో వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడుతూ ఆ పని ఎప్పుడు పూర్తి అవుతుందో అని తెలుపుతున్నామన్నారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరుగుతుందన్నారు.తమకు సహకరిస్తున్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఏ నోట చూసిన గతంలో ఉన్న అధికారికి, ప్రస్తుతం ఉన్న అధికారికి మధ్య వ్యత్యాసాన్ని మాట్లాడుకుంటూ.. ప్రస్తుతం ఉన్న తాసిల్దార్ అశోక్ జవాబుదారీగా ఉన్నారని మండల ప్రజలు సంతృప్తిగా వ్యక్తం చేశారు.

# మండల కేంద్రంలో వన మహోత్సవం



**కొమురవెల్లి,జులై 25,(ప్రజాజ్యోతి)** కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన,తహసిల్దార్ దివ్య, ఎంపీడీఓ శ్రీనివాస్ వర్మ, మరియు ఎస్సై రాజు మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, పచ్చదనము పరిశుభ్రత చాలా ముఖ్యమని తెలిపారు, పర్యావరణ పరిరక్షణ గురించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పుట్టినరోజు పెళ్లిరోజులలో మొక్కలు నాటడం ఆనవాయితీగా పెట్టుకోవాలని తెలిపారు. భావితరాల వారికి స్వచ్ఛమైన గాలి సమతుల్యమైన వాతావరణాన్ని అందించాలంటే నిరంతరంగా మొక్కలు నాటడం చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆర్ఐ శ్రీనివాస్, ఏపీవో బాల్ లింగం, సెక్రటరీ హరిప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లి జ్ఞాపకార్థంగా ప్రభుత్వ
## పాఠశాల విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని గంగారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 70 మంది విద్యార్థులకు ఆ గ్రామంలోని యువకుడు ఫోటోగ్రాఫర్ రాజు వారి అమ్మ జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులతో ప్లేట్ల పంపిణీ చేసారు.సద్దాం హుస్సేన్ పెన్సిల్ ల ను పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలకు దీటుగా గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో పోటీ పడాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని,చదువుకునె సమయాలలో సౌకర్యాలతో ఇబ్బంది పడకూడదని అందజేయడం జరిగిందన్నారు.భవిష్యత్తులో పాఠశాల అవసరాలలో ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకయ్య, రామకృష్ణ, శ్రీనివాస్, గ్రామస్తులు నాగేందర్, సద్దాం హుస్సేన్, రామచందర్, నషీర్, ప్రవీణ్, ప్రణీత్, విద్యార్థులు ఉన్నారు.

### నూతన సబ్ ఇన్స్పెక్టర్ పదవి బాధ్యతలు చేపట్టిన
### మధుసూదన్ రెడ్డికి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కల్హే ర్. 25.జూలై. ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ నూతన సబ్ ఇన్స్పెక్టర్గా పదవి బాధ్యతలు చేపట్టిన మధుసూదన్ రెడ్డి గారికి స్థానిక కల్హే ర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూర్గుల పోచయ్య. నిజాంపేట అధ్యక్షులు శంకర్ గౌడ్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మల్లేశం. కల్హే ర్ మండల కేంద్రమైన మైనార్టీ పార్టీ కో ఆప్షన్ సభ్యుడు సర్దార్. పబ్బతి వెంకట్ రెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి కీ శాలువా తో సన్మాన పూలమొక్క ఇచ్చి సన్మానించడం జరిగింది.

## హోటళ్లపై
# ఆకస్మిక తనిఖీలు



**కొమురవెల్లి, జులై 25, (ప్రజాజ్యోతి).** సిద్దిపేట జిల్లా కలెక్టర్,అడిషన్ కలెక్టర్,జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పోలీస్ బొమ్మ వద్ద ఉన్న హోటలలో ఎంపీడీవో శ్రీనివాస్ వర్మ,ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి హరీ ప్రసాద్ శుక్రవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ వర్షకాలం ఎక్కువ రోజులు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను ప్రజలకు విక్రయించొద్దు వాడిన మంచి నూనె పదే పదే వాడకూడదు హోటల్లో అపరిశుభ్రమైన వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ప్రజలకు కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తే హోటళ్ల పై దుకణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలీస్ బొమ్మ చౌరస్తా వద్ద ఉన్న రాజస్థాన్ హోటల్లో తనిఖీ చేయగా కుళ్ళిన ఆహార పదార్థాలు బయటపడడంతో ఆ హోటల్ ని సీజ్ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కృష్ణ ,మల్లేశం ,శ్రీను, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ మంత్రి వివేక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అందేల కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూలై 25 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ సీనియర్ యువజన నాయకుడు ఐక్యవేదిక యువత అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్ కార్మిక ఉపాధి శాఖ మాత్యులు వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించడం జరి గింది. కార్మికులను నిరుపేదలైన భవన నిర్మాణ కార్మికులు పేద ప్రజలు నిరుద్యోగం తో ఉపాధి కరువై గ్రామాల నుండి పట్టణాలకు వలస వస్తున్నా వారికి ఉపాధి కల్పించాలని అదేవిధంగా ప్రభుత్వం సంక్షేమ దృష్టితో కార్యచరణ చేపట్టాలని ఆయన కోరడం జరిగింది.నా పరిధిలో ఉన్న ఉపాధి పనులు కార్యములు అన్ని విధాల సహాయం చేస్తానని మంత్రివర్యులు హామీ ఇవ్వడం జరిగింది. కార్మిక ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన వారిలో యువజన అధ్యక్షులు తో పాటు, బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రాంచందర్ యాదవ్ ,బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాజీ పోలీస్ అధికారి డిఎస్పి రాములు అనంతయ్య పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ స్థలాలను ఇష్టారాజ్యంగా వేలం వేస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదు

- జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, జులై 25 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం హౌసింగ్ బోర్డ్ స్థలాలను ఇష్ట రాజ్యాంగ వేలంపాట వేస్తానంటే ఊరుకునే ప్రసక్తేలేదని కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. కెపిహెచ్బి కాలనీ ఐదవ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు పేద ప్రజల సౌలభ్యం తో దేవాలయాలకు, పాఠశాల కొరకు, ఆట స్థలాల కొరకు, 10% స్థలాన్ని కేటాయిస్తూ ఆనాడు ప్రభుత్వం హౌసింగ్ బోర్డ్ ద్వారా ఎకరాలలో ల్యాండ్ పులింగ్ చేసి ఈడబ్ల్యూస్, ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి లో వివిధ కేటగిరీల ఇల్లు కట్టించి ప్రజలకు అనుకూలమైన ధరలకు ఇన్స్టాల్మెంట్ లో అలాట్మెంట్ చేశారు. ప్రస్తుతం హౌసింగ్ బోర్డ్ అధికారులు స్థలాలను ప్రవేట్ వ్యక్తులకు వేలం ద్వారా కమర్షియల్ చేసి అమ్ముకొని డబ్బులు దండుకోవాలని చూస్తున్నారు ఇది దారుణం అని అన్నారు. హౌసింగ్ బోర్డ్‌లో మిగిలిన ఎకరాల స్థలాలను పాత పద్ధతిలో వివిధ కేటగిరీలలో అన్ని సౌకర్యములతో ఇల్లు కట్టించి అనుకూలమైన ధరలతొ ప్రజలకు అలాట్మెంట్ చేయవలసిందిగా జనసేన తరపున హౌసింగ్ బోర్డ్ అధికారులను కోరుతున్నాం అన్నారు . ఇప్పటివరకు వేలం ద్వారా వచ్చిన ధనమును కొంత శాతం హౌసింగ్ బోర్డ్ కాలనీ డెవలప్మెంట్ కొరకు వాడాలని, ఏసియాలోనే అతిపెద్ద హౌసింగ్ బోర్డ్ లో పిల్లలు క్రికెట్ ఆడుకోవడానికి ఆటస్థలం లేదని, కైతలాపూర్ గ్రౌండ్ ని పిల్లల ఆడుకోవడానికి అన్ని సౌకర్యాలతో కేటాయించాలని కోరుతూ, పేద ప్రజల శుభకార్యాలకై కేటాయించిన ఫంక్షన్ హాల్ ని కూడా వేలం వేయడానికి హౌసింగ్ బోర్డ్ అధికారుల ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది అట్టి దారుణం జరిగినచో తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, అంజి, సుంకర సాయి, బండిరెడ్డి క్రాంతి, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నియోజకవర్గంలోని ట్రాఫిక్‌తో ఇక్కట్లు పడుతున్న ప్రజలు

- ట్రాఫిక్ సమస్య ఉన్న ప్రాంతాలను పర్యటించిన ఎమ్మెల్యే కృష్ణారావు, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్



**కూకట్ పల్లి, జులై 25 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ట్రాఫిక్ తో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాసులు వేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్న పలు ప్రాంతాలను శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి కెపిహెచ్బి, ఫతేనగర్ డివిజన్ లలో పర్యటించారు. ముఖ్యంగా ప్రజలు ట్రాఫిక్ తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని కూకట్ పల్లి లో ఇప్పటికే గత పదేళ్ల కాలంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టామని అయినా కూడా పెరుగుతున్న జనాభా నేపథ్యంలో కొత్త ఫ్లై ఓవర్లు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని, ఇందులో భాగంగా వసంత నగర్ కాలనీ నుంచి గోకుల్ ఫ్లాట్స్ మీదుగా హై టెన్షన్ రోడ్డులో రైలు ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం, కూకట్ పల్లి హుడా ట్రక్ పార్క్ స్థలము క్రీడా ప్రాంగణంగా మార్చుటకు పరిశీలన, అలాగే జేఎన్టీయూ సర్కిల్ అభివృద్ధికి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి స్కై వే ఏర్పాటు చేయడం కోసం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అదేవిధంగా మూసాపేట ఆంజనేయ నగర్ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కూకట్ పల్లి వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ఫ్లైఓవర్ బ్రిడ్జ్, అండర్ పాస్ నిర్మాణం కోసం చర్యలు చేపట్టే విధంగా నిర్ణయించారు. అనంతరం ఫతేనగర్ వెంకటేశ్వర నగర్ లో పాత నడక బ్రిడ్జ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దానికి నూతనంగా నిర్మాణం చేసేటట్లు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందాడి శ్రీనివాసరావు, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, ఎస్సీ చిన్నారెడ్డి, ఈ ఈ రమేష్, డి ఈ శంకర్, ఏ ఈ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ జల దోపిడిపై నోరు మెదపని
# రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీద్దాం..!

- విద్యార్థి సమస్యలపై అలాగే బనకచర్ల నీటి సమస్యపై కరపత్రం విడుదల
- బిఆర్ఎస్వి వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ కోట్ల మైపాల్ ముదిరాజ్, జేఏసీ రవికుమార్
- తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్





**పరిగి, జూలై 25 (ప్రజాజ్యోతి) :** ఏపీ జల దోపిడిపై నోరు మెదపని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీద్దామని బిఆర్ఎస్వి కోట్ల మహిపాల్ ముదిరాజ్, జేఏసీ రవికుమార్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పరిగి నియోజకవర్గం మండల కేంద్రంలో పల్లవి డిగ్రీ కళాశాల విద్యార్థులకు విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని, బనకచర్ల ప్రాజెక్టు, ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి దోపిడీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి పరిగి నియోజకవర్గ కేంద్రం పల్లవి డిగ్రీ కాలేజ్లో మాజీ జడ్పీటీసీ కోట్ల మైపాల్, జేఏసీ రవికుమార్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కేసిఆర్ సారథ్యంలో నీళ్ల, నిధులు, నియామకాలే ఎజెండాగా తెలంగాణ ఉద్యమం జరిగిందని, రాష్ట్రం సహకారమైన తర్వాత కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రాంతం పచ్చని మణిహారంగా తయారైందని, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోదావరి నది నుండి 200 టీఎంసీలను అక్రమంగా తరలించే కుట్రలు చేస్తున్నారని, ఇంతపెద్ద కుట్ర జరుగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కుట్రలను తిప్పికొట్టకుండా వారి అడుగులకు మడుగులు వత్తుతు కుట్రక్కోణనీకి సహకరిస్తున్నారని అన్నారు. కేసిఆర్ తెలంగాణ నీటి హక్కుల కోసం జంగ్ సైరన్ మోగించారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల ద్రోహనీకి వ్యతిరేకంగా విద్యార్థులు పెద్ద ఎత్తున్న ఉద్యమించాలని కేసీఆర్ దిశనిర్దేశం చేసినట్లు తెలిపారు. గోదావరి,కృష్ణా నదుల యాజమాన్య బోర్డులు, కేంద్రం జల సంఘం,అనుమతులు లేకుండా అపెక్స్ కౌన్సిల్ లో చర్చ జరగకుండా ప్రాజెక్టు నిర్మించరదని, కాని ఏపీ సీఎం చంద్రబాబు ఇవేవి లెక్కచేయకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టాన్ని తుంగలో తొక్కుతూ బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నాడని, ఈ అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన బిజెపి అడ్డుకోకపోగా పూర్తి సహకారం అందిస్తున్నదని, ప్రాజెక్టుకు కావాల్సిన నిధులు కూడా సమకూరుస్తున్నదని అన్నారు. ఈ కుట్రలను అడ్డుకోవడానికి కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్వి పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలను చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి హరి హరి, నరేష్,అరుణ్, పృథ్వి రాజ్, వినయ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి పెద్దేముల్ మీదుగా బీదర్‌కు బస్సు సౌకర్యం

- హర్షం వ్యక్తం చేసిన పెద్దేముల్ వాసులు
- ఆర్టీసీ అధికారులకు శుభాకాంక్షలు చెప్పిన కాంగ్రెస్ నాయకులు




**తాండూర్ జులై 25 ప్రజాజ్యోతి :** ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న కర్ణాటక రాష్ట్రం బీదర్ కు బస్సు సర్వీస్ ను తాండూరు ఆర్టిసి డిపో మేనేజర్ సురేష్ కుమార్ ప్రారంభించారు. శుక్రవారం నాడు తాండూర్ నుండి బయలుదేరిన ఆర్టీసీ బస్సు పెద్దేముల్ మండల కేంద్రానికి చేరుకోగానే పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు టిపిసిసి మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట కన్వీనర్ యం.డి.రియాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపధ్యక్షుడు ఎన్ ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బస్సు కు ప్రత్యేక పూజలు నిర్వహించిన స్థానికులు బస్సు డ్రైవరు, కండక్టర్కు ప్రత్యేక శుభాకాంక్షలు చెప్పారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా కర్ణాటక రాష్ట్రం బీదర్ కు బస్సు సర్వీస్ ప్రారంభించాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూరు ఆర్టిసి డిపో మేనేజర్ సురేష్‌కు సమాచారం ఇచ్చి బీదర్ కు వెళ్లే భక్తుల సౌకర్యార్థం బస్సును పెద్దేముల్ మీదుగా తట్టేపల్లి కుంచారం బీదర్ కు బస్సు బస్సు సౌకర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో శుక్రవారం తొలి సారిగా తాండూరు నుండి బీదర్ కు బస్సు సౌకర్యం కల్పిస్తూ ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. ఇట్టి బస్సు ఉదయం 6 గంటలకు, మధ్యాహ్నం 1-30 గంటలకు ఈ బస్సు సౌకర్యం ఉందని తెలిపారు. పుణ్యక్షేత్రాలకు వెళ్లి భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గద్దం శేఖర్ పటేల్, శ్రీను,ఎర్ర రవి, డి.వై.అరవింద్, పదగాళ్ళ రాజు, తదిరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలాన్ని ఆదర్శ మండలంగా చేస్తా




- రైతులకు గోదాము స్టోరేజ్‌కి ఉపయోగపడు తుంది
- రైస్ దాల్ మిల్లులు నిర్మించుకునే వారికి సబ్సిడీ ఋణాలు అందిస్తాం
- ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

**బషీరాబాద్ జూలై 25 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలాన్ని ఆదర్శ మండలంగా చేస్తా రైతులకు గోదాం స్టోరేజ్ కి ఉపయోగపడుతుంది రైస్ దాల్ మిల్లు నిర్మించుకునే వారికి సబ్సిడీ రుణాలు అందిస్తామని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు బషీరాబాద్ మండలం నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోదాం రైస్ మిల్లును శుక్రవారం రోజు ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి డీసీసీబీ చైర్మన్ సత్యయ్య గౌడ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలో యాలాల్ మండలంలో లక్ష్మీనారాయణ పూర్, పెద్దేముల్‌లో మంబాపూర్, బషీరాబాద్‌లో కాశీంపూర్‌లో మరో మూడు సొసైటీలు మంజూరయ్యాయిఅని అన్నారు. నేను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ గా ఉన్నప్పుడు రైతులు, సొసైటీ బాగుండాలని ఆనాటి నాబార్డ్ చైర్మన్ చింతల గోవింద రాజుని హైదరాబాద్ కి తీసుకువచ్చి సొసైటీకి ఆదాయం ఉండాలని చెప్పి ప్రతి సొసైటీకి గోదాం, రైస్ మిల్లు నిర్మించాలని చెప్తే, వారు అంగీకరించారు అని తెలియజేశారు. సొసైటీలపై నమ్మకం ఉండాలని, రైతులు తీసుకున్న ప్రతి రూపాయిని కంప్యూటర్‌లో పొందుపర్చాం.అధికారులు మంచిగా రికవరీ చేసి సొసైటీలను బాగుచేయాలని అన్నారు. సొసైటీల ద్వారా వ్యాపారాలు చేసే వారికి తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తున్నాం. ఉద్యోగులకు భద్రత కల్పించి, 42% జీవో ద్వారా చాలా మంది ఉద్యోగులనూ రేగులరైజ్ చేశాం అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి డిసిసి వైస్ చైర్మన్ రవి గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, సొసైటీ బ్యాంకు అధికారులు, డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, అశోక్ గౌతం, గోపాల్, గోపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాలాల్ నరసింహులు గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, శంకరప్ప, సొసైటీ సీఈఓ వెంకటయ్య, బందప్ప ఫారుక్, రామునాయక్, శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాలనుంచి వచ్చిన మాజీ సర్పంచులు, రైతులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ
# అత్యధిక స్థానాలు సొంతం చేసుకుంటుంది

- గ్యారెంటీల పేరుతో సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెప్తారు
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పంజుగల శ్రీశైల్ రెడ్డి




**బషీరాబాద్ జూలై 25 ప్రజా జ్యోతి :** స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సొంతం చేసుకుని తన సత్తా చాటు తుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పంజుగల శ్రీశైల్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు బషీరాబాద్ మండల కేంద్రంలో కృష్ణ మందిర్ ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి(రాజు) ఆధ్వర్యంలో జరిగిన మండల పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి మంజుల శ్రీశైల్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన దిమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలు ఇచ్చి ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. గ్రామాల్లోకి కాంగ్రెస్ నాయకులు వస్తే ప్రజలే వారిని నిలదీసి తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మునీందర్ రెడ్డి, రంగారెడ్డి, అనంతయ్య, రవీందర్ సింగ్, పాండురంగారెడ్డి, శివరాం నాయక్, మాజీ సర్పంచ్ జయమ్మ నర్సింలు, మధుసూదన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నాగేంద్రయ్య, రజాక్ కృష్ణ, డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, నవీన్ రెడ్డి, సునీల్ ప్రసాద్, శ్రీనివాస్, లక్ష్మయ్య, మండల యూత్ ప్రెసిడెంట్ తాహెర్, బిఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు జమీర్, బాలేసాబ్, ఆనంద్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాలను సందర్శించిన ఎంపిడిఒ యం.ఏ కరీం




**పరిగి, జూలై 25 (ప్రజాజ్యోతి) :** మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బిసి సంక్షేమ రెసిడెన్షియల్ (యంజేపిటిబి సిడబ్ల్యూఆర్) బాలికల పాఠశాల పరిగి క్యాంపస్‌ను పరిగి ఎంపిడిఒ యం.ఏ కరీం శుక్రవారం సందర్శించారు. ఇందులో భాగంగా హాస్టల్ ప్రాంగణాన్ని, డైనింగ్ హాల్, కిచెన్, వెజిటబుల్ రూమ్, ప్రొవిజన్స్ రూమ్, శానిటేషన్ అలాగే వాష్ ఏరియాతో సహా పరిశీలించారు. వంటగది శుభ్రంగా ఉండాలని చెప్పారు. డైనింగ్ ను తనిఖీ చేసి డైనింగ్ సైతం ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఎంపిడిఒ అన్నారు. అనంతరం విద్యార్థులకు భోజనము వడ్డించిన ఎంపిడిఒ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. నవనీత, ఎటిపి జి. సౌజన్య, డిప్యూటీ వార్డెన్ రాజేశ్వరి తోపాటు హెడ్ మాస్టర్స్ దేవి, జ్యోతి రాథోడ్ తో కలిసి పరిగి ఎంపిడిఒ యం.ఏ కరీం విద్యార్థుల తోపాటు భోజనం చేశారు.

## నేడు తులసి గార్డెన్‌లో హిందూ వాహిని ఆత్మీయ సమ్మేళనం



**తాండూర్ జులై 25 ప్రజాజ్యోతి :** నేడు తాండూర్ పట్టణంలోని తులసి గార్డెన్‌లో ఆత్మీయ హిందూ వాహిని ఆత్మీయ సమ్మేళనం కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు హిందూ వాహిని ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తాండూర్ సబ్ డివిజనల్ పరిధిలో నిర్వ హించ తల పెట్టిన హిందూ వాహిని ఆత్మీయ సమ్మేళన సభకు హిందూ బంధువు లందరు కూడ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి సమావేశం సాయంత్రం 05గంటలకు పట్టణంలోని సాయిపూర్లోగల తులసి గార్డెన్ లో ఉంటుంద న్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథి దక్షిణ మధ్య క్షేత్ర సంయోజక్, అఖిల భారతీయ ప్రశిక్షణ టోలి సభ్యులు జగదీష్ కారంత్ హాజరవుతారని చెప్పారు. మరిన్ని వివరాల కోసం 9989955176, 7569194158, 9391119517 సెల్ నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

## కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి




**బషీరాబాద్ జూలై 25 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా సివిల్ సప్లై బషీరాబాద్ మండల ప్రత్యేక అధికారి సుదర్శనం బషీరాబాద్ మండల కేజీబీవీ పాఠశాలను శుక్రవారం రోజు అకస్మిక తనిఖీ చేయడం జరిగినది. పాఠశాల తరగతి గదులు, వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, ఆర్ఓ ప్లాంట్, కంప్యూటర్ రూమ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినది. పాఠశాల పరిసరాలు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి "సహపంక్తి" భోజనం చేసి వంట బాగుంది అని కితాబు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి రాములు, కేజీవీబీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రంగారెడ్డి జిల్లా 17వ మహాసభలను జయప్రదం చేయండి


- సిపిఐ మండల కార్యదర్శి రామకృష్ణ మండల సహకార కార్యదర్శి కె చందు యాదవ్



**శేరిలింగంపల్లి ,జూలై 25 (ప్రజాజ్యోతి) :** భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా నాలుగవ మహాసభ 2025 ఆగస్టు 2న. మొయినాబాద్ మండల కేంద్రంలో అంజనీ దేవి గార్డెన్లో ఉదయం 9 గంటలకు జరుగుతుంది.మహాసభను శేరిలింగంపల్లి నియోజకవర్గం. సిపిఐ శ్రేణులు పాల్గొని. విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి. 2024 డిసెంబర్ 26 నాటికి. 100వ సంవత్సరంలోకి అడుగు పెడుతుంది. దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా సిపిఐ ఖ్యాతి పొందింది. స్వాతంత్రం కొరకు జరిగిన పోరాటంలో ఆనాడే అనేకమంది ఉరి కమ్మలు ఎక్కి ప్రాణ త్యాగాలు చేసిన వీర చరిత్ర గలది భారత కమ్యూనిస్టు పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో. ఇల్లు లేని నిరుపేదలకు. ఇళ్ల స్థలాల కొరకై.. ఎన్నో ఉద్యమాలు చేసి 20 బస్తీలను నెలకొల్పిన చరిత్ర సిపిఐ కి దక్కింది.ఆటో కార్మికులను కూడగట్టి ఎన్నో ఆటో స్టాండ్లను నిర్మించిన జీవన ఉపాధి కల్పించినది సిపిఐ ప్రజా సమస్యలపై. బస్తీల.సమస్యలపై. రేషన్ కార్డులు వితంతు పింఛన్లు. హెల్త్ కార్డు. రోడ్లు డ్రైనేజీ. వీధి దీపాలు. ఇలా అనేక సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలు చేసి పరిష్కరించిన ఏకైక పార్టీ సిపిఐ ఆగస్టు 2న జరిగే .. మహాసభలో చేసే నిర్ణయాలను. ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని.. అన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు. గచ్చిబౌలి సిపిఐ ఆధ్వర్యంలో మహాసభ కరపత్రాల విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కార్యదర్శి సిపిఐ రామకృష్ణ మండల సహకార దర్శి కే చంద్ర యాదవ్ హాజరైనారు.అనంతరం కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణ నాయక్,బాలు,రాజు, వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ మొదటి వార్షికోత్సవం

చైర్మన్ ఎరుకల విశ్వనాథ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** కర్మన్ ఘాట్ లోని శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం మొదటి వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఎరుకుల మల్లేష్ మాట్లాడుతూ ఆలయంలో నిత్యం పూజలు అభిషేకాలు తీర్థప్రసాదాలు ప్రతినిత్యం అందించబడునని ఈ సందర్భంగా అన్నారు ఆలయం వార్షికోత్సవం సందర్భంగా బోనాలు అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని ఈ సందర్భంగా చెప్పారు.

## శ్రీ సూర్య దేవాలయంలో శ్రావణ మాస ఆరంభ కుంకుమ పూజలు

### భక్తులతో కిట కిటలాడిన దేవాలయం

### ఘనంగా మహిళలచే కుంకుమ పూజలు

జగిత్యాల టౌన్, జులై 25, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలో చింత కుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు మహిళలచే ఘనమగా నిర్వహించారు శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం 2025 జులై 25 శ్రావణ మాసం, శుక్ల పక్షం, మొదటి శుక్రవారం పాడ్యమి పర్వ దినం పురస్కరించుకొని,అమ్మవారికి కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, మరొక్క మాతను ఎంపిక చేసిన వారి కి చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి





బహుకరించారు ఈ శ్రావణ మాసంలో వచ్చె ఐదు శుక్రవారంలు, ప్రతి శుక్రవారం ఒక చీర బహుకరించడం జరుగుతుంది తెలిపారు.యిట్టి చీరలను భక్తుల సమర్పణకై వడ్లగట్ట గోపి - స్వాతి దంపతులు ఆలయానికి సమర్పించారుఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోద్నాల శ్రీనివాస్, అర్చకుల,చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు స్వాతి, గీత, సంధ్య, జయ శ్రీ, అన్నపూర్ణ, తార, సుజాత, రమాదేవి, పుష్ప లత, లక్ష్మి, దితదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయం లో శ్రావణ మాసం ప్రారంభ వేడుకలు

జగిత్యాల టౌన్, జులై 25, ప్రజాజ్యోతి

జిల్లా కేంద్రం బైపాస్ రోడ్డు సమీపంలో కొలువై ఉన్న శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో శుక్రవారం రోజున శ్రావణమాసం మొదటి రోజు శ్రావణ



మాసం సందడి కనిపించింది శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంలో అమ్మవారికి గాజులతో అలంకారం జరిపారు ఆలయంలో వేడుకలలో భాగంగా బ్యాచుల వారీగా సామూహిక కుంకుమ పూజలు జరిగాయి తరువాత స్వామి వార్లకు మహా హారతి తీర్థప్రసాద వితరణ జరిపినారు ఆలయంలో ఉదయం నుండి భక్తుల సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో మాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### జిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

జగిత్యాల,జులై 25, (ప్రజాజ్యోతి)

జగిత్యాల అర్బన్ అంబర్పేట్ గ్రామంలో శుక్రవారం రోజున జగిత్యాల అర్బన్ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలతో రాబోయే రోజుల్లో నిర్వహించే స్థానిక సంస్థలు ఎన్నికల గురించి సమావేశం నిర్వహించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ





గ్రామాల్లోని నాయకులు కార్యకర్తలు సమన్వయంతో కలిసి పనిచేసి రాబోయే స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలను ఎండగడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లాలని అన్నారు. ఎలక్షన్లు ఎప్పుడు వచ్చినా కూడా సిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ గెలిపి లక్ష్యంగా ప్రణాళిక వేసుకుని పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అర్బన్ రూరల్ మండల అధ్యక్షులు తుమ్మ గంగాధర్ ఐల్నేని ఆనందరావు మాజీ సర్పంచ్ లు గోడిసెల గంగాధర్ కరుణాకర్ లక్ష్మణ్ రావు బుర్ర ప్రవీణ్ గౌడ్ మాజీ ఉప సర్పంచ్ నారాయణ నాయకులు కమలాకర్ రావు సాగర్ రావు ముత్తయ్య అదే వెంకటేష్ తిరుపతి గౌడ్ బాకన్న రాజం అంజన్న బోగు సత్తయ్య దావా శేఖర్ రంజిత్ మల్లేశం నారాయణ కిషన్ శేఖర్ తిరుపతి శరత్ అంజన్న రత్నాకర్ రావు లక్ష్మణ్ బాలయ్య అంజి పూర్ణం రావు రంజిత్ వెంకటేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి సమయం లో నిఘా మరింత పటిష్టం

### అర్ధరాత్రి సమయంలో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల, జులై 25, (ప్రజాజ్యోతి)

శాంతి భద్రతల పరిరక్షణకు గస్తీని మరింత ముమ్మరం చేసి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తూ అదనంగా నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. గురువారం రాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల ప్రాంతాల్లో పెట్రోలింగ్ వ్యవస్థను స్వయంగా పరిశీలించి అదికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ ద్వారా ప్రజలో భద్రత భావం ను పెంపొందించడం జిల్లా పోలీసుల లక్ష్యం అని రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా చాలా వరకు నేరాలను నియంత్రించవచ్చు అన్నారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను తనిఖీ చేయడం తో పాటు వారి వేలిముద్రలను సేకరించి,గత నేర చరిత్ర గల నిందితులతో సరిపోల్చడం జరుగుతోంది అన్నారు. అలాగే, అనుమానాస్పద అక్రమ కార్యకలాపాలను




అడ్డుకునే ఉద్దేశంతో జిల్లాలో అనేక ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ గురించి పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచడం జరిగిందని దీని ద్వారా జిల్లాలోని ప్రజలు ప్రశాంతం ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు.ఖ

## విమర్శల వరుసలో ధర్మంగా జీవించడం-మనిషిగా నిలిచే సాహసం!

### ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్

జగిత్యాల, జులై25,ప్రజాజ్యోతి

భారతీయ తత్వశాస్త్రం, ఇతిహాస గ్రంథాలు మనకు ఒక మహా జీవన గాథను వినిపిస్తాయి. ఈ గాథలో విలువలు, ధర్మం, న్యాయం, త్యాగం, నిజాయితీ, సమయబద్ధత వంటి తత్వాలు శాశ్వతంగా ప్రతిధ్వనిస్తాయి. అటువంటి గొప్ప ఇతిహాసాల్లో పేర్కొన్న కొన్ని పాత్రలు %-% వారి నిర్ణయాలు, వారి చర్యలు, వారి ఫలితాలు మనకెంతో విలువైన పాఠాలు చెబుతాయి. కానీ అవి అన్ని మానవ జీవితం గురించి ఒక స్పష్టమైన నిజాన్ని వెల్లడిస్తాయి: మనిషిగా ఏం చేసినా విమర్శ తప్పదు. అందుకే ఈ వ్యాసంలో, మన ఆచరణలు ఎలా ఉన్నా %-% వాటిపై విమర్శలు, ఆరోపణలు, తప్పుదిద్దుబాటు అనే విషయాలు ఎలా తలెత్తుతాయో తత్వశాస్త్రపరంగా, సామాజికంగా విశ్లేషిద్దాం

"తాకి చెడినవాడు ఇంద్రుడు..."
దేవేంద్రుడై ఎంతో శక్తివంతుడైనా, అతని తాకడం వల్ల అపవాదులు వచ్చాయి. ప్రలోభాలకు లోనై చేసిన పని ధర్మానికి విరుద్ధమయ్యింది. శక్తి ఉన్నదంత మాత్రాన తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే విమర్శ తప్పదు.

"తాకకుండా చెడినవాడు రావణుడు..."
రావణుడు పతితుడు కాలానికి కారణం అతని ధర్మచ్యుతి మాత్రమే కాదు %-% సమయానుకూలంగా స్పందించకపోవడమూ. ఓపిక, నిర్బంధత, దుష్టత్వాన్ని అర్థం చేసుకోలేకపోయిన కారణంగా తాకకుండా ఉండడం వల్ల అతని చేష్టలు అతన్ని నాశనం చేశాయి.

"చెప్పడం వల్ల చెడినవాడు విశ్వామిత్రుడు..."
తన ఆశయాలను బహిరంగంగా చెప్పడం, తన అభిప్రాయాలను స్పష్టంగా ఉంచడం వల్ల దైవీకత పొందిన ఇతడు విమర్శల పాలయ్యాడు. మాటలోని ధైర్యం కొన్నిసార్లు విమర్శల కంచెను దాటి మనిషిని బలిపశువుగా చేస్తుంది.

"చెప్పకపోవడం వల్ల చెడినవాడు హరిచంద్రుడు..."
సత్యానికి పరాకాష్ఠగా నిలిచిన రాజా హరిచంద్రుడు %-% తన నిర్ణయాల పట్ల మౌనంగా ఉండటం వల్ల, తన కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. ఎప్పుడైనా ధర్మాన్ని నిలబెట్టేందుకు మాట చెప్పాలి. చెప్పకపోవడమూ ఒక తప్పిదమే.

"ఇవ్వడం వల్ల చెడినవాడు కర్ణుడు..."
దానశూరుడు కర్ణుడు %-% తన దాన ధర్మానికి ఆఖరి శ్వాస వరకు నిబద్ధుడిగా ఉన్నాడు. కానీ అసమయాన, అసమర్థునికి ఇచ్చిన దానం అతని ధర్మాన్ని ప్రశ్నించేటటువంటి దుస్థితి తెచ్చింది. మంచి కూడా అసమయంలో చేసినపుడు తప్పు అవుతుంది.

"ఇవ్వకపోవడం వల్ల చెడినవాడు దుర్యోధనుడు..."
తన అహంకారం, అస్తిత్వ ధోరణితో పాండవులకు న్యాయంగా ఉండాల్సిన వాటిని ఇవ్వకపోవడం అతని నాశనానికి దారితీసింది. ఒక రాజునికి రావలసిన గుణాలలో 'క్షమ' లేకపోవడమే అతని ఫెల్యూర్ కు కారణమైంది.

ఈ విశ్లేషణ మనకు చెబుతున్నది ఏమిటంటే %-% ఏ పని చేసినా విమర్శలకూ, నిందలకూ అవకాశమే ఉంటుంది. మీరు మంచిగా చేసినా, చెడుగా చేసినా విమర్శించేవారు సమాజంలో తప్పక కనిపిస్తారు. కానీ ఇది చూసి మనం మారిపోవడం కాదుబీ మన విలువలు మరువకూడదు.




ఇప్పటి సమాజాన్ని పరిశీలిస్తే %-% మీరు నిజాయితీగా బ్రతికినా, సామాజిక సేవ చేస్తూ ఉన్నా, విశ్వాసాన్ని పాటిస్తున్నా విమర్శలు తప్పడం లేదు. సామాజిక మాధ్యమాల వేదికల్లో, పత్రికా కాలమ్లలో, బహిరంగ వేదికల్లో %-% ఎవరో ఒకరు తప్పక విమర్శిస్తారు. ఇది కొత్తది కాదు %-% అది పరంపరగా వస్తున్న మానవ ధోరణి.

అయితే భారత రాజ్యాంగం లోని భావప్రకటన స్వేచ్ఛ (ఆర్టికల్ 19) మనకు మాట చెప్పే హక్కు ఇస్తుంది. కానీ అదే రాజ్యాంగం ప్రకారం, ఆ హక్కులు అభద్రత, అవమానం, పరోక్ష నింద, ద్వేష ప్రచారాలకు దారి తీసేలా ఉండకూడదు. అలాగే ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు మీడియా స్వేచ్ఛతో పాటు బాధ్యతను బలపరుస్తాయి. మనం చేసే విమర్శలు, వ్యాఖ్యానాలు %-% వ్యక్తిగత పరువు దెబ్బతీయకూడదు. అదే విధంగా, మనపై వచ్చే విమర్శలు అసత్యంగా ఉన్నా మనం ధైర్యాన్ని కోల్పోవద్దు. సత్యం నిలబెట్టుకునే ధైర్యం మన గొప్పదనం.

మన చుట్టూ విమర్శలు చేసే వ్యక్తులు ఉన్నారు అంటే, మనం ఏదో సజీవంగా ఉన్నాం అన్న ముద్రే అది. ఎందుకంటే మృతుని మీద ఎవరూ విమర్శలు చేయరు %-% బ్రతికే వారినే చూసి మాట్లాడతారు.

అందువల్ల, మీరు నిజంగా నమ్మే విలువల కోసం పోరాడండి.
ధర్మపథంలో నిలబడండి.
విమర్శలతో గుండె బలహీనపడకుండా %-% ఆ విమర్శలే మన ధైర్యాన్ని బలపరచే మార్గంగా మార్చండి.

బుద్ధుడు అన్నట్టు %-% "మీరు శాంతియుతంగా జీవించండి. సత్యమూ, దయయే మీ మార్గదర్శకాలు కావాలి. అప్పుడే విమర్శలు మీ పైన పడినప్పటికీ మీరు మానవతా విలువలకు నిలువెత్తు శిల్పాలుగా మారగలరు."

ఈ రోజుల్లో యువత, పాలకులు, మేధావులు, సామాన్యులు %-% ఎవరి జీవితం అయినా విమర్శలకు అనుభవపూర్వకంగా తయారవ్వాలి. మన లక్ష్యంపై దృష్టి పెట్టాలి. విమర్శల నుండి తప్పించుకునేందుకు మార్గం లేదు. కానీ విమర్శల మధ్య ధర్మాన్ని నిలబెట్టడమేనిజమైనవిజయపథం

## ఫోన్ ట్యాపింగ్ విచారణకు హాజరవుతా

- సిట్ విచారణకు సహకరిస్తా
- జాతీయ స్థాయి అంశంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం
- ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ విచారణకు అప్పగించాల్సిందే
- బీజేపీ కరీంనగర్ పార్లమెంటరీ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు వెల్లడి

కరీంనగర్ బ్యూరో, జూలై 25, (ప్రజాజ్యోతి)

ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ఈనెల 28న హైదరాబాద్ లో సిట్ పోలీసులు నిర్వహించే విచారణకు హాజరవుతానని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించిన తనవద్దనున్న సమాచారాన్ని అందజేయడంతోపాటు సిట్ పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తానని తెలిపారు. ఈ మేరకు కరీంనగర్ లో మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర హోంమంత్రి శాఖ



సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సైతం అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు సిట్ విచారణకు హాజరుకానున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యర్థి పార్టీలకు చెందిన వేలాది మంది నాయకుల ఫోన్లను ట్యాప్ చేసిందన్నారు. భార్యాభర్తలు పడక గదిలో మాట్లాడుకునే సంభాషణలను సైతం రికార్డు చేసిన నీచమైన చరిత్ర బీఆర్ఎస్ సర్కార్ దేనన్నారు. చివరకు జడ్జీల ఫోన్లను సైతం వదల్లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తెలంగాణ పరువును భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. ఇంతటి తీవ్రమైన అంశాన్ని విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నెలల తరబడి సాగదీస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ తో కుమ్మక్కై డీల్ కుదిరినందునే ఫోన్ ట్యాపింగ్ పై తూతూ మంత్రంగా విచారణ చేస్తున్నారని దుయ్యబట్టారు.ఈ అంశాన్ని బీజేపీ ఇంతటితో వదిలిపెట్టబోదని తేల్చి చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరిపించేదాకా బీజేపీ పక్షాన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. అందులో భాగంగా ఫోన్ ట్యాపింగ్ పై న్యాయ స్థానంలో ఇప్పటికే కేసు వేశామని, ఇకపై ఈ అంశంపై జాతీయస్థాయిలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ

### బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి

ఇల్లందకుంట,జూలై25( ప్రజాజ్యోతి ):

ఇల్లందకుంట లో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో సైకిళ్ళు పంపిణీ చేశారు. సిరిసేడు, బుజునూర్, మల్యాల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన కానుక గా 20వేల సైకిళ్ళు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల ప్రయాణ రవాణా కష్టాల గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ




సందర్భంగా సైకిల్ లు తీసుకున్న బాల బాలికలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుత్తికొండ రాంబాబు, ఆరెల్లి శ్రీనివాస్,అబ్బిడి తిరుపతి రెడ్డి, ఎండీ షిరాజ్ అహ్మద్ ఖాన్ , గురుకుంట్ల సాంబయ్య, నల్ల లింగారెడ్డి, మడ్డి శ్రీనివాస్,బొమ్మాడి శ్రీధర్,మురహరి గోపాల్,మట్ట పవన్ రెడ్డి, కంధాల రాజేందర్, మురహరి శంకర్, తాళ్ల పాపిరెడ్డి, ఉప్పు దుర్గయ్య,కొక్కుల దేవేందర్, రేణుకుంట్ల కుమార్, గురుకుంట్ల సంజీవ్, శ్రీరాముల రమేష్, రమక్క, చిప్పతి శ్రీకాంత్, రాధారపు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి వాసికి డాక్టరేట్

సుల్తానాబాద్,జులై-25( ప్రజా జ్యోతి)

ఓదెల మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన వంగల సురేశ్ ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఎఫెక్ట్ ఆఫ్ ఇంటర్వెల్ ట్రైనింగ్ అండ్ కోర్ స్ట్రెంత్ ట్రైనింగ్ ఆఫ్ ఫిజికల్ %ఒ% ఫిజియాలజీ వేరియబుల్స్ ఎమాంగ్ లాంగ్ అండ్ మిడిల్ డిస్టెన్స్ యూనివర్సిటీ లెవెల్ అథ్లెట్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ లో పరిశోధన చేసినందుకు సురేష్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్డీ పట్టా పొందారు. సురేష్ పీహెచ్డీ పట్టా పొందినందుకు కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామవాసులు సంతోషం వ్యక్తం చేశారు.




## ఎస్సీ ఎస్టీ ఎలక్ట్రిసిటీ పెద్దపల్లి జిల్లా డివిజన్ నూతన కార్యవర్గాల ఎన్నిక

సుల్తానాబాద్ జులై 24(ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల పెద్దపల్లి జిల్లా మరియు డివిజన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీ ఎస్ ఎన్ పి డి సి ఎల్ కంపెనీ అధ్యక్షులు ఆనంద్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా భోగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గసిగంటి ఆనంద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా భూక్య గ్యాంగ్యా నాయక్, క్యాషియరగా పి. రవీందర్ ల తో పాటు. డివిజన్ అధ్యక్షులుగా కనుమల్ల రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సిపల్లి నరసయ్య, ఉపాధ్యక్షులుగా కాంపల్లి సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా నేరుపట్ల నర్సింగం, ప్రధాన కార్యదర్శిగా ఎం. ప్రభాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గం మాట్లాడుతూ, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం తో పాటు ఉద్యోగులకు అన్ని రకాల అండగా నిలుస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు

## అంగన్వాడీ కేంద్రాలలో అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కన్నం వైష్ణవి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక 46 డివిజన్ పరిధిలోని జూబ్లీపురలోని అంగన్ వాడి కేంద్రాలలో ఈరోజు సామూహిక అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ద్వారా



చిన్నారులకు పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తుందని పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు అంగన్వాడి సిబ్బంది సహకరిస్తున్నారని,కొనియాడారు.చిన్నపిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు సంస్కారం మరియు ఆహారపు అలవాట్లు మిగతా పోషణ సంబంధిత విషయాలు నేర్పబడతాయి.కావున పిల్లలని అంగన్వాడి కేంద్రాలకు పంపడం ద్వారా వారి భవిష్యత్తు కు బంగారు మాటలు వేసినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంధ్య, హెల్పర్ జయలక్ష్మి స్థానిక మహిళలు బర్మ పెంటమ్మ,మిరియాల లక్ష్మమ్మ, గొట్టిపార్తి నవ్య, సుధగాని రాధిక, బండ పుష్పావతి, షేక్ ఖాసింబి తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి లో ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు.

**ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు.**

**మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.**

కారేపల్లి, జూలై 25, ప్రజా జ్యోతి:
వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పుట్టినరోజు వేడుకలు సింగరేణి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ పుట్టినరోజు సందర్భంగా సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో మండల ప్రజా ప్రతినిధులు,




కాంగ్రెస్ శ్రేణులు, ఎమ్మెల్యే అభిమానులు ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో ఎమ్మెల్యేకి మేళ తాళాలతో, పూల జల్లులతో ముత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ప్రాంగణంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. తదుపరి వైయస్సార్ ఫంక్షన్ హాల్లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల నాయకులు, అభిమానులు, పెద్దలు ఎమ్మెల్యేకి దీవెనలు అందించి పూలమాలలతో, శాలబాలతో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, పరస ట్రస్ట్ చైర్మన్ పరసా పట్టాభి రామారావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, బానోతు దేవల నాయక్, బానోతు రామ్మూర్తి నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, పెద్ద బోయిన ఉమాశంకర్, మల్లెల నాగేశ్వరరావు, అడ్డగోడ ఐలయ్య, హిరాలాల్, భీముడు, పూలగాని శ్రీనివాసరావు, హనీఫ్, ఎండి యాకూబ్, మేదర టోనీ, రాజా, మాలోత్ ఈశ్వరి భాయ్, గుగులోతు నాగవేణి, ఆంగోత్ మంత్రు, అడప పుల్లారావు, సాయిని తిరుపతయ్య తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు.

పాల్వంచ(రూరల్)జూలై 25,ప్రజా జ్యోతి :
పాల్వంచ టౌన్ పూర్ణ సెంటర్ నందు కేటీపీస్ 6 వ దశ నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో జననేత బంజారా ముద్దుబిడ్డ వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్,పాల్వంచ టౌన్ అధ్యక్షులు నూకల రంగారావు పాల్గొని రాందాస్ నాయక్ జన్మదినం శుభాకాంక్షలు తెలియజేసి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో కేటీపీఎస్ 6 వ దశ నిర్మాణ కార్మికులకు ఉద్యోగ అవకాశాలుగా వస్తాయని సీఎం దృష్టికి మీ సమస్యలను తీసుకెళ్తారని ఆశభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు భరత్ నాయక్,శివ నాయక్, రెడ్యానాయక్,6వ దశ నిర్మాణ జేఏసీ అధ్యక్షులు హతీరామ్ నాయక్, ఉపాధ్యక్షులు మురళీకృష్ణ,కన్వీనర్ లక్ష్మణ్ నాయక్,కో కన్వీనర్ చంటి, సుశీల,సాలూకు,నాగమణి,కిరణ్, శివ,సాయిరాం,సతీష్,తదితరులు పాల్గొన్నారు.



## అసంపూర్తిగా రోడ్డు నిర్మాణం.. అవస్థలమయం

- **బురద రోడ్డుతో ప్రయాణికుల పాట్లు**
- **రోడ్డు నిర్మాణం పూర్తి చేయండి.**
- **సీపీఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి**

రఘునాథపాలెం ప్రజా జ్యోతి
రఘునాథపాలెం: ఖమ్మం టూ ఇల్లందు రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోవటం వల్ల ప్రజలు అవస్థల పాలవుతున్నారని త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని సీపీఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ ప్రతినిధి బృందం రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ సంవత్సరం క్రితం రోడ్డు పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ ఇప్పటికీ పూర్తి చేయలేదన్నారు. నిత్యం ఈ మార్గంలో భారీ లారీలు, బస్సులు, ఇతర వాహనాలు పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తుంటాయన్నారు. ఇల్లెందు కొత్తగూడెం ప్రాంతాల నుంచి ఖమ్మం రోజు వేలాదిమంది ఈ రోడ్డు గుండానే ప్రయాణిస్తున్నారని అన్నారు. అలాంటి ముఖ్యమైన దారి లో రోడ్డంతా తవ్వి.. కంకర పోయడం వల్ల వాహనాలు అదుపుతప్పి పడిపోతున్నాయని, ఇప్పటికే పలువురు గాయపడ్డారని చెప్పుకొచ్చారు.



స్కూల్ కు వెళ్లే విద్యార్థులు, వృద్దులు రోడ్డుపై ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డు పరిధిలోని మంచుకొండ వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు మధ్యలో ఆగిపోవడంతో ప్రక్కవైపు మరొక దారిని ఏర్పాటు చేశారని, అది కూడా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకి నీళ్లతో నిండిపోయిందని దీనివల్ల రాకపోకలకు ఆటంకం మరింత ఇబ్బందిగా మారిందన్నారు. నాసిరకం పనుల వల్ల చిన్న వర్షానికే రోడ్ అంతా బురద మయంగా మారిందన్నారు. గతంలో ఇదే రోడ్డుపైన ఎండాకాలం దుమ్ము ధూళి లేసి ప్రజలు ఇబ్బంది పడ్డారని,, మళ్లీ వర్షాలకు బురదతో మరొక రకంగా ఇబ్బంది పడుతున్నారు అని వారు గుర్తు చేశారు. ఇదే రోడ్డు పై స్థానిక మంత్రి వస్తు వెళుతున్నాడే తప్పా రోడ్డు పనులపట్ల పర్యవేక్షణ లేదన్నారు. తక్షణమే సమీక్ష నిర్వహించి రోడ్డు పనులను పూర్తి చేయాలన్నారు. నాశరకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గూగులోత్ కుమార్, షేక్ ఇమామ్, రహీం, ఖాదర్, రవీందర్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం టౌన్, జూలై 25(ప్రజాజ్యోతి):

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) భద్రాచలం నందు 2025-2026 విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న అతిథి ఆధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జాన్ మిల్టన్ తెలియజేశారు. పీజీలో 55 శాతం మార్కులు ఉన్నవారు అర్హులు. ఎస్ టీ,ఎస్ సి వారికి పీజీలో 50 శాతం మార్కులు ఉన్నవారు అర్హులు అని,పి హెచ్డీఫ్/నెట్/స్లీట్/సెట్ బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును అని తెలిపారు.ఖాళీల వివరాలసెరికల్చర్ 01,వృక్షశాస్త్రం 01,జువాలజీ 01,రాజనీతి శాస్త్రం 01,ఎకనామిక్స్.01చరిత్ర. 01కామర్స్ 03,ఇంగ్లీష్. 02తెలుగు 01కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్స్ 03,ఆసక్తిగల అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తు ఫారంలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం ఆఫీస్ నందు తేదీ: 26.07.2025 సాయంత్రం నాలుగు గంటల లోపు అందించిన వారి దరఖాస్తులను మాత్రమే పరిగణలోకి తీసుకోవటం జరుగుతుంది అని అన్నారు.దరఖాస్తు తో పాటు పదవ తరగతి మార్కుల జాబితా, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, డిగ్రీ మార్కుల జాబితా, పీజీ మార్కులు జాబితా, ,పి హెచ్డీఫ్/నెట్/స్లీట్/సెట్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్,టీచింగ్ అనుభవం సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలను జాతచేయాలని,.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 30/07/2025 ఉదయం 10 గంటలకు శ్రీ రామచంద్ర ఆర్ట్స్ %ఢ% సైన్స్ కళాశాల (ప్రభుత్వ) కొత్తగూడెంలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూ హాజరు కాగలరు తెలిపారు.

## రహదారి ధ్వంసం.. రాకపోకలకు అంతరాయం

భద్రాచలం : జూలై 25,ప్రజాజ్యోతి :
ప్రతినిత్యం వందలాది వాహనాలు సంచరించే రహదారుల మరమ్మతులను ప్రభుత్వం విస్మరించిన నేపథ్యంలో ప్రజలు అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. భద్రాచలం నుంచి దుమ్ముగూడెం వచ్చే ప్రధాన రహదారి పలుచోట్ల పూర్తి గోతులమయమై ప్రమాదాలు పెరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. దీనికి తోడు ఇసుక లారీల రాకపోకలతో రహదారి పూర్తిగా ధ్వంసం అయిపోయింది. . గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో రహదారులు మొత్తం గోతులమయం కాగా దీనికి తోడు ఇసుక లారీల రాకపోకలు అధికం అవ్వడంతో ఏ క్షణంలో ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రయాణికులు అరచేతితో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణాలు సాగిస్తున్నారు , తూరుబాక డైవర్షన్ రోడ్డు పూర్తిగా బురదమయంగా మారింది. దీంతో శుక్రవారం వాహన రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడి ప్రయాణికులు పడరాని పాట్లు



పడ్డారు. ఇసుకలారీల రాకపోకలను నిలిపి, తక్షణం రహదారి మరమ్మతులు చేపట్టాలని ఈ ప్రాంతవాసులుడిమాండ్ చేస్తున్నారు

## విజయవంతమైన ఆల్ పెన్షనర్ల మానవహారం.

భద్రాచలం టౌన్, జూలై 25,(ప్రజాజ్యోతి)

పిఆర్సి అమలుకు ముందు ఉన్న పెన్షనర్లకు ఈ పెరుగుదల వర్తించకుండా కేంద్ర ప్రభుత్వం పెన్షన్ పెరుగుదల నిరోధక చట్టం ( ఫైనాన్స్ యాక్ట్2025) రద్దు చేయాలని దేశవ్యాప్తంగా అన్ని కేంద్రాలలో మానవహారంలో భాగంగా గురువారం భద్రాచలంలోని ఆల్ పెన్షనర్స్ కార్యాలయము నుండి ప్లకార్డులుతో ఆల్ పెన్షనర్స్ జెండాలతో బ్యానర్ ప్రదర్శిస్తూ మోటార్ సైకిల్ పై ప్రదర్శనగా అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ చేరి అంబేద్కర్ విగ్రహం చుట్టూ మానవహారముగా ఏర్పడి జెండాలు ప్లకార్డులు ప్లెక్సీని ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున వర్షాన్ని కూడా లెక్క చేయక వృద్ధులు 85 సంవత్సరాలు పైబడిన వారు కూడా ఈ వర్షంలో తడుస్తూ తమ కోర్కెలను తీర్చాలని ఎన్సిసిపిఏ, టి ఏ పి ఆర్ పి ఏ, నిర్ణయించినందున ఈ మానవహారంగా ఏర్పడి మా సమస్యలు పరిష్కరించాలని తదితర డిమాండ్స్ తో పెద్ద ఎత్తున పెన్షనర్లు నినదించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, టి ఏ పి ఆర్ పి ఏ సంఘ సభ్యులు రిటైర్డ్ డిగ్రీ కాలేజీ



ప్రిన్సిపాల్ తిప్పన సిద్దులు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం వి ఎస్ నారాయణ సంఘం ఉపాధ్యక్షులు చంద్రసుబ్బయ్య ఎస్ రాజబాబు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి కృష్ణమూర్తి, తదితరులు ప్రసంగించారు. వి రంగయ్య. సత్యనారాయణ. బెల్లంకొండ హనుమంతరావు. బంధు నరసింహారావు. పి కోటేశ్వరరావు బి. నరసింహారావు ,రామరాజు.%చీ% జగన్మోహనరావు.దుర్గాప్రసాద్, ఆర్టీసీ నాయకులు ముత్తయ్య. మురళీకృష్ణ .డి ఎస్ రెడ్డి. నాయకులు నాగరాజు .పోస్టల్ డిపార్ట్మెంట్ నాయకులు ఎన్ రామారావు .మరియు భద్రాచల దేవస్థానం రిటైర్డ్ ఉ ద్యోగుల సంఘం అధ్యక్షులు పొట్ట బత్తుల సత్యనారాయణ. ఎన్ బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు

## గిరిజన చిన్నారుల విద్యను బలోపేతానికి ఉద్దీపకం వర్క్ బుక్

### -ఐటిడిఎ పీవో బి.రాహుల్

బూర్గంపహాడ్,జూలై25(ప్రజా జ్యోతి):

గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని ఐటిడిఎ పీవో బి.రాహుల్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని భాస్కర్ నగర్,రాజీవ్ నగర్ గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం పీవో ఉపాధ్యాయుడి పాత్ర నిర్వహించి పిల్లల చేత బోర్డుపై అక్షరమాల, వారి యొక్క తల్లిదండ్రుల పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించి పిల్లలు అడిగిన ప్రతి పదాలను బోర్డుపై రాయడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకొని పిల్లలు తెలుగు, ఇంగ్లీషులో రాసే పదాలు తప్పులు లేకుండా సక్రమంగా రాసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.భాస్కర్ నగర్ జిపిఎస్ పాఠశాల టీచర్ రాజ్యలక్ష్మి ఎంతో క్రమశిక్షణగా పిల్లలకు ఉద్దీపకం వర్క్ బుక్ లోని పదాలు అర్థమయ్యే రీతిలో బోధించి వర్క్ బుక్ లోని అంశాలు తప్పులు



లేకుండా బోర్డుపై రాసి వాటి అర్థాలు అనర్గళంగా చెప్పడంతో టీచర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ సిఆర్ పి శ్రీదేవి,ఉపాధ్యాయునిలు మంగమ్మ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెరుగుదల నిలిపివేతకు నిరసన.

సత్తుపల్లి జూలై 25(ప్రజా జ్యోతి).
ఆల్ ఇండియా జాతీయ పెన్షనర్స్ సమాఖ్య పిలుపుమేరకు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ సత్తుపల్లి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పెన్షనర్స్ కు 8వ జాతీయ వేతన కమిటీ సవరణలో పెన్షన్ పెరుగుదల నిలిపివేత బిల్లుకు వ్యతిరేకత



తెలుపుతూ, సత్తుపల్లి బస్టాండ్ సుభాష్ చంద్ర బోస్ రింగ్ సెంటర్ వద్ద అధిక సంఖ్యలో మానవహారం నిర్వహించి,నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు వైకుంఠరావు ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ ఆర్ శర్మ, కార్యవర్గ సభ్యులు బాల నాగేశ్వరరావు, జివిఎన్ సాయి, గంగాధర్ రాజు, వెంకటేశ్వరరావు, రామారావు వరప్రసాద్ రెడ్డి, వి. బోస్, ఎస్. రమేష్, ఏ. శ్రీనివాసరావు సూర్యనారాయణ, జీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... ఎమ్మెల్యే రాగమయి.

సత్తుపల్లి జూలై25(ప్రజా జ్యోతి).
ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల పట్ల,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శు క్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు అని, ఉధృతంగా ప్రవహించే వాగులను దాటే ప్రయత్నం చేయవద్దు అని, వరి నాట్లు వేసే కూలీలు,పాఠశాలకు వెళ్లే చిన్నారులు, వ్యవసాయం చేసే రైతులు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అత్యవసర సమయంలో 100 లేదా



స్థానిక పోలీస్ నెంబర్ 8712659111, టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు ఫోన్ చేయాలని తెలియజేశారు. నియోజకవర్గంలోని అధికారులు అప్రమత్తంగా ఉండాలని,ప్రాణనష్టం,ఆస్తి నష్టం లేకుండా చూసే బాధ్యత మీదేనని తెలిపారు. వాతావరణ సూచన మేరకు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండటం అవసరం అన్నారు. వర్షాలు వలన తడిసిన స్తంభాలను ముట్టుకోకుండా జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

## వివాహ ప్రపంచం.. పెండ్లి బయోడేటా మధ్యవర్తుల సమావేశం.

సత్తుపల్లి జూలై25(ప్రజా జ్యోతి).
ఆంధ్ర,తెలంగాణ వివాహ ప్రపంచం మ్యారేజ్ మధ్యవర్తుల సేవాసమితి సమావేశం శుక్రవారం సత్తుపల్లి ఆఫీస్ నందు నిర్వహించడం జరిగింది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ ఫీర్ అహ్మద్ ఆధ్వర్యములో 2 రాష్ట్రాల వివాహ మధ్యవర్తులు హాజరయ్యి డేటాలు మార్చుకున్నారు. సమావేశంలో అహ్మద్ మాట్లాడుతూ మ్యారేజ్ మీడియేటర్ నిజాయితీగా పనిచేయాలని కోరారు. మనం ఏర్పాటు చేసేది సంబంధాలు వారి



జీవితాంతం సుఖంగా సంతోషంగా ఉండే విధంగా మన మధ్యవర్తిత్వం జరగాలని,మాట ప్రకారం కట్టుబడి ఉండాలని,ప్రతి విషయాన్ని ఇరువురికి క్లియర్ గా చెప్పాలని తెలిపారు.ఈ కార్యక్రమములో వైస్ ప్రెసిడెంట్ మోటెపల్లి సురేష్ కుమార్ ,సెక్రటరీ,నాగరాజు,జాయింట్ సెక్రటరీ మక్కెన సురేష్ కుమార్,గంటా సత్యవతి,చిన్ని,షేక్ అమీనా కన్వీనర్లు ఆదామ్,గునగంటి లక్ష్మి నారాయణ,మల్లెల్లి నాగమల్లేశ్వరావు,సాంబయ్య లక్కు నాయక్,బెజవాడ రాము,టి.సత్యనారాయణ చారీ,మౌలాలి,సరస్వతి,రమాదేవి,మున్ని ,కుమారి ,వీరాచారీ,నరసింహ్మారావు,సత్యనారాయణ, నూనె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వంశరాజ్ కుల సంక్షేమ సంఘ మీడియా కన్వీనర్ గా వినుకొండ.

సత్తుపల్లి జూలై25(ప్రజా జ్యోతి).
హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వంశరాజ్ కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇ.మురళీకృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వంశరాజ్ కుల సంక్షేమ సంఘం సమక్ష సమావేశం శుక్రవారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలానికి చెందిన వినుకొండ వెంకటేశ్వరరావు ను రాష్ట్ర కుల సంక్షేమ సంఘం మీడియా ఇన్చార్ గా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కుల పెద్దలు, ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వినుకొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర బాధ్యతలను నాపై పెంచి నాపై ఎక్కువ బాధ్యతను పెట్టారని, కుల సంఘం తరపున ఎవరికి ఎటువంటి ఇబ్బంది ఉన్న ఖచ్చితంగా ఆదుకుంటానని, వంశిరాజ్ కుల వ్యవస్థ అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.



# అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తే కఠిన చర్యలు

**ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను గ్రామపంచాయతీ కార్యదర్శులు జాగ్రత్తగా పరిశీలించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**గుండ్లపల్లి (డిండి) మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష**

నల్గొండ జులై 25(ప్రజాజ్యోతి ప్రతినిధి): అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తే ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. శుక్రవారం



ఆమె నల్గొండ జిల్లా గుండ్లపల్లి (డిండి) మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పై గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఆయా గ్రామపంచాయతీల వారిగా నిర్వహించిన సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాబితాలో ఎవరైనా అనర్హులు ఉన్నట్లయితే అందుకు బాధ్యులైన వారిని అవసరం అయితే ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగిస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా తయారీలో గ్రామపంచాయతీ కార్యదర్శులు సీరియస్ గా తీసుకోవాలని, అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన మీదటే ఇందిరమ్మ ఇండ్లకు సిఫారసు చేయాలన్నారు. ఎల్ 3 లో మంజూరైన ఇండ్లను తక్షణమే గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. డిండి మండలంలో ఎల్ 3 జాబితా పై మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి కొత్త జాబితాను రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. ఎక్కడైనా ఇల్లు మంజూరై కట్టుకునేందుకు ఆర్థిక పరిస్థితి బాగాలేని మహిళలకు స్వయం సహాయక మహిళ సంఘాల నుండి రుణమిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గృహనిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ ను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అలాంటి వారి జాబితాను తక్షణమే సమర్పించాల్సిందిగా ఆదేశించారు. ఇల్లు మంజూరైనప్పటికి నిర్మించుకునేందుకు ఇష్టం లేనివారి నుండి స్పష్టంగా ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, గృహనిర్మాణ శాఖ పీఠి రాజ్ కుమార్, మండల ప్రత్యేకాధికారి, డిటిడబ్ల్యుఓ చత్రు నాయక్, తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో వెంకన్న ఈ సమీక్షకు హాజరయ్యారు.

# వర్షాకాలం పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం

## పల్లె దావఖానా డాక్టర్ హరినాధ్

నడిగూడెం ,జులై 25, ప్రజా జ్యోతి: మండల కేంద్రంలోని స్థానిక గురుకుల పాఠశాలను నడిగూడెం పల్లె దావఖాన డాక్టర్ హరినాథ్ వైద్య సిబ్బందితో సందర్శించారు. ఈ





సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిలువ ఉన్నట్లయితే దోమలు వృద్ధి చెందుతాయని తద్వారా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు వస్తాయని, కావున పరిసరాలలో పనికిరాని గుంటలు, లోతట్టు ప్రదేశాలు నీటి నిలువ లేకుండా చూసుకోవాలని,పాత బావులను పుడ్చెయాలని, ముఖ్యం గా ఎండాకాలం వాడిన కూలర్లలో నీరు తీసేయాలని, చెత్తాచెదారం మురుగు కాలంలో చేరకుండా చూసుకోవాలని, కంప చెట్లను పిచ్చి మొక్కలను తొలగించాలని, మరుగుదొడ్ల గాలి గొట్టాలకు మెష్ కట్టించాలని, ఇంటి ఆవరణలోని పనికిరాని వస్తువులను పరిశీలించి నీరు నిలవకుండా తొలగింపజేయాలని, ఇండ్లలో నీరు నింపుకునే పాత్రలను వారానికి ఒకసారి ఖాళీ చేసి ఆరబెట్టి మళ్ళి నింపుకోవాలని, పరిసర ప్రాంతాల్లో కొబ్బరి చిప్పలు, కొబ్బరి బోండాలు, టైర్లు, పూల కుండీలలో నీరు నిలవకుండా చూసుకోవడం వలన దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, బోదకాలు, మెదడువాపు ఇలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. విద్యార్థులు వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉండాలని, ఆహారం తీసుకునే ముందు చేతులు పరిశుభ్రంగా కడుకోవాలని,గోర్లను ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలని, వేడిగా ఉన్న ఆహారాన్నే తిన్నాలన్నారు. వ్యక్తిగత పరిశ్రుభతతోనే ఆరోగ్యం గా ఉంటామని చెప్పారు. ఆ తర్వాత పాఠశాల వంటశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఎయన్ఎంలు సుజాత, రాధ, ఆశాలు, గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ హైమావతి, స్టాఫ్నర్స్ నాగలక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఇకనుండి రాజ్యాధికారమే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ పనిచేయాలి

## ఎంఆర్పిఎస్ సైనికులకు మందకృష్ణ ఆదేశం: ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి నరసింహులు

నర్వజుల 25 (ప్రజాజ్యోతి): మాదిగ రిజర్వేషన్ పోరాట ,సమితి ఆధ్వర్యంలో జరిగిన 30 ఏళ్ల. కాలం పోరాటంలో ఎట్టకేలకు ఏబిసిడిలవర్గీకరణ ,సాధించుకున్నా మనే సంతోషం కాదు, ఇక ,మిగిలింది అంబేద్కర్ ,రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా అంబేద్కర్ ఆశయ సాధనకు అసెంబ్లీలో దళిత ప్రజా ప్రతినిధులు అడుగులు వేసి రాజ్యాధికారం పై మరో పోరాటం చేస్తూ మన హక్కులను సాధించుకుందామని ఎమ్మార్పీఎస్ నారాయణపేట జిల్లా ఇంచార్జ్ మంద నరసింహులు అన్నారు, గురువారం రాత్రి 9 గంటలకు నర్వ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన సమావేశం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు, ఏబిసిడిలు వర్గీకరణ కోసం 20 ఏళ్ల పాటు పోరాటాలు సాగించినప్పటికీ అటు కాంగ్రెస్ టిఆర్ఎస్ కాలయాపన చేసి మాలల వైపే మద్దతు చూపారు అన్నారు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 1994 ప్రకాశం జిల్లా ఈదు మూడు గ్రామము నుండి పదిమందితోన మొదలుపెట్టిన ఎస్సీ కులాల ఏ బి సి డి ల వర్గీకరణ పోరాటం ఉద్యమం నేటికీ 25 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం వివిధ రాజకీయ పార్టీలు యుద్ధం చేయగా కుట్రపూరితంగా కాలయాపన చేస్తూ, ఎన్నో ఇబ్బందుల కు గురిచేసి ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం చొరవతో మనకు ఏ బి సి డి ల వర్గీకరణ కు చట్టబద్ధత సాధించుకున్నామన్నారు, ఇక ఇప్పటినుంచి మనమంతా అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన



విధంగా ఎన్నికల్లో పోటీ చేసి మన ఓట్లు మనమేసుకుని రాజ్యాంగ దిశతో మన రిజర్వేషన్ ఫలాలను దక్కించుకొని నాయకత్వం. వహించాలన్నారు, అప్పుడే అంబేద్కర్ ఆశయ సాధనకు మనం మేలు చేసిన వాళ్ళం అవుతామని ఆయన తెలిపారు, ఇకనుండి జిల్లాలోని మండలాల్లోని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ కమిటీలను వేసుకుని యువత ముందుకు వచ్చి అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు, 20 ఏళ్లుగా అటు కాంగ్రెస్ బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వాలు ఏబిసిడిల వర్గీకరణ పై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మద్దతుగా సరియైన తీర్మానాన్ని ఇవ్వకపోవడంతోనే 20 ఏళ్ల పాటు ఆలస్యం జరిగి నందు నా ఎంతోమంది విద్యావంతులు ఉద్యోగ అవకాశాలను పొందలేకపోయారని ఆయన అన్నారు, కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గుడిసే వెంకటయ్య, శరణప్ప, కురుమూర్తి, నరసింహులు, దండు రామాంజనేయులు దండు అజయ్ గ్యాస్ నరసింహులు, పుత్ర సేన, తదితరులు పాల్గొన్నారు

# దళిత అమ్మాయిని మోసం చేసిన కాకి (కానిస్టేబుల్)రఘునాథ్ గౌడ్ ను వెంటనే అరెస్టు చేయాలి

## ఉద్యోగం వచ్చాక పెళ్లి చేసుకుంటా అని మోసం

## ప్రజా సంఘాలు,దళిత సంఘాల పార్టీల నాయకుల డిమాండ్

గద్వాల (ప్రజా జ్యోతి) జులై 25: గురువారం రాత్రి 8 గంటలకు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ముందు ప్రజా సంఘాలు,కుల సంఘాలు నాయకులు పార్టీల నాయకులు నిరసన



దగ్గర ప్రజా సంఘ నాయకులు కుల సంఘము నాయకులు పార్టీ నాయకులు నిరసన తెలుపుతూ వారు మాట్లాడుతూ,దళిత అమ్మాయిని ప్రేమ పేరుతో మోసం చేసిన కాకి కానిస్టేబుల్ ను వెంటనే అరెస్టు చేయాలి ప్రియాంక అనే దళిత అమ్మాయిని మోసం చేసిన రఘునాథ్ గౌడను అరెస్టు చేయాలని తెలిపారు.ఖమ్మం జిల్లా కి చెందిన పాలవంచ పట్టణం చెందిన దళిత మహిళ ప్రియాంకను గద్వాల జిల్లా గట్టు మండలం చిన్నోని పల్లె గ్రామానికి చెందిన రఘునాథ గౌడ్ హైదరాబాద్ కోచింగ్ సెంటర్లో ప్రియాంకతో పరిచయం కావడం జరిగింది అయితే ఆ పరిచయమే రాను రాను కాస్త ప్రేమ వ్యవహారంగా మారింది అప్పటినుండి వారిద్దరూ ఒక్కరికి ఒక్కరు ప్రేమించుకున్నారు అయితేమాయమాటలతో ప్రియాంకను లోపర్చుకోని శరీర కోరికలు తీర్చుకోవడం జరిగింది. అంతే కాకుండ పెళ్లి చేసుకుంటానని చెప్పడంతో ఆమె నమ్మి రఘునాథ్ గౌడ్ కి కొంత డబ్బులు కూడా ఖర్చుపెట్టినట్టు తెలిపింది. ఆమెను లోపర్చుకోవడమే కాకుండా ఆమె ద్వారా చాలా డబ్బు కూడా తిన్నట్టు సమాచారం ఉంది అయితే రఘునాథ్ గౌడ్ పోలీస్ ఉద్యోగం వచ్చిన తర్వాత పెళ్లి చేసుకుంటానని చెప్పడంతో నమ్మిన ప్రియాంక.ఉద్యోగం వచ్చిన తర్వాత రఘునాథ గౌడ్ ఏమాత్రం స్పందించకపోవడంతో ఉద్యోగం వచ్చిన తర్వాత మనసులో కులం అనే అహంకారం రావడం జరిగింది.కులం తక్కువ ఎస్సీ మాదిగ అని చెప్పి,మోసం చేసిన కానిస్టేబుల్ రఘునాథ్ గౌడ్ పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ప్రజాసంఘాలు కుల సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ డిమాండ్ చేయడం జరిగింది.

# హిందువుల ఐక్యత లక్ష్యంగా పనిచేద్దాం..!

వనపర్తి ప్రతినిధి, జులై 25 (ప్రజా జ్యోతి): హిందువులను అందరినీ ఏకాథాటిగా ఒకే నినాదం,ఒకే విధానం.ద్వారా తీసుకొచ్చే సంస్థనే హిందూ వాహిని అని హిందూ వాహిని ద్వి రాష్ట్రల అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి అన్నారు. వనపర్తి పట్టణం కేంద్రంలోని ప్రైవేట్ బంకెట్ హాల్ లో హిందూ వాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ ప్రముఖుల సమావేశం లో హిందూ వాహిని ద్వి రాష్ట్రల అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజం లో ప్రతి ఒక్కరు కులాలను పక్కకి పెట్టీ మనమంతా ఒక్కటే అనే



భావనను చాటిచెప్పే సమయం వచ్చిందన్నారు. అంతే కాకుండా మన వంశపర్యంగా వస్తున్న కులాల వారి వృత్తిని గౌరవిస్తూ పర మతాలకు అవకాశం ఇవ్వకుండా ప్రతి ఒక్కరు నేర్చుకొని మనకంటూ స్థానాన్ని సంపాదించుకోవాలని అన్నారు. కేవలం మన దేశ యువత నీ, ఆర్థిక వ్యవస్థ దెబ్బ తీయడానికే కొన్ని శత్రు దేశాలు పన్నిన కుట్రలో భాగంగానే మన యువతను హిందూ అమ్మాయిలను టార్గెట్ చేస్తూ ప్రేమ, బెస్టీ, అనే కొత్త కొత్త పాశ్చాత్య సంస్కృతి పేరిట దగ్గరికి చేసుకొని డ్రగ్స్, గంజాయి వంటి ఆరోగ్యానికి హానికరమైన వాటిని అలవాటు చేయించి సమాజాన్ని నాశనం చేయాలని కుట్ర పన్నారన్నారు. తల్లిదండ్రులు తమ తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని, వారు చేసే అలవాట్లు, పక్కల తిరుగే వారిని గమనించేల ఉండాలని లేదంటే ఊహించని పరిణామాలు జరగొచ్చునని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ మహిళలలో చైతన్యాన్ని పెంపొందిస్తూ ఇటు సమాజాన్ని అటు పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలనీ మాట్లాడారు. రాబోయే రోజుల్లో ఎలాంటి యుద్ధాలు వచ్చిన ఆటంకాలు వచ్చిన అందరం ఏకైమై వచ్చి ఎదుర్కొనీ తిప్పి కొట్టే దిశగా మనం ఎదగాలని ఇట్టి సమావేశం ద్వారా ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమం లో హిందూ వాహిని తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజర్ ముడుపు యాది రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సహ సంయోజక్ హరి చంద్ర రెడ్డి, విభాగ్ కన్వీనర్ అభిలాష్, జిల్లా కన్వీనర్ అరుణ్ గౌడ్, కో కన్వీనర్ లు శ్రీకాంత్, నవీన్, పట్టణ కన్వీనర్ నంద, కో కన్వీనర్ మూర్తి, సంతోష్, నీలేష్, కార్తీక్, భరత్, సంతోష్, నికిల్ సాయి, తదితర జిల్లా, పట్టణ హిందూ వాహిని కార్యకర్తలు, కుల సంఘాల ప్రముఖులు పాల్గొన్నారు.

## మామునూరు ఎయిర్‌పోర్టులో కదలిక

మొదటిపేజీ తరువాయి..

వచ్చాయి. మామునూరు వద్ద కొత్త బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు మార్చి నెలలో పచ్చజెండా ఊపారు. ఈ విమానాశ్రయానికి అన్ని అనుమతులు ఇస్తూ.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత దస్త్రంపై సంతకం చేశారు. మరో 253 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే కొత్త విమానాశ్రయ నిర్మాణం మొదలుపెడతామని కేంద్రమంత్రి ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే భూసేకరణ కోసం ప్రభుత్వం తాజాగా నిధులు విడుదల చేసింది. దీంతో పనుల్లో వేగం పుంజుకోనుంది. భూములను ఇచ్చేందుకు స్థానికులు వెనకాడడం కూడా ఓ కారణంగా చెప్పకోవాలి



# ఆమోదించలేం

మొదటిపేజీ తరువాయి..

డీలిమిటేషన్ కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉన్నాయనే వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను అమలు చేసేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈ తీర్పు ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాలన విషయంలో గల తేడాను కూడా ధర్మాసనం ప్రస్తావించింది.జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జమ్మూ కశ్మీర్ ను కేంద్రపాలిత ప్రాంతంగా తిరిగి ఏర్పాటు-చేయడం వల్ల రాజ్యాంగంలోని 7వ భాగంలోని 3వ అధ్యాయంలోని నిబంధనలు వర్తించబోవని జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో మాత్రమే డీలిమిటేషన్ పక్రియ చేపట్టి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది. రాజ్యాంగం ఆర్టికల్ 170(3) ప్రకారం డీలిమిటేషన్ కోసం వచ్చిన పిటిషన్ ను స్వీకరించడానికి వీలు లేదని కోర్టు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం లోని సెక్షన్ 25 డీలిమిటేషన్ కు




సంబంధించిన రాజ్యాంగం ఆర్టికల్ 170కి లోబడి ఉందని, దీని ప్రకారం 2026 లో చేపట్టనున్న జనాభా లెక్కల షెడ్యూల్ గణాంకాలను ప్రచురించిన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.అంతకు ముందు విచారణ సందర్భంగా పిటిషనర్ తరుపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ, ఏపీ, తెలంగాణాలను మినహాయించి, కొత్తగా ఏర్పడిన జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోనే అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపట్టడం అసమంజసం, రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్ కోసం చేపట్టిన డీలిమిటేషన్ పక్రియను ప్రస్తావిస్తూ, ఆంధప్రదేశ్ పునరవ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నియమింపబడిన ఏకై-క కమిషన్ ఈ డీలిమిటేషన్ కమిషన్ అని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదించారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు జస్టిస్ జోక్యం చేసుకుంటూ, కేంద్రం ఎప్పుడు డీలిమిటేషన్ చట్టం చేసినా అది అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా వర్తింపజేయాలన్నది మీ ఉద్దేశ్యమా అని న్యాయవాదిని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తరుపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం. నటరాజ్ తన వాదనలో ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను ఎత్తిచూపారు. ఈ రాష్ట్రాలు డీలిమిటేషన్ పక్రియకోసం 2026 జనాభా లెక్కలవరకూ వేచి ఉండవలసిందేనని పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది పెద్దఎత్తున చేపట్టవలసిన కసరత్తు అనీ, రాత్రికి రాత్రే దీనిని చేపట్టలేమని నాగరాజ్ వాదించారు. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. జమ్మూకశ్మీర్‌లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ..170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటిషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం.. ఏకపక్షం, వివక్ష కాదని స్పష్టం చెప్తూ పురుషోత్తం రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.

## అశ్లీల కంటెంట్ యాప్‌లపై నిషేధం

మొదటిపేజీ తరువాయి..

యాప్‌లు ఇంటర్నెట్‌లో కనిపించకుండా చేయాలని ఇంటర్నెట్ ప్రొవైడర్లను ఆదేశించింది ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఓటీటీ ప్రసార యాప్‌లు, వాటి సర్వీస్ ప్రొవైడర్లు తాము ప్రసారం చేసే కంటెంట్ విషయంలో బాధ్యతయుతంగా ఉండాలని పేర్కొంది. చట్టాలను ఉల్లంఘించే కంటెంట్‌ను ప్రసారం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఉల్లు, ఎఎల్‌టిటి, బిగ్ షాట్స్, బూమెక్స్, నవరస లైట్, గులాబ్ యాప్, కంగన్ యాప్, బుల్ యాప్, జల్వా యాప్, వావ్ ఎంటర్-టైన్‌మెంట్, లుక్ ఎంటర్-టైన్‌మెంట్, హిట్ ప్రైమ్, ఫినియో, షో ఎక్స్, సోల్ టాకీస్, అడ్డా టివి, హాట్‌ఎక్స్ విఐపి, హల్‌చల్ యాప్, మూడ్‌ఎక్స్, నియాన్‌ఎక్స్ విఐపి, ఫ్యుగి, మోజ్‌ఫిక్స్, -ట్రైప్లిక్స్ వంటివాటిని నిషేధించారు.దేశంలో అశ్లీల కంటెంట్‌పై నిషేధం ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఏదో ఒక మార్గంలో ఆ కంటెంట్‌ని ప్రసారం చేస్తున్నారు కొందరు. కొందరైతే.. అశ్లీల కంటెంట్ కోసం ఏకంగా యాప్స్‌ని తయారు చేసి.. దాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967